31-5Pg1exHMNWJQEV.qxd:31-5Pg1exHMNWJQEV.qxd 01/01/01 10:03 AM Page 1

చమురు
గత వారం రోజులుగా దేశంలో
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
31-5-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 119 పేజీలు: 12 వెల: 6.50

**జెకె అభివృద్ధిని ఎవరూ ఆపలేరు: అమిత్ షా** 9లో

జిన్‌పింగ్ కుమార్తె యుఎస్‌లో రహస్యంగా అధ్యయనం

వాయుగుండం..

# మూడు రోజులు భారీ వర్ష సూచన

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు విస్తరించిన నేపథ్యంలో వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడింది. అల్పపీడనం ఉత్తరం వైపు కదులుతుందని, రాబోయే 24 గంటల్లో వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ ప్రభావంతో రానున్న రెండు రోజులు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురవనున్నాయి. రానున్న రెండు రోజులు కోస్తాంధ్రలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. భారీ వర్షాల నేపద్యంలో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం కూడా ఉందని అధికారులు తెలిపారు.

కోస్తాంధ్రలో భారీ వర్షాలతో పాటుగా, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ పేర్కొంది. ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆకస్మికంగా >>2



# యేడాదిలో అద్భుతాలు సృష్టించాం

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** యేడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం మహా అద్భుతాలను సాధించిందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు,ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందన్నారు. మనం అన్ని నష్టాలను అధిగమించి వికాసం వైపుకు అడుగులు వేస్తున్నామన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతుందన్నారు. కడపలో మహానాడు అపూర్వమైన స్థాయిలో జరిగిందన్నారు. ఇందుకు అందరికి ధన్యవాదాలన్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు, గ్రామస్థాయి నాయకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీలోని తన బసను నుంచి శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కడప మహానాడు అద్భుతంగా జరిగిందని జిల్లా నాయకత్వమంతా కలిసి పనిచేసి విజయవంతం చేశారన్నారు. సక్సెస్ చేసిన నేతలకు అభినందనలు, కార్యకర్తలకు హాట్సాఫ్ తెలిపారు సీఎం. నాయకత్వం సమిష్టిగా పనిచేస్తే ఏ కార్యక్రమమైనా సజావుగా జరుగుతుందని కడప మహానాడుతో నిరూపితమైందన్నారు. మంత్రులంతా కార్యకర్తల్లా పని చేసి స్ఫూర్తినిచ్చారని కొనియాడారు. మహానాడుకు ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రావడం సంతోషాన్నిచ్చింది. మహానాడులో >>2

'నా తెలుగు కుటుంబంలోని ఆరు శాసనాలు' విస్తృతంగా ప్రజల్లోకి

జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు


ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు: సిఎం చంద్రబాబు

ప్రపంచం చూపు

# యోగాంధ్ర వైపు..

ఆలయాలు, ప్రాచీన కట్టడాలు, బీచ్‌ల్లో యోగా హోరు

యోగాలో ప్రపంచ రికార్డు దిశగా రాష్ట్రం



**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21న జరుగుతున్న నేపథ్యం ఈ సనాతన సంప్రదాయక విధానాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్తుంది ఏపీ ప్రభుత్వం. యోగాంధ్ర అనే కార్యక్రమం ద్వారా మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఇందుకు విస్తృత ప్రచారం అందిస్తోంది. ఈ క్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా సీఎంవో యోగా విశిష్టతను వివరిస్తూ ప్రకటన జారీ చేసింది. సనాతన సత్యాన్ని మన పూర్వీకులు క్రీ.పూ. 5,000 సంవత్సరాల నుండి అనుసరిస్తూ మనకు అందించిన వారసత్వ సంపద యోగా అన్న విషయాన్ని ప్రపంచానికి మరోసారి చాటి చెప్పడానికి ఆంధ్రప్రదేశ్ పునరంకితమవుతోంది. ప్రస్తుత బిజీ జీవితంలో మనకు మనపై నియంత్రణ కలిగి, ప్రశాంతతో, ఏకాగ్రతతో, శారీరక, మానసిక ప్రశాంతతో అందరూ యోగాను అనుసరించి ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలనే ధృడ సంకల్పంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో ఉన్నారు. రాష్ట్రంలో నెలరోజులపాటు జరిగే ఈ బృహత్తర యజ్ఞంలో ప్రజలను భాగస్వామ్యులను చేసేం దుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రంలోని మారుమూల పల్లెల్లో కూడా యోగాను నేడు ఆచరిస్తున్నారు. ఆరోగ్య, >>2

# రెండేళ్లలో పోలవరం జలవిద్యుత్



నిర్ణీత వ్యవధిలో జెన్కో నప్రాజెక్టుల పూర్తికి చర్యలు: సిఎస్ విజయానంద్

**విజయవాడ, మే 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీజెన్కో ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టులను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఏపీజెన్కో అధికారులను ఆదేశించారు. శుక్రవారం సీఎస్ క్యాంపు కార్యాలయం లో ఎండీ ఏపీ జెన్కో కె వీ ఎన్ చక్రధర్ బాబు , డైరెక్టర్లు అశోక్ కుమార్ రెడ్డి, సుజయ్ కుమార్, ట్రాన్స్కో డైరెక్టర్ ఏ కె వి భాస్కర్‌లతో పాటు జెన్కో ప్రాజెక్టుల సి ఈ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె విజయానంద్ మాట్లాడుతూ, ఏపీ జెన్కో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాజెక్టులు నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా , అదేవిధంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. 1350 మెగావాట్ల అప్పర్ సీలేరు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ వర్క్ అవార్డు అయిందని, కమలపాడు, యాగంటి, రాజుపాలెం , ఆరవేటిపల్లి , గడికోట , దినేపల్లి ప్రాంతాల్లోని ఇతర పీఎస్పీల డీపీఆర్ లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అప్పర్ సీలేరు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఇంధన శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారి చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఏపీజెన్కో అధికారులను సిఎస్ ఆదేశించారు. ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025 మధ్యకాలంలో ఏపీజెన్కో , ఆంధ్ర ప్రదేశ్ పవర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ( ఏపీపీడీసీఎల్) కలిసి మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో 14 శాతం వృద్ధిని సాధించాయని తెలిపారు. ఏపీజెన్కో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి 9 శాతం పెరిగిందని, హైడెల్, సోలార్ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం మే 28 వరకు 4,576 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి జరిగిందని చెప్పారు. 202526 ఆర్థిక సంవత్సరంలో 2025 మే 28 నాటికి 6,393 మిలియన్ యూనిట్లు విద్యుత్ ఉత్పత్తయిందన్నారు. ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు శాఖల మధ్య సమన్వయం అవసరమని, భూమి, అటవీ అనుమతులు ఇతర విషయంలో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, రాష్ట్ర విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక వనరులను అభివృద్ధి చేయాలని సూచిస్తూ, ప్రాజెక్టులపై నెలనెలా సమీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు. థర్మల్ ప్రాజెక్టులకు సంబంధించి డా. నార్ల టాటారావు థర్మల్ పవర్ స్టేషన్‌లో బూడిద తొలగింపు వ్యవస్థలు పనిచేస్తున్నాయని, మెకానికల్ , సివిల్ పనులు చివరి దశకు చేరుకున్నాయని, మిల్ రిజెక్ట్ సిస్టమ్‌ను 2025 జూన్ మధ్య నాటికి ప్రారంభించనున్నామని తెలిపారు.డా. ఎంవీఆర్ ఆర్టీపీపీ (స్టేజ్ IV Đ 1x600 MW)లో క్రషర్ హౌస్, కన్వేయర్ టన్నెల్స్ నిర్మాణం కొనసాగుతోందని, స్టీల్స్ తయారీ మరియు మెకానికల్ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కాగలవని తెలిపారు. పోలవరంహైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ (960 MW) జనవరి 2027 నాటికి ప్రారంభం కానుందని, పవర్ హౌస్ యూనిట్లు, స్ట్రక్చరల్ పనులు పూర్తి అయ్యే దశలో ఉన్నాయని చెప్పారు. 230 మెగా వాట్ల లోయర్ సీలేరు సామర్థ్యం 78మెగావాట్లల పురోగతిని సాధించిందని, స్పైరల్ కేసింగ్, స్విచ్‌యార్డ్ పనులు కొనసాగుతు న్నాయని, వచ్చే ఏడాది మార్చి నాటికి పనులు పూర్తి చేసుకొనివిద్యుత్ ఉత్పత్తికి సిద్ధమవుతాయని వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో డాక్టర్ ఎన్టీటీపీఎస్ సిఈ పి.శివరామాంజనేయులు, ఆర్టీటీపీ సిఈ జి.ఎం. వాసుదేవరావు, ఎస్డీఎస్టీపీఎస్ సిఈ ఎస్. జగన్నాథ్, శ్రీశైలం సిఈ డీవీఎస్ఎస్ఎల్ కాంతారావు, సీలేరు సిఈ ఎల్. వెంకటరమణ, ఏపీపీడీసీఎల్ సిజిఎం కే. సుధీర్ బాబు మరియు ఇతర అధికారులుపాల్గొన్నారు.

**జూన్ 10న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖపట్నం పర్యటన ఏర్పాట్లపై సిఎస్ సమీక్ష** జూన్ 10వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖపట్నంలో జరిగే కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం మొదటి స్నాతకోత్సవం కార్యక్రమంలో పాల్గొనున్నారు. అందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న మినిట్ టు మినిట్ ప్రోగ్రాం ప్రకారం జూన్ 10వ తేది ఉ.11.30 గం.లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మువిమానంలో విశాఖపట్నం చేరుకుని మధ్యాహ్నం 3గం.ల వరకూ కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారున

## కోనసీమ జిల్లాలో నేడు సిఎం పర్యటన

**విజయవాడ మే 30,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు నాయుడు ఈ నెల 31 కోనసీమ జిల్లాలో పర్యటించనున్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం, కాట్రేనికోన మండలం, చెయ్యేరులో పేదల సేవ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకువెళ్లి పింఛను సొమ్మును నేరుగా అందిస్తారు. అనంతరం ప్రజావేదిక సభలో పాల్గొంటారు. 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లను ప్రభుత్వం అందిస్తోంది. జూన్ నెల పింఛన్‌కు గాను ప్రభుత్వం ఇప్పటికే 63లక్షల మంది లబ్ధిదారులకు రూ.2,717.90 కోట్లను విడుదల చేసింది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 2,35,860మంది లబ్ధిదారులు రూ. 101.16కోట్ల పింఛను సొమ్మును అందుకోనున్నారు. సాధారణంగా ఇంట్లో పింఛను తీసుకుంటున్న వ్యక్తి చనిపోయాక భార్యకు వితంతు పింఛను తీసుకోవాలంటే కొత్తగా దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. అలా వారు ఒకట్రెండు నెలలు పింఛను కోల్పోయే అవకాశం ఉంది. ఈ ఇబ్బందులు తలెత్తకుండా కూటమి ప్రభుత్వం స్పౌజ్ పింఛన్ల విధానాన్ని తీసుకొచ్చింది. ఈ విధానంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జూన్ నెల 12వ తేదీన 71 వేల మంది స్పౌజ్ పింఛన్లు అందుకోనున్నారు. ఈ నెలలో 2 నెలల పింఛను కలిపి తీసుకునే లబ్ధిదారులు 1,22,975 మంది ఉండగా, 3 నెలల ఫింఛను కలిపి తీసుకునేవారు 9176 మంది ఉన్నారు. వీరికి ప్రభుత్వం రూ.111.41 కోట్లను విడుదల చేసింది భారత దేశంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమాన్నినిర్విఘ్నంగా నిర్వహిస్తోంది.



2లో

బాలకృష్ణ (ఎన్టీఆర్ నేషనల్ అవార్డు)

2014-23 మధ్య తెలంగాణ

# గద్దర్ సినీ అవార్డులు



విజయవాడ-హైదరాబాద్ మధ్య

# కృష్ణానదిపై ఐకానిక్ వంతెన

ఆరు వరసలతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణం

**విజయవాడ, మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధానిని అనుసంధానం చేసేందుకు గతంలో రెండు కీలక జాతీయరహదారుల నడుమ కృష్ణానదిపై నిర్మించతలపెట్టిన ఐకానిక్ రోడ్డు ప్రతిపాదన మళ్ళీ ఇప్పుడు కార్యచరణకు వచ్చింది. రాజధాని నుంచి విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిని అనుసంధానించేందుకు కృష్ణానదిపై 6 వరుసలతో ఐకానిక్ బ్రిడ్జ్ నిర్మించనున్నారు. రాజధాని అమరావతి అనుసంధానతలో కీలకమైన ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైపు నుంచి అమరావతి లోకి అడుగు పెట్టేందుకు ఇది ప్రధాన రహదారిగా మారనుంది. దూరాభారం కూడా తగ్గుతుంది. అంతేకాకుండా పర్యాటక ఆకర్షితమవుతుంది. ఈ వంతెన నిర్మాణ పూర్వ రంగ కార్యక్రమాల్లో భాగంగా దీని కోసం మట్టి నమునాల కోసం సమగ్ర సర్వే చేసి డీపీఆర్ ఇచ్చేందుకు ఏడీసీఎల్ సలహా సంస్థ ఎంపికలో నిమగ్నమైంది. ఆర్ఎఫ్‌పీ కోసం బిడ్లు ఆహ్వానించింది. ప్రస్తుతం ఈ ప్రక్రియ సాంకేతిక బిడ్ల మదింపు స్థాయిలో ఉంది. ఫైనాన్షియల్ బిడ్ల పరిశీలన కూడా పూర్తయ్యాక కన్సల్టెంట్‌ను ఎంపిక చేస్తారు. ఇప్పటికే అధికారులు క్షేత్రస్థాయిలో పలు ప్రాంతాల్లో మట్టి పరీక్షలు చేయించారు. **రాయపూడి నుంచి మూలపాడు వరకు:** అమరావతి బృహత్ ప్రణా ళిక ప్రకారం రాజధానిలో ప్రధాన ఆర్టీరియల్ రోడ్లు ఎన్6, ఎన్ 13 >>2



'బ్రహ్మోస్' పేరు వింటేనే

# షేక్ అవుతున్న పాక్

యుపి పర్యటనలో ప్రధాని మోడీ

కాన్పూర్‌లో ఎకె రైఫిల్ తయారీ

**కాన్పూర్, మే 30:** ఆపరేషన్ సిందూర్ స్వదేశీ ఆయుధాల సత్తా ఏంటో ప్రపంచానికి చాటిచెప్పిందని మోదీ అన్నారు. భారత ఆడబిడ్డల సిందూర్ శక్తి ఏంటో ప్రపంచం చూసిందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని, ప్రతి ఉగ్రదాడికి తగిన రీతిలో సమాధానం ఇవ్వడమే భారత సూత్రమన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత వరుసగా అనేక రాష్ట్రాల్లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ తాజాగా ఉత్తర్‌ప్రదేశ్‌లో పర్యటించారు. యూపీలోని కాన్పూర్‌లో పర్యటించిన ప్రధాని రూ.47,600 కోట్ల రూపాయలు విలువైన 15 మెగా అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం జరిగిన బహిరంగసభలో మాట్లాడారు. స్వదేశీ పరిజ్ఞానంతో చేసిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగంలో దూసుకెళ్లి విధ్వంసం సృష్టించాయని ప్రధాని మోదీ చెప్పారు. ఇపుడు బ్రహ్మోస్ పేరు చెపితేనే పాకిస్తాన్ వణికిపోతోందని మోడీ చెప్పారు. భవిష్యత్తులో ఉగ్రఘాతుకాలకు పాల్పడతే పాక్ గడ్డపై తలదాచుకున్నా ఎవ్వరినీ వదిలిపెట్టే ప్రసక్తిలేదన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సంకల్పమే మనకు పెద్ద బలంగా మారిందని మోదీ వెల్లడించారు. రక్షణ రంగంలోని పెద్ద పెద్ద సంస్థలు యూపీ నుంచి వస్తున్నాయని, అమేథిలో ఏకే 203 రైఫిల్ తయారీ ప్రారంభమైందని తెలిపారు. అణ్వాయుధాల బెదిరింపులకు భారత్ భయపడదని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన రీతిలో సమాధానం ఇవ్వడమే భారత సూత్రమని ప్రధాని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత స్వదేశీ ఆయుధాలు, మేక్ ఇన్ ఇండియా సత్తా ఏంటో ప్రపం చానికి తెలిసింది. భారత ఆయుధాల్లోని బ్రహ్మోస్ క్షిపణి శత్రువుల భూభాగంలోకి దూసుకెళ్లి విధ్వంసం సృష్టించింది. ఈ బలం ఆత్మనిర్భర్ భారత్ సంకల్పం నుంచి లభించింది. ఒకప్పుడు తన భద్రత కోసం భారత్ ఇతర దేశాలపై ఆధారపడేది. దానిని మార్చేందుకు మేము కృషిచేశాం. దేశ ఆత్మగౌరవానికి కూడా స్వావలంబనగా ఉండటంచాలా ముఖ్యమన్నారు.

# అమరావతిలో 'క్వాంటంవ్యాలీ'

పారిశ్రామికవేత్తల ద్వారానే సంపద సృష్టి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో దేశంలోని మొట్టమొదటి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ సహకారంతో ఏఐలో అద్భుతాలు చేస్తామన్నారు. ఉమ్మడి ఏపీలో సీఐఐ సదస్సులు నిర్వహించానని, తాను మొదటి నుంచి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ వచ్చానని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఏఐ, క్వాంటం, కంప్యూటింగ్, డ్రోన్లు కీలక పాత్ర వహిస్తున్నాయి. సీసీ కెమెరాలు, సెన్సార్లు, ఐఓటీలు, ఇలా చాలా టెక్నాలజీ వచ్చింది. ఇప్పుడు సమాజానికి కావాల్సింది పారిశ్రామిక వేత్తలే అన్నారు. శుక్రవారం సాయంత్రం 4:30లకు సీఐఐ సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవీ ఆర్థిక సంస్కరణలు దేశగతిని మార్చేశాయని ఉద్ఘాటించారు. 1990లోనే ఇంటర్‌నెట్ విప్లవం వచ్చిందని గుర్తుచేశారు. దావోస్‌లో ఏటా పారిశ్రామికవేత్తల సదస్సు జరుగుతుందని తెలిపారు. గతంలో దావోస్ వెళ్లవద్దని కొందరు తనకు సూచించారని, ప్రముఖులతో సంబంధాల దృష్ట్యా పేదలు ఓట్లు వేయరని చెప్పారని గుర్తుచేశారు. ఆ సమయంలో ప్రధాని కూడా దావోస్ వెళ్లలేదని చెప్పారు. 1995 నుంచి తాను మాత్రమే దావోస్ తరచూ వెళ్తున్నానని చెప్పుకొచ్చారు. సంపద సృష్టి జరగాలన్నారు. అది పారిశ్రామికవేత్తల ద్వారానే సాధ్యమని అన్నారు. సంపద సృష్టి ద్వారానే ఆదాయం పెరుగుతుందని చెప్పారు. ఏపీ అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ విధానాలను వివరించారు ఆదాయం పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చని వెల్లడించారు. సరైన సమయంలో దేశానికి ప్రధానిగా మోదీ ఉన్నారని ఉద్ఘాటించారు. భారత్‌కు మోదీ నాయకత్వం ప్రధాన బలమని కొనియాడారు. చైనా ఆర్థిక వ్యవస్థ భారత్‌కు నాలుగున్నర రెట్లు ఎక్కువన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ భారత్ కంటే ఏడు రెట్లు ఎక్కువ అని వ్యాఖ్యానించారు. సరైన పాలసీలు రూపొందిస్తే మన ప్రగతిని ఎవరూ ఆపలేరని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశానికి రానున్న పదేళ్లు అత్యంత కీలకమని అన్నారు. హైదరాబాద్ బ్రౌన్ ఫీల్డ్ సిటీ.. అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీ అని అభివర్ణించారు. ఐటీ పరిశ్రమల వల్లే హైదరాబాద్‌కు లబ్ధి జరిగిందని తెలిపారు. 2047 విజన్ లక్ష్యంగా భారత్ సాగుతోందని చెప్పారు. సాంకేతిక విప్లవంలో చాలా మార్పులు వచ్చాయని అన్నారు. ఏపీలో 15 శాతం వృద్ధి రేటు తన లక్ష్యమని అన్నారు. అమరావతిలో దేశంలోనే తొలిసారి క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. విశాఖపట్నానికి టీసీఎస్, గూగుల్, మిట్టల్ పరిశ్రమలు వచ్చాయని వెల్లడించారు సీఎం చంద్రబాబు. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో విశాఖను తీర్చిదిద్దనున్నట్టు సీఎం వెల్లడించారు. విశాఖకు జోన్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు వివరించిన సీఎం, విశాఖ మోడల్ విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. అమరావతి, తిరుపతి, గోదావరి, కర్నూలుకు విశాఖ మోడల్ విస్తరిస్తామన్న సీఎం, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్ సిటీ ప్లాన్లను ప్రజెంటేషన్‌లో ప్రత్యేకంగా వివరించారు. కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ విధానం తెస్తామని, మాతృత్వ సెలవులను 180 రోజులకు పెంచినట్టు సీఎం తన ప్రజెంటేషన్‌లో వెల్లడించారు. జిల్లా, నియోజకవర్గంలో విజన్‌యాక్షన్ ప్లాన్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపిన సీఎం, కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త వచ్చేలా విధానాలు రూపొందిస్తున్నామని వివరించారు.

2029 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా పని చేస్తున్నామని, పీ4మోడల్ ద్వారా బంగారు కుటుంబాలకు మార్గ దర్శుల ద్వారా సహాయం చేస్తున్నామని తెలి పారు. అర్బన్, రూరల్, సినర్జీ మోడల్‌లో రాష్ట్రా భివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. డిజిటల్ గవర్నెన్స్‌లో భాగంగా గూగుల్ ఏఐ వంటి టెక్నాలజీలను వినియోగిస్తున్నట్టు చెప్పారు. వికసిత్ భారత్2047 దిశగా పురోగతిని వేగవంతానికి 3 కమిటీలు ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరారు.

# జూన్ 6 వరకు వంశీకి ఇంటెరిం ఆర్డర్


**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:**నకిలీ ఇళ్ల పట్టాల కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైకాంగ్రెస్ నేత గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి మెరుగైన వైద్యం అందించాలని ఏపీ హైకోర్టు ఆదేశాలు ఇస్తూ జూన్ 6వ తేదీ వరకు ఇంటర్మ్ ఆర్డర్ ఇచ్చింది. అయితే విజయవాడ జిల్లా జైలు అధికారులకు ఇంకా కోర్డు ఆర్డర్ కాపీ అందలేదని, తమకు ఆదేశాలు అందిన తర్వాతే వంశీని ఆస్పత్రికి తరలిస్తామని జైలు అధికారులు చెబుతున్నారు. వల్లభనేని వంశీ పలు కేసులకు సంబంధించి విజయవాడ జిల్లా జైల్లో ఉన్నారు.

## జత్వాని కేసులో పీఎస్ఆర్‌కు హైకోర్టు బెయిల్

ముంబయి సినీ నటిపై వేధింపులకు పాల్పడిన కేసులో అరెస్టయిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులుకు బెయిల్ మంజూరైంది. ఏపీ హైకోర్టు పలు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నటి జెత్వానీపై తప్పుడు కేసు బ్టెంచి, అక్రమంగా అరెస్ట్ చేసి వేధింపులకు గురిచేసిన కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు ఏ2గా ఉన్నారు.

31-5pg2exHMNWJQE.qxd:31-5pg2exHMNWJQE.qxd 01/01/01 10:00 AM Page 1





శుక్రవారం సుప్రీం కోర్టు కొత్త న్యాయమూర్తుల ప్రమాణస్వీకారం చేసిన దృశ్యం

# సుప్రీంకోర్టు కొత్త జడ్జిల పదవీ స్వీకారం

**న్యూఢిల్లీ, మే 30:** దేశంలోని వివిధ హైకోర్టుల్లో పనిచేస్తున్న ముగ్గురు ప్రధాన న్యాయమూర్తులు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా శుక్రవారం ప్రమాణం చేశారు. కర్ణాటక హైకోర్టు చీఫ్‌జస్టిస్ఎన్‌వి అంజారియా, గౌహతి హైకోర్టు చీఫ్‌జస్టిస్ విజయ్ బిష్ణోయ్, బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అతుల్ ఎస్ చందూర్కర్‌లకు సుప్రీంకోర్టు జడ్జీలుగా పదోన్నతి కల్పించాలని కొలీజియం గత సోమవారం సిఫారసుచేసింది. వెంటనే వారి నియామకాలను కూడా కేంద్రం ఖరారుచేసింది. న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్‌మేఘవాల్ సోషల్‌మీడియాలో ఈ అంశాన్ని ప్రకటించారు. సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ బిఆర్ గవాయి శుక్రవారం వీరితో ప్రమాణం చేయించారు. సుప్రీంకోర్టు మాజీ చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా, న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ రిషికేశ్‌రాయ్‌ల పదవీవిరమణతో ఏర్పడిన ఖాళీలు వీరి నియామకంతో భర్తీ అయ్యాయి.

# యేడాదిలో అద్భుతాలు సృష్టించాం

>>ప్రవేశపెట్టిన నా తెలుగు కుటుంబంలోని ఆరు శాసనాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తున్నామన్నారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా నిర్ణయాలపై ప్రజల్లో సానుకూలత ఉందని తెలిపారు. ప్రజలతో నాయకులు మరింత మమేకమవ్వడం ద్వారా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై నిరంతరం చర్చించేలా చూడాలని సూచనలు చేశారు. తాను ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణం కూడా అదే అని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనాలని ఆదేశించారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికి సంక్షేమం అందేలా సంక్షేమ కేలండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఉగ్రవాదులు దేశానికి ఎంత ప్రమాదమో, రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక ఉగ్రవాదులు సమాజానికి అంతకంటే ప్రమాదమని చెప్పారు. అటువంటి వారిని రాష్ట్రానికి తరిమికొట్టాలన్నారు. అధికారం కోసం టిడిపి పుట్టలేదని, ప్రజల జీవితాలు మార్చాలనేదే మన సిద్ధాంతమన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఢిల్లీలో పరపతి పెరిగిందని చెప్పారు. కేంద్రం సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. 2027 డిసెంబర్‌లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత తనదేనని ప్రకటించారు. విశాఖస్టీల్ సెంటిమెంట్ కాపాడినట్లు, రైల్వేజోన్ ఏర్పాటయ్యేలా చూసి నట్లు చెప్పారు. జూన్ 21న విశాఖలో 5లక్షలతో యోగా చేయబోతున్నామని, ఇది ప్రపంచ రికార్డు అని వెల్లడించారు. సీమ అభివృద్ధికి ప్రత్యేక బ్లూప్రింట్ తన దగ్గర ఉందన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్‌కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపామన్నారు. జూన్ 12లోపు కడపలో స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభిస్తామన్నారు. కడప హజ్ హౌస్‌ను 6 నెలల్లో పూర్తిచేస్తామన్నారు. అన్నమయ్య ప్రాజెక్టును మరలా కట్టే బాధ్యత తీసుకుంటామని వెల్లడించారు.

# నలుగురు నిందితుల తొలి రోజు విచారణ పూర్తి

## లిక్కర్ కుంభకోణం కేసు

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:**సిట్ కేసుల్లో కోర్టు ఆదేశాలకు అనుగుణంగా నలుగురు కీలక నిందితులను రెండురోజుల పాటు పోలీసు కస్టడీకి తీసుకుంది. శుక్రవారం ఈ లిక్కరు స్కామ్ కేసులో తొలిరోజు నిందితుల విచారణ ముగిసింది. సిట్ చీఫ్ రాజశేఖర్ బాబు నలుగురు నిందితులను వేరువేరుగా విచారించారు. మద్యం కేసులో ఏ1రాజ్ కేసిరెడ్డితో పాటు ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను సిట్ చీఫ్ రాజశేఖర్ బాబు దాదాపు 8 గంటలపాటు విచారించారు. స్కాంలో ఈ నలుగురి పాత్ర కీలకంగా ఉందని ఇప్పటికే సిట్ గుర్తించింది. వసూల్ చేసిన డబ్బును ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు?, ఎక్కడ ఖరీదైన ఆస్తులు కొన్నారు, ఖరీదైన కార్లు ఎవరి కోసం కొన్నారని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. నిందితుల కుటుంబ సభ్యుల వ్యాపారాల్లో పెట్టుబడులుగా వచ్చిన డబ్బుల గురించి బ్యాంక్ అకౌంట్స్ ఆధారంగా నిందితులకు ప్రశ్నలు సంధించారు. 201924 మధ్య కాలంలో నిందితులు కొనుగోలు చేసిన ఆస్తుల వివరాలను రిజిస్ట్రార్ శాఖ నుంచి సిట్ సేకరించింది. ఈ ఆస్తుల వివరాల ద్వారా సిట్ అధికారులు నిందితులను ప్రశ్నించారు. మద్యం కేసులో నిందితులను సిట్ కస్టడీకిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు గురువారం ఉత్తర్వులిచ్చింది కేసులో ప్రధాన నిందితులైన కెసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, విశ్రాంత ఐఏఎస్ అధికారి మాజీ ధనుంజయరెడ్డి, మాజీ వీఓఎస్‌డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్ డైరక్టర్ గోవిందప్ప బాలాజీని రెండ్రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు న్యాయవాది సమక్షంలో విచారణ జరపాలని ఉత్తర్వుల్లో న్యాయస్థానం పేర్కొంది.

# కృష్ణానదిపై ఐకానిక్ వంతెన

>> లను హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారికి అనుసంధానం చేయాల్సి ఉంది. ఇప్పటికే ఎన్ 6 రోడ్డు అనుసంధానం పూర్తి కావొస్తోంది. ఈ రోడ్డుపై ఎన్‌హెచ్‌ఏఐ(విబీతి) చేపట్టిన 6 వరుసల పశ్చిమ బైపాస్ పనులు ముగింపు దశలో ఉన్నాయి. అదనంగా ఎన్ 13 రోడ్డును ఎన్‌హెచ్ 65తో కలపనున్నారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక ఐకానిక్ వంతెనపై దృష్టిపెట్టలేదు: అమరావతిలో రాయపూడి నుంచి కృష్ణా నదికి అవతల జాతీయ రహదారిపై ఎన్టీఆర్ జిల్లా మూలపాడు వరకు 5.2 కిలోమీటర్ల పొడవున కేబుల్ వంతెన రానుంది. 2019లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.1,387 కోట్లతో ఎన్ 10 నుంచి పవిత్ర సంగమం వరకు ఐకానిక్ వంతెనకు శంకుస్థాపన చేసింది. ఆ తర్వాత వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిని నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పశ్చిమ బైపాస్ రాకతో పాత ప్రతిపాదనను ఉపసంహరించుకుంది. ఇక గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డుకు అడ్డంకులు తొలిగాయి.?గుంటూరు నగరాభివృద్ధిలో అత్యంత కీలకమైన అంతర వలయ రహదారి 3వ దశ నిర్మాణానికి మార్గంసుగమమైంది. వైఎస్సార్సీపీ పాలనలో అడుగు ముందుకు పడకుండా ఆగిపోయిన ఈ రహదారిపనుల్లో కూటమి ప్రభుత్వం వచ్చాక కదలిక మొదలైంది. భూసేకరణను కొలిక్కి తేవడంతో పాటు పరిహారం ఇవ్వడంతో నిర్మాణాలను తొలగించే ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. రూ.48కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

పల్నాడు నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలు గుంటూరులోకి రాకుండా మళ్లించే లక్ష్యంతో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. 201014 మధ్య కాలంలో తొలి దశలో ఆటోనగర్ నుంచి రెడ్డిపాలెం మీదుగా 4.7 కిలోమీటర్ల మేర నిర్మాణం జరిగింది. 2014లో అమరావతి రోడ్డు నుంచి స్వర్ణభారతి నగర్ వరకు 2వ దశలో రూ.29.08 కోట్లతో 2 కిలోమీటర్ల మేర నిర్మించారు. కీలకమైన 3వ దశ స్వర్ణభారతి నగర్ నుంచి పెదపలకలూరు వరకు రహదారి నిర్మాణానికి రూ.33 కోట్లతో పనులు చేపట్టారు. రాజధాని ప్రాంతం కావడంతో సీఆర్డీఏ ఈ పనులు చేపట్టింది. కానీ వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాక ఈపనులు నిలిచాయి.ఇన్నర్ రింగురోడ్డు మూడో దశ పనులకు నిధులు కేటాయించింది. 180ఇళ్లను తొలగించాల్సి ఉండగా బాధితులకు పరిహారంతో పాటుగా వేరే చోట ఇంటి స్థలం కేటాయించనున్నారు. భూసేకరణలో ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారితో ప్రభుత్వం పలు మార్లు చర్చించింది. ఇప్పటికే ఇళ్ల స్థలాలు, టిడ్కో ఇళ్లు పొందినవారు 290 మంది ఉన్నారు. మిగిలిన వారికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. రూ.6.35 కోట్ల పరిహారం వెంటనే పంపిణీ చేయడంతో సమస్య పరిష్కారమైంది. దీంతో స్వర్ణభారతి నగర్ వద్ద ఇళ్లను తొలగించే పనులు జరుగుతున్నాయి.

రాజధాని ప్రాంతం కావడంతో పాటు గుంటూరు నగర విస్తీర్ణం పెరగడంతో రాకపోకలు పెరిగాయి. రింగ్‌రోడ్డు మూడోదశ పూర్తయితే పేరేచర్ల నుంచి ఆటోనగర్ వద్ద విజయవాడ మార్గాలకు అనుసంధానమవుతుంది. పల్నాడు, రాయలసీమ, హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు అంతర వలయ రహదారి మీదుగా అమరావతి, విజయవాడ మార్గాల్లోకి చేరుకోవచ్చు. దీంతో నగర వాసులకు ట్రాఫిక్ సమస్య ఉండదు. పలకలూరు, జేకేసీ కళాశాల రోడ్డువైపు నుంచి అనుసంధానం ఏర్పడి ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతుంది.

# మూడు రోజులు భారీ వర్ష సూచన

>>వరదలకు అవకాశం ఉందని ఏపీఎస్‌డీఎంఏ పేర్కొంది. గోదావరి, నాగావళి, వంశధార నదీ పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత సూచనల ప్రకారం నదీ తీరాలు, సరస్సులు, చెరువులు, కాలువల్లో కొట్టుకుపోయే కేసులను తగ్గించడానికి, ప్రమాదాన్ని కలిగించే నీటి వనరులు, ఆయా ప్రాంతాలను తక్షణం గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ జరిగిందని తెలిపింది. ఈ హెచ్చరిక బోర్డుల్లో భద్రతా సూచనలు, సహాయం కోసం అత్యవసర నెంబర్ల సమాచారం ఉంచాలని తెలియజేయడం జరిగిందని పేర్కొంది.

# ప్రపంచం చూపు యోగాంధ్ర వైపు..

>>ఆనంద ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేయడానికి ప్రజలందరికీ యోగాను చేరువ చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యంగా పనిచేస్తున్నారు.ఉచ్ఛ్వాస, నిశ్వాసల నియంత్రణే యోగా.. మన ఉచ్ఛ్వాస, నిశ్వాసలను నియంత్రించడం ద్వారా, మనం మన శరీరం, మనస్సు, ఆత్మ ల మధ్య సామరస్యాన్ని సాధించగలమని యోగా తెలియజేస్తుంది. యోగా కేవలం వ్యాయామమే కాదు, అది ఒక జీవన విధానం. ఈ సత్యాన్ని గ్రహించిన ఎంతోమంది అనుభవజ్ఞులు ప్రపంచవ్యాప్తంగా తమ అనుభవాలను యోగాద్వారా మంచి ఆరోగ్యం, శరీర దారుఢ్యం, మానసిక ప్రశాంతత కలుగుతోందని ప్రచారం చేస్తూనే ఉన్నారు. **రాష్ట్రానికి ప్రపంచంలో ఒక గుర్తింపు:** ప్రభుత్వం చేపడుతున్న యోగా కార్యక్రమాల వల్ల యోగాంధ్ర గా రాష్ట్రానికి ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే అవకాశం ఉంది. నెల రోజుల పాటు రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో, బీచ్ ల్లో, పర్యాటక ప్రాంతాల్లో యోగాను పెద్ద ఎత్తున ఆచరించే విధంగా ప్రతి రోజూ ఒక థీమ్ తో, వినూత్నంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యోగా కార్యక్రమాల్లో రాజకీయ నాయకులు, మంత్రుల భాగస్వామ్యం వల్ల యోగాతో రాష్ట్రం మొత్తం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా ప్రాంతాలు యోగా కార్యక్రమాలతో దద్దరిల్లుతున్నాయి.. ముఖ్యంగా ఆల్ ఇండియా సర్వీస్ అధికారులతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా యోగా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఎంతో ప్రాముఖ్యత లభిస్తుంది.

**పర్యాటక ప్రాంతాలు కళ కళ:** రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21 న జరిగే కార్యక్రమాన్ని గ్లోబల్ రికార్డు నెలకొల్పే విధంగా ఒక ఛాలెంజ్‌గా తీసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రత్యేకంగామన పర్యాటక ప్రాంతాలకు విస్తృతమైన ప్రచారం రావడంతోపాటు ఆయా ప్రాంతాలకు టూరిస్టులు కూడా అధిక సంఖ్యలో వచ్చే అవకాశాలు ఏర్పడ్డాయి, వసతులు ఆధునికీకరించబడ్డాయి. యోగా కార్యక్రమాల్లో దేశీయ, విదేశీ టూరిస్టులు కూడా భాగస్వామ్యం అయ్యే అవకాశాలు ఏర్పడ్డాయి.

# 'మిస్ వరల్డ్' ఫైనల్స్ నేడే

## ప్రపంచ వ్యాప్తంగా పోటీ పడుతున్న 108 మంది సుందరీమణులు

### 20 రోజులుగా జరిగిన వివిధ పోటీలు

### హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో భారీ ఏర్పాట్లు

**హైదరాబాద్,మే 30,ప్రభాతవార్త:** 72వ మిస్ వరల్డ్ గ్రాండ్ ఫైనల్ కార్యక్రమం హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శనివారం సాయంత్రం 6:30 గంటలకు జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా 108 మంది వివిధ దేశాల పోటీదారులు అందం, ఉద్దేశం, ఐక్యతను జరుపుకునే ఈ కార్యక్రమంలో మిస్ వరల్డ్ కిరీటం కోసం పోటీపడతారు.సుమారు 20 రోజులపాటు జరిగిన వివిధకార్యక్రమాల్లో వీరంతా పాల్గొని తమప్రతిభను చాటటంతో పాటు, తెలం గాణలో ప్రముఖ పర్యాటక,ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించారు. తెలంగాణ జరూర్ ఆనా నినాదాన్ని ప్రపంచవ్యాప్తం చేశారు. మిస్ వరల్డ్ 2016 స్టెఫానీ డెల్ వాలె, భారతీయ ప్రెజెంటర్ సచిన్ కుంభర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తారు.బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ ఫైనల్స్‌లో స్టేజ్ పైన లైవ్ ప్రదర్శనలు ఇవ్వనున్నారు.ప్రముఖ మానవతావాది, నటుడు సోనూ సూద్‌కు మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డు ప్రధానం చేయనున్నారు. ఆయన ఫైనల్స్‌కు న్యాయ నిర్ణేతగా కూడా వ్యవహరిస్తారు. ఇతర జ్యూరీలుగా సుధా రెడ్డి, డాక్టర్ కారినా టర్రెల్ (మిస్ ఇంగ్లాండ్ 2014), మిస్ వరల్డ్ సిఇఒ జూలియా మోర్లీ ఉన్నారు. మిస్‌వరల్డ్ 2017, బాలీవుడ్ నటి మనుషి చిల్లర్ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు.ఈ గ్రాండ్ ఫినాలే కార్యక్రమం భారతదేశంలో సోనీ లివ్‌లో లైవ్ స్ట్రీమ్ అవుతుంది,కొన్ని దేశాలలో జాతీయ టెలివిజన్‌లో ప్రసారం అవుతుంది, ప్రపంచవ్యాప్తంగా మిస్ వరల్డ్ వెబ్‌సైట్ ద్వారా హై డెఫినిషన్‌లో అందుబాటులో ఉంటుంది.ఫైనల్స్‌లో ఎంపిక విధానం 108 మంది పోటీదారుల నుండి, ప్రతి ఖండం (అమెరికా కరీబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా ఓషియానియా) నుండి 10 మంది సెమీఫైనలిస్టులు, మొత్తం 40 మంది క్వార్టర్ ఫైనల్స్‌కు చేరతారు. కొందరు పోటీదారులు ఫాస్ట్‌ట్రాక్ ఛాలెంజ్‌ల ద్వారా ఇప్పటికే క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు,వారి వివరాలు ఇలా ఉన్నాయి. అమెరికా కరీబియన్: హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ద్వారా అన్నాలిసే నాంటన్ (ట్రినిటాడ్ టొబాగో), టాప్ మోడల్ ద్వారా ఆరెలీ జోకిమ్ (మార్టినిక్),బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా వలెరియా పెరెజ్ (ప్యూర్టో రికో), మల్టీ మీడియా అవార్డు ద్వారా మైరా డెల్గాడో (డొమినికన్ రిపబ్లిక్).ఆఫ్రికా: హెడ్ టూ హెడ్ ఛాలెంజ్ ద్వారా ఫైత్ బ్వాల్యా (జాంబియా),టాప్ మోడల్ ద్వారా సెల్మా కమన్య (నమీబియా), బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా నటాషా న్యోన్యోజి (ఉగాండా),మల్టీ మీడియా అవార్డు ద్వారా ప్రిన్సెస్ ఇస్సీ (కామెరూన్).యూరప్: స్పోర్ట్ ఛాలెంజ్ ద్వారా ఎలిసే రండ్మా (ఎస్టోనియా), హెడ్ టు హెడ్ ఛాలెంజ్ తో పాటు బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా మిల్లీ మే ఆడమ్స్ (వేల్స్), టాప్ మోడల్ ద్వారా జాస్మిన్ గెర్హార్డ్ట్ (ఐర్లాండ్), మల్టీ మీడియా అవార్డ్ ద్వారా ఆండ్రియా నికోలిచ్ (మాంటెనెగ్రో).ఆసియా ఓషియానియా టాలెంట్ అండ్ బ్యూటీ విత్ ఎ పర్పస్ ద్వారా మోనికా కెజియా సెంబిరింగ్ (ఇండోనేషియా), హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ద్వారా ఇడిల్ బిల్గెన్ (టర్కీ), టాప్ మోడల్ ద్వారా నందిని గుప్తా (భారతదేశం),మల్టీ మీడియా అవార్డు ద్వారా ఓపల్ సుచాతా (థాయిలాండ్). మిగిలిన సెమీఫైనలిస్టులు వ్యక్తిగత ఇంటర్వ్యూల తర్వాత జడ్జ్‌ల ప్యానెల్ ద్వారా ఎంపిక చేయబడతారు,



శుక్రవారం హైదరాబాద్‌లో గద్దర్ సినీ అవార్డులను ప్రకటిస్తున్న మురళీమోహన్, దిల్‌రాజు తదితరులు

# 2014-23 మధ్య తెలంగాణలో గద్దర్ సినీ అవార్డులు

## ఉత్తమ చిత్రాలుగా అల్లుడు శ్రీను, శ్రీమంతుడు, శతమానం భవతి, మహానటి, ఆర్‌ఆర్‌ఆర్, సీతారామం మొ॥ స్పెషల్ జ్యూరీ అవార్డు ప్రజాకవి కాళోజీ

హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త: కీర్తి సురేష్ నటించిన మహానటి సినిమాకు అరుదైన గౌరవం లభించింది. ఈ సినిమా మొదటి ఉత్తమ చిత్రంగా గద్దర్ సినీ అవార్డుకు ఎంపికైంది. అలాగే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించిన రంగస్థలం చిత్రాన్ని రెండో ఉత్తమ సినిమాగా ఎంపిక చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గద్దర్ సినీ అవార్డులకు సంబంధించి 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు అవార్డులను ప్రకటించారు. హైదరాబాద్‌లో శుక్ర వారం ఎఫ్డీసీ చైర్మన్ దిల్‌రాజుతో కలిసి జ్యూరీ ఛైర్మన్ మురళీ మోహన్ గద్దర్ అవార్డులకు ఎంపికైన చిత్రాల వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ క్రమంలోనే రామ్‌చరణ్ రంగస్థలం సినిమాకు అవార్డు ప్రకటించారు. 2018లో విడుదలైన రెండో ఉత్తమ చిత్రంగా రంగస్థలాన్ని ఎంపిక చేశారు. మూడో ఉత్తమ చిత్రంగా కేరాఫ్ కంచరపాలెంను ఎంపిక చేశారు. ఇక 2014 నుండి 2023 వరకు ఏడాదికి ఒకటి చొప్పున ఉత్తమ చిత్రాలకు అవార్డులను ప్రకటించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను పరిగణనలోకి తీసుకున్నారు. ప్రతి ఏడాది మూడు సినిమాలకు అవార్డులను ప్రకటించారు. వీటితో పాటు, సినీ రంగానికి సేవలు అందించిన వారికి 6 ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు తెలిపారు. ఇక ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు.

**సంవత్సరాల వారీగా ఉత్తమ చిత్రాలు**

2014 సంవత్సరానికి సంబంధించి ప్రధమ ఉత్తమ చిత్రంగా రన్ రాజా రన్, రెండో ఉత్తమ చిత్రంగా పాఠశాల, మూడో ఉత్తమ చిత్రంగా అల్లుడు శీను, 2015కు సంబంధించి ప్రధమ, ద్వితీయ, తృతీయ ఉత్తమ చిత్రాలుగా రుద్రమదేవి, కంచె, శ్రీమంతుడు, 2016కు గాను శతమానం భవతి, పెళ్లి చూపులు, జనతా గ్యారేజ్, 2017కు బాహుబలి-2, ఫిదా, ఘాజీ, 2018లో మహానటి, రంగస్థలం, కేరాఫ్ కంచరపాలెం, 2019లో మహర్షి, జెర్సీ, మల్లేశం, 2020లో అల వైకుంఠపురంలో, కలర్ ఫోటో, మిడిల్ క్లాస్ మెలోడీస్, 2021లో ఆర్‌ఆర్‌ఆర్, అఖండ, ఉప్పెన, 2022లో సీతారామం, కార్తికేయ-2, మేజర్, 2023 సంవత్సరానికి సంబంధించి మొదటి ఉత్తమ చిత్రంగా బలగం, రెండో ఉత్తమ చిత్రంగా హనుమాన్, మూడో ఉత్తమ చిత్రంగా భగవంత్ కేసరి ఎంపిక చేసినట్లు ప్రకటించారు. అలాగే ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డుకు నందమూరి బాలకృష్ణ, పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డుకు మణిరత్నం, బీఎన్‌రెడ్డి ఫిల్మ్ అవార్డుకు సుకుమార్, నాగిరెడ్డి-చక్రపాణి ఫిల్మ్ అవార్డుకు అట్లూరి పూర్ణచంద్రరావు, కాంతారావు ఫిల్మ్ అవార్డుకు విజయ్ దేవరకొండ, రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డుకు యండమూరి వీరేంద్రనాథ్‌ను ఎంపిక చేసినట్లు జూరీ వెల్లడించింది.



మిస్‌వరల్డ్ పోటీలో పాల్గొంటున్న సుందరీమణులు

# ఖనిజ సంపద వెలికితీతకు దీర్ఘకాలిక ప్రణాళిక: మంత్రి కొల్లు

**విజయవాడ, 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గనుల మరియు భూగర్భ శాస్త్ర శాఖ, భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ, జాతీయ ఖనిజ అన్వేషణ ట్రస్ట్ (ఎన్ఎంఈటి) సంయుక్తంగా "ఆంధ్రప్రదేశ్ ఖనిజ సంపద వెలికితీత అన్వేషణ నుంచి వేలం వరకు వ్యూహాత్మక దీర్ఘకాలిక ప్రణాళిక" అనే ఉన్నత స్థాయి వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వ=హించింది. ఈ కార్యక్రమంలో భారత భూగర్భ సర్వే (జిఎస్ఐ), మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఈసిఎల్),ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ (ఐబిఎం), ఎన్ఎంఈటి,గనుల భద్రతా డైరెక్టరేట్ జనరల్ (డిజిఎంఎస్),ప్రైవేట్ ఏజెన్సీలు,గనుల లీజుదారులు మరియు పెట్టుబడిదారుల ప్రతినిధులు పాల్గొని రాష్ట్రంలో ఖనిజ అన్వేషణ వేగవంతం చేయడం మరియు స్థిరమైన మైనింగ్ కోసం వ్యూహాలపై చర్చించారు. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గనుల సెక్రటరీ స్వాగత ఉపన్యాసంతో ప్రారంభించారు.బాధ్యతా యుతమైన,వేగవంతమైన ఖనిజ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను చెప్పారు. ఖనిజ సంపద రాష్ట్ర జిఎస్‌డిపిలో 2.7 వాటా కలిగి ఉందని దీన్ని 4 కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 202526 ఆర్థిక సంవత్సరంలో 70 ప్రధాన ఖనిజ బ్లాక్‌లను వేలం వేయాలని యోచిస్తున్నట్లు, వాటిలో 15 ఎన్ఐటిలు ఇప్పటికే జారీ చేశామని, 4 బ్లాక్‌లు విజయవంతంగా వేలం అయ్యాయని వివరించారు.

జిఎస్ఐ మరియు ఎంఈసిఎల్ ప్రయత్నాలతో పాటు అన్వేషణలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యం పెంచాలని, సమాచార ఆధారిత నిర్ణయాలకు అధిక నాణ్యత భూగర్భ నివేదికలు (జిఆర్‌లు) మరియు భూముల వర్గీకరణ డేటా అవసరమని, ఎంఎండిఆర్ టైమ్‌లైన్‌ల కింద ఎల్ఓఐ రద్దులను నివారించేందుకు బిడ్డర్లకు సహాయం అందించాలని, స్థిరమైన మైనింగ్ పద్ధతులు మరియు వాటాదారుల సహకారంతో చైతన్య వంతమైన మైనింగ్ వ్యవస్థను నిర్మించాలని వారు చెప్పారు. రాష్ట్ర భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఖనిజ ఆధారిత పారిశ్రామిక అభివృద్ధిలో జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలవాలనే ర్నాష్ట్ర యొక్క ప్రణాళికను గుర్తు చేశారు. ఇటీవల జరిగిన వేలాల గురించి చెప్తూ బిడ్ ప్రీమియంలు 66 వరకు చేరాయని, సగటున 40 ఉందని, ఇది పెట్టుబడిదారుల బలమైన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. రాష్ట్ర ఖనిజ సంపదను వెలికితీసేందుకు శాస్త్రీయ అన్వేషణ, వ్యూహాత్మక పెట్టుబడి మరియు ఏజెన్సీల మధ్య సమన్వయం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నోటిఫైడ్ ప్రైవేట్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీలు రాష్ట్రంతో చురుకుగా పాల్గొనాలని, ఎన్ఎంఈటి మరియు మెరిట్ ఫండ్‌లను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. జిఎస్ఐ ఆంధ్రప్రదేశ్ భూగర్భ నిర్మాణం, ఖనిజ పంపిణీ మరియు రాష్ట్రానికి అప్పగించిన 41 ఖనిజ బ్లాక్‌ల గురించి వివరణాత్మక ప్రదర్శన ఇచ్చింది. గ్రీన్ హైడ్రోజన్ సంబంధిత ఖనిజాలకు సంబంధించిన పనులను మరియు భవిష్యత్ ప్రణాళికలను కూడా చర్చించారు.

ఎంఈసిఎల్ లిథియం, ఆర్ఈఈలు ,. వెనేడియం వంటి కీలక ఖనిజాలలో వాటి అన్వేషణ పనుల గురించి చెప్పారు. పనిచేయని మరియు కాలంచెల్లిన లీజుల భూగర్భ సాధ్యతను పునః వేలం కోసం అంచనా వేయడంలో వారి ఆసక్తిని కూడా వ్యక్తం చేశారు.

ఎన్ఎంఈటి అన్వేషణ ఏజెన్సీలు మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నత స్థాయి సహకారంతో సహా తమ నిధుల యంత్రాంగాన్ని వివరించింది. జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా అధిక నాణ్యత ప్రతిపాదనలను సమర్పించమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరింది.

ఐబిఎం గని టైలింగ్‌లు మరియు డంప్‌ల నుంచి కీలక ఖనిజాల ప్రయోజనీకరణపై ప్రదర్శన ఇచ్చింది. ద్వితీయక ప్రాసెసింగ్ ద్వారా బేరైట్స్, గ్రాఫైట్ మరియు ఆర్ఈఈలను తిరిగి పొందడంలో ఆంధ్రప్రదేశ్‌లోని అవకాశాల గురించి వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో సహజ హైడ్రోజన్ అన్వేషణలో కొత్త అవకాశాలను జిఎస్ఐ ప్రతినిధి వివరించారు. భారతదేశ క్లీన్ ఎనర్జీ మార్పిడిలో భాగంగా భూగర్భ హైడ్రోజన్ వనరులను గుర్తించడం ఎంత ముఖ్యమో చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ప్రాథమిక భూగర్భ సూచనలు మరింత పరిశీలనకు మంచి అవకాశాలు ఉన్నట్లు తెలుస్తున్నాయని గుర్తించాయని చెప్పారు.

డిజిఎంఎస్ భద్రతా నిబంధనల ప్రాముఖ్యత, జాతీయ భద్రతా సమావేశాల నుంచి వచ్చిన కొత్త మార్పులు మరియు స్థిరమైన మైనింగ్ కార్యకలాపాలను నిర్ధారించేందుకు నిబంధనల పాటింపు అవసరమని చెప్పారు.

జిఎస్ఐ రీజనల్ హెడ్ మహాపాత్ర ముగింపు ఉపన్యాసంతో వర్క్‌షాప్ ముగిసింది.భాగస్వాములు ఆందరూ చురుకుగా పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్ఎంఈటి అందించిన ఆర్థిక మరియు వ్యూహాత్మక మద్దతును అభినందించారు.

ప్రధాన ఖనిజ బ్లాక్‌ల శాస్త్రీయ అన్వేషణ మరియు వేలాలను వేగవంతం చేయడం, జిఎస్ఐ, ఎంఈసిఎల్ మరియు ఐబిఎంతో భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, స్థిరమైన మరియు సర్క్యులర్ మైనింగ్ పద్ధతులను ప్రోత్సహించడం, ఖనిజ ఆధారిత పారిశ్రామిక జోన్లు మరియు క్లస్టర్‌లను సులభతరం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉందని ప్రకటించారు.

## విజయవాడను వణికించిన వరదపై రైల్వే శాఖ దృష్టి

# రు.3.15 కోట్లతో బుడమేరు రక్షణ పనులకు టెండర్లు

**రాజంపేట అర్బన్, మే30 ప్రభాతవార్త:** విజయవాడను గత ఏడాది సెప్టెంబర్ నెలలో వారం రోజులపాటు వనికించిన బుడమేరు రక్షణకు రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. విజయవాడ రైల్వే లైను పక్కనే ప్రవహించే బుడమేరు నుంచి రైల్వే ట్రాక్‌ను రక్షించేందుకు రక్షణ పనులను చేపట్టాలని ఉన్నస్తాయి ఇంజనీరింగ్ అధికారులు చేసిన సిఫార్సులకు ఆమోదం లభించింది. ఈ మేరకు విజయవాడ డివిజనల్ మేనేజర్ (పనులు విభాగం) 3.15 కోట్ల అంచనా వ్యయంతో పంపించిన అంచనాలకు నిధులు మంజూరయ్యాయి. దీంతో రైల్వే శాఖ టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది. రైల్వే ట్రాక్ వెంట రక్షణ కూడా నిర్మిస్తారు. 12 నెలల్లో ఈ రక్షణ గోడల పనులు పూర్తిచేయాలని ఆదేశాలు జారీచేశారు. టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. గుత్తేదారును ఖరారు చేయాల్సి ఉంది. వచ్చే ఏడాది జూన్ లోగా పనులు పూర్తి చేయాలని రైల్వేశాఖ భావిస్తోంది.



## వారం - వర్జ్యం

తేది : 31-05-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
పంచమి రా.8.22
పుష్యమి రా.9.13
వర్జ్యం ఉ.10.16-11.54
దు.ఇ.5.35-7.15
శుభసమయం :ఉ.6.15-6.50
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆరోగ్యం జాగ్రత్త.

**వృషభం :**ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. నూతన విషయాలు తెలుసు కుంటారు. వస్తు వస్త్రాల లాభాలు.

**మిథునం:** కుటుంబ సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపం దాలుస్తాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే.

**సింహం:** ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావనవుంటుంది.

**కన్య :**ఋణాలు తీరి ఊరట చెందుతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**తుల :** వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. వివాదాలకు దూరంగావుండండి.

**ధనుస్సు:**నూతన వరిచయాలు పెరుగుతాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వస్తులాభం.

**మకరం:**ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు.

**కుంభం:** ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. చర్చల్లో పురోగతి సాధిస్తారు. విలువైన వస్తువులు సేకరణ.

**మీనం :** దూర ప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ONG 31-05Pg3exHMNWJQEVKT.qxd:31-05Pg3exHMNWJQEVKT.qxd 01/01/01 10:30 AM Page 1





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఢిల్లీ కలిసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

# పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## - ఎవరో వచ్చి చెప్పే మాయ మాటలను రైతులు నమ్మవద్దు : ఎమ్మెల్యే

**కందుకూరు (నెల్లూరు), మే 30, ప్రభాతవార్త :** ప్రభుత్వం పొగాకు రైతులను అన్ని విధాల ఆదుకుంటుందని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం ఉదయం పామూరు రోడ్డులోని 27వ నెంబర్ పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి ధరలపై రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో కిలో పొగాకు ప్రారంభం 230 నుంచి రూ.300 వరకు ఉండేదని, ప్రస్తుతం 280 నుంచి రాను రాను ధర తగ్గిపోతుందని తెలిపారు. గత ఏడాది లోగో రెడ్డి ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేశారని ప్రస్తుతం లో గ్రేడ్ కొనుగోలు చేయకపోవడంతో బోర్డుకు తెచ్చి తిరిగి వెనక్కి తీసుకెళ్తున్నామని రైతులు ఎమ్మెల్యే తో తెలిపారు. రైతులు సమస్యలు విన్న ఎమ్మెల్యే కొనుగోలుదారులైన కంపెనీ ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. లో గ్రేడ్ పొగాకు కొనుగోలు చేయరన్న భయం రైతులతో ఉందని పర్సంటేజీలు పెంచి అన్ని రకాలుగా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే రైతులు, బయ్యర్లు, బోర్డు అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా పొగాకు కొనుగోలుకు కృషి చేయాలని కోరారు. రైతులు బాగుంటేనే కంపెనీలు, కంపెనీలు బాగుంటేనే మీరు ఇలా ఒకరికి ఒకరు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చివరి ఆకు వరకు రైతులు పండించిన పొగాకు పంటను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, రైతులెవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు. ఎవరో వచ్చి చెప్పే మాయ మాలు రైతులు నమ్మవద్దని కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వేలేటి నరసింహం, రమణయ్య, వడ్లమూడి రామకృష్ణ, అత్తంటి శ్రీహరి నాయుడు, బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# ఫిషరీస్ పాలిటెక్నిక్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయం పాలిటెక్నిక్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండేళ్ల డిప్లమా ఇన్ ఫిషరీష్ కోర్సుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. నేటి నుంచే దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లుతెలిపింది. జూన్ 20 చివరి తేదీగా ప్రకటించింది. ఈ మేరకు ఏపీ ఫిషరీస్ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ.టి.సుగుణ ఓ ప్రకటనలో తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల యువతను మత్స్య మరియు ఆక్వాకల్చర్ రంగంలో నైపుణ్యతతో సిద్ధం చేయడం ఈ కోర్సుల లక్ష్యంగా తెలుస్తోంది.

**నోటిఫికేషన్ విడుదల**

ఏపి మత్స్య (ఫిషరీస్) పాలిటెక్నిక్ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల అయ్యింది. 202526 విద్యాసంవత్సరానికి డిప్లమా ఇన్ ఫిషరీస్ కోర్సుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. రెండేళ్ల కోర్సుకు సంబంధించి నేటి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ మేరకు కృష్ణాజిల్లా దివిసీమ ప్రాంత భవదేవరపల్లిలో ఉన్న మత్స్య యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏపి మత్స్య పాలిటెక్నిక్ కోర్సుల వివరాలు గమనిస్తే డిప్లమా ఇన్ ఫిషరీష్ అందుబాటులో ఉంటుంది. ఈ కోర్సులకు దరఖాస్తు విధానం ఆన్ లైన్‌లో ద్వారా ఉంది.

కాలవ్యవధి: గమనిస్తే 2 సంవత్సరాలు ఉంటుంది. ఈ కోర్సుకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులు.

అధికారిక వెబ్ సైట్:లో

**దరఖాస్తు స్వీకరణ ప్రారంభం మే 30**

నుంచే అమలులోకి వచ్చింది దరఖాస్తుకు జూన్ 20

చివరితేదీఁగా నిర్ణయించారు.కోర్సులోని అంశాలు: ఫిషరీస్ సైన్స్, ఆక్వాకల్చర్, మత్స్య నిర్వహణ, పరిరక్షణ, పరిశ్రమ పరిశోధన.

ప్రయోజనాలు: ఈ కోర్సు ద్వారా గ్రామీణ యువతకు నైపుణ్య ఆధారిత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. చిన్న సన్నకారు రైతులకు సాంకేతిక సహాయం అందించవచ్చు.

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**ఇ-టెండర్ ప్రకటన నం. 466/DRM/W/GNT తేదీ: 28.05.2025**

దిగువ సంతకందారులు క్రింద పేర్కొన్న పనులకు 25.06.2025 యొక్క 15.30 గం. వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.: 01 టెండర్ Id: 2775 Sr DEN/DEN సెక్షన్: వెస్ట్. పని యొక్క వివరణ: జోన్ గుంటూరు-01.07.2025 నుండి 30.06.2026కు కాలానికి గుంటూరు స్టేషన్ భవనం మరియు దాని ప్రాంగణం. సుమారు విలువ: రూ.14196727/-, బయానా: రూ.221000/-

క్ర.సం.: 02 టెండర్ Id: 2776 Sr DEN/DEN సెక్షన్: వెస్ట్. పని యొక్క వివరణ: జోన్ రెడ్డిపాలెం-గుంటూరు (గుంటూరు స్టేషన్ మినహాయింపు కానీ కాలనీలు కలిపి) కొత్త గుంటూరుకు (కొత్త గుంటూరు స్టేషన్ మరియు కాలనీ కలిపి) 01.07.2025 నుండి 30.06.2026కు. సుమారు విలువ: రూ.17271399/-, బయానా: రూ.236400/-

క్ర.సం.: 03 టెండర్ Id: 2777 Sr DEN/DEN సెక్షన్: వెస్ట్. పని యొక్క వివరణ: జోన్ నల్లపాడు వెస్ట్-కురిచేడు (మినహాయించి)కు నల్లపాడు (మినహాయించి) మరియు గుంటూరు (మినహాయించి)కు కృష్ణా కెనాల్ జంక్షన్ (మినహాయించి) 01.07.2025 నుండి 30.06.2026 కాలానికి. సుమారు విలువ: రూ.15880029/-, బయానా: రూ.229400/-

క్ర.సం.: 04 టెండర్ Id: 2778 Sr DEN/DEN సెక్షన్: వెస్ట్. పని యొక్క వివరణ: జోన్ మార్కాపూర్-కురిచేడు (కలిపి)కు తార్లుపాడు (కలిపి) 01.07.2025 నుండి 30.06.2026కు కాలానికి. సుమారు విలువ: రూ.6874472/-, బయానా: రూ.137500/-

క్ర.సం.: 05 టెండర్ Id: 2779 Sr DEN/DEN సెక్షన్: వెస్ట్. పని యొక్క వివరణ: జోన్ నంద్యాల-తార్లుపాడు (మినహాయించి) నంద్యాలకు (కలిపి) 01.07.2025 నుండి 30.06.2026కు కాలానికి. సుమారు విలువ: రూ.11569995/-, బయానా: రూ.207900/-

క్ర.సం.: 06 టెండర్ Id: 2780 Sr DEN/DEN సెక్షన్: నార్త్. పని యొక్క వివరణ: జోన్ నడికూడి: తుమ్మల చెరువు (మినహాయించి) మాచెర్లకు (కలిపి) మిర్యాలగూడ (కలిపి) నడికూడికు (కలిపి) మరియు విష్ణుపురం (కలిపి) జనపహాడ్‌కు (కలిపి) 01.07.2025 నుండి 30.06.2026కు కాలానికి. సుమారు విలువ: రూ.18067672/-, బయానా: రూ.240300/-

క్ర.సం.: 07 టెండర్ Id: 2781 Sr DEN/DEN సెక్షన్: నార్త్. పని యొక్క వివరణ: జోన్ పిడుగురాళ్ల, కొత్త పిడుగురాళ్ల (కలిపి) సావల్యాపురంకు (మినహాయించి) సత్తెనపల్లి (కలిపి) నడికూడికు (మినహాయించి) 01.07.2025 నుండి 30.06.2026కు కాలానికి. సుమారు విలువ: రూ.12410470/, బయానా: రూ.212100/-

క్ర.సం.: 08 టెండర్ Id: 2782 Sr DEN/DEN సెక్షన్: నార్త్. పని యొక్క వివరణ: జోన్ నల్గొండ: మిర్యాలగూడ (మినహాయించి) పగిడిపల్లికు (మినహాయించి) 01.07.2025 నుండి 30.06.2026కు కాలానికి. సుమారు విలువ: రూ.15392966/, బయానా: రూ.227000/-

క్ర.సం.: 09 టెండర్ Id: 2783 Sr DEN/DEN సెక్షన్: నార్త్. పని యొక్క వివరణ: జోన్ రేపల్లె మరియు కొత్త గుంటూరు: గుంటూరు (మినహాయించి) తెనాలికు (మినహాయించి) సత్తెనపల్లికు (మినహాయించి) 01.07.2025 నుండి 30.06.2026కు కాలానికి. సుమారు విలువ: రూ.13522018/-, బయానా: రూ.217600/-

క్ర.సం.: 10 టెండర్ Id: 2784 Sr DEN/DEN సెక్షన్: నార్త్. పని యొక్క వివరణ: జోన్ నల్లపాడు-నల్లపాడు కాలనీ మరియు స్టేషన్, రైల్ విహార్ కాలనీ, పట్టాభిపురం వద్ద డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ 01.07.2025 నుండి 30.06.2026కు కాలానికి. సుమారు విలువ: రూ.20958246/-, బయానా: రూ.254800/-

క్ర.సం.: 11 టెండర్ Id: 2785 Sr DEN/DEN సెక్షన్: నార్త్. పని యొక్క వివరణ: GNT-NDKD నల్లపాడు-బండారుపల్లి స్టేషన్‌ల మధ్య 10/5-6 కిమీ వద్ద LC నం.07 బదులుగా RUB యొక్క నిర్మాణం కొరకు ప్రతిపాదన. సుమారు విలువ: రూ.77149671/-, బయానా: రూ.535800/-

1. ఇ-బిడ్స్ యొక్క ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేదీ 25.06.2025 యొక్క 15:30 గం. వరకు. సవివర సమాచారానికి వెబ్‌సైట్ www.ireps.gov.inకి లాగాన్ అవ్వండి.
2. ఏ తదుపరి కమ్యూనికేషన్ / సవరణ అయినా ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలుపబడును.

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), గుంటూరు

**సవరణ నం. E-03-BZA-2025 తేదీ: 29.05.2025**

ఇ-టెండర్ నోటీస్ నం. DRM/Works/BZA/12/2025 తేదీ: 27.05.2025 క్రింద ఆహ్వానించబడిన టెండర్ నం. E-15-Central-BZA-2025 కొరకు ఈ క్రింది మార్పు చేయబడినది మరియు వివరాలు క్రింద సూచించబడినవి.

| ఉన్నటువంటి విధంగా పని యొక్క పేరు | ఇప్పుడు చదువుకోవలసిన విధంగా పని యొక్క పేరు |
|---|---|
| విజయవాడ డివిజన్: BZA GDR సెక్షన్ ప్రతిపాదించబడింది భద్రత ట్రాక్ సంబంధితమైనది నిర్వహణ వర్క్స్ మరియు ఇతర పలురకాలైన ట్రాక్ వర్క్స్ ఇన్ ADEN/NLR సబ్-డివిజన్ Sr.DEN/South/BZA పరిధి | విజయవాడ డివిజన్: GDR-BZA సెక్షన్ ప్రతిపాదించబడింది భద్రత సంబంధితం ట్రాక్ నిర్వహణ వర్క్స్ మరియు ఇతర పలురకాలైన ట్రాక్ SSE/Pలో పనులు Way/TEL, SSE/P, Way/NDO & SSE/P, Way/BPP సెక్షన్లు అండర్ ADEN/బాపట్ల సబ్ డివిజన్ DEN/Central/BZA పరిధి |

పై టెండర్ ప్రకటన యొక్క ఇతర నియమాలు మరియు నిబంధనలు ఏటువంటి మార్పు లేకుండా ఉన్నాయని దయచేసి గమనించవలెను.

A0779 డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in వద్ద చూడవచ్చును.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఢిల్లీలో కలిసిన కృష్ణ మాదిగ

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ ఢిల్లీలో కలిశారు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా పద్మశ్రీ అవార్డును అందుకున్న మందకృష్ణ శుక్రవారం సీఎం చంద్రబాబును బసలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మందకృష్ణను సీఎం అభినందించారు. వర్గీకరణ ఉద్యమ ప్రస్థానాన్ని గురించి ఇరువురు నేతలు గుర్తు చేసుకున్నారు. పట్టుదలతో వర్గీకరణ కోసం మంద కృష్ణ చేసిన కృషి మరువలేనిదని చంద్రబాబు ప్రశంసించారు.

# 'పోలవరం' ముంపుపై ఐఐటీహెచ్ అధ్యయనం

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి** ఏపీలో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ వెనుక జలాలు,ముంపుతో తెలంగాణ ప్రాంతంలో కలిగే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ (ఐఐటీహెచ్) సమగ్ర అధ్యయనం చేయనుంది. మొత్తం ఏడు అంశాలపై అధ్యయనం చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఈ ఏడాది జనవరిలో ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన సమీక్ష సందర్భంగా పోలవరం ముంపుపై సమగ్ర అధ్యయనం చేయించాలని ఆదేశించారు. గోదావరికి 2022లో వచ్చిన భారీ వరదల కారణంగా పోలవరం ప్రాజెక్ట్ వెనుక జలాలతో వాటిల్లిన నష్టం,ప్రభావంపై సమగ్ర అధ్యయనం అవసరమని సిఎం ఆదేశించిన నేపథ్యంలో నీటిపారుదల శాఖ ఐఐటీ హైదరాబాద్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు అధ్యయనం చేయాల్సిన 7 అంశాలను వివరిస్తూ ఐఐటీకి నీటిపారుదల శాఖ లేఖ రాసింది. అందుకు రూ.19.40 లక్షలను ఐఐటీకి చెల్లించేలా ఆ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా తాజాగా ఉత్తర్వులు జారీ చేసారు. భద్రాచలం పట్టణం,ప్రధాన కట్టడాలున్న ప్రాంతాలకు సంబంధించి జియోగ్రాఫికల్ హద్దులపై అధ్యయనందుమ్ముగూడెం నుండి తెలంగాణ సరిహద్దు వరకు నది ప్రవాహం తీరు అంచనా... పరిశీలనపోలవరం (ఎఫ్ఆర్ఎల్ 45.72మీ) ప్రాజెక్టుకు 36 లక్షల క్యూసెక్కుల వరద వస్తే తెలంగాణ భూభాగంలో ముంపు ఇతర ప్రభావాలపై అధ్యయనం చేస్తారు. దుమ్ముగూడెం ఆనకట్ట దిగువన కిన్నెరసాని,ఇతర స్థానిక వాగులు పోటెత్తడం,భద్రాచలం పట్టణం నుండి వర్షాకాలంలో విడుదలయ్యే ప్రవాహం నదిలో కలవకుండా చూడటం తదితరాలపై విశ్లేషణ కేంద్ర జల సంఘం నమూనా అధ్యయనాలను అనుసరించి భద్రాచలం పట్టణ,పరిసర ప్రాంతాల్లో వరదలతో తలెత్తే పరిస్థితులపై చర్చించడంవెనుక జలాల ముంపు,ప్రమాద స్థాయిలకు సంబంధించి గణాంకాల సేకరణ.

# వీధి సుబ్రహ్మణ్యం సోదరుడికి ఉద్యోగం

**విజయవాడ,మే 30,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ శాసనమండలి సభ్యుడు అనంతబాబు చేతిలో హత్యకు గురైన వీధి సుబ్రహ్మణ్యం కుటుంబానికి కూటమి ప్రభుత్వం చేయూత అందించిందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చసింది. అతడి సోదరుడు వీధి నవీన్‌కు పొరుగు సేవల విధానం క్రింద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ద్వారపూడిలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో ఉద్యోగం ఇచ్చింది. కాకినాడ జెసి రాహుల్ మీనా ఈ నియామకపు పత్రం అందచేశారు. 2022 మే 20న సుబ్రహ్మణ్యం హత్యకు గురయ్యారు. ఈ కేసులో అనంతబాబు ప్రధాన నిందితుడిగా ఉన్నారు.


# ఎన్ఏసిఐఎన్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేసిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి



**విజయవాడ.మే30,ప్రభాతవార్తప్రతినిధి:** బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి కేంద్ర ఆర్దిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను శుక్రవారం కలుసుకున్నారు. శ్రీసత్యసాయి జిల్లా పాలసముద్రం ఎన్ఏసిఐఎన్ కేంద్రం ఏర్పాటు, విస్తరణకు కృషి చేసిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కలిసి కృతజ్ఞతలు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి. తెలిపారు. భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక శిక్షణా సంస్థలలో ఒకటైన నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇండైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, శ్రీ సత్యసాయి జిల్లా, పాలసముద్రం వంటి వెనుకబడి ప్రాంతంలో స్థాపించడం ఎంతో గర్వకారణమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి గారు పేర్కొన్నారుఈ కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం సుమారు రూ. 729 కోట్ల మేర నిధులు కేటాయించిందని ఆయన తెలిపారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న అన్ని శిక్షణా కేంద్రాల్లో అతిపెద్దదిగా నిలిచిందని అన్నారు. మొదటిసారిగా ప్రపంచ నార్కోటిక్స్ కంట్రోల్ బోర్డు ఉన్నత ప్రమాణాలతో కూడిన సంస్థగా దీనికి గుర్తింపు లభించడం దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ గొప్ప అవకాశం కోసం నిరంతరం కృషి చేసిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ గారిని ఆయన న్యూఢిల్లీలోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, తన అభినందనలు మరియు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో ఇటువంటి ప్రఖ్యాత శిక్షణా సంస్థలు ఏర్పాటు కావడం వల్ల స్థానిక యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, మరియు ఆర్థికాభివృద్ధి కలుగుతుంది.

ఇలాంటి దూరదృష్టితో పనిచేస్తున్న నిర్మలా సీతారామన్ గారికి నా కృతజ్ఞతలు. అలాగే త్వరలో ఈ సంస్థ పర్యటనకు రావాలని మంత్రి గారిని కోరినట్టు తెలిపారు. దీనికి మంత్రి గారు సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో విద్యార్థుల కోసం ఒక కేంద్రీయ విద్యా సంస్థ మంజూరు చేయడం, అలాగే ఈ ప్రాంతంలో ఇతర ప్రాజెక్టులకు అత్యధికంగా నిధులు కేటాయించడం రాయలసీమ పట్ల ఆర్థిక మంత్రి గారికి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టంగా తెలియజేస్తుంది అని పేర్కొన్నారు.

# చదువుతోపాటు సంస్కారం చాలా అవసరం: జెడి లక్ష్మీనారాయణ




విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ

**అనంతపురం, మే 30 ప్రభాతవార్త బ్యూరో** నేటి పోటీ ప్రపంచంలో చదువుతోపాటు సంస్కారం, వినయం చాలా అవసరం అని సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. విద్యార్థులకు నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులది. విద్యార్థులు బాగా చదివి మన దేశానికి సేవ చేయాలన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఏపీఎస్ఎఫ్, ఇన్స్‌ఫైర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘనంగా ఉత్తమ ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదో తరగతి 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ ప్రతిభా పురస్కారాలు కులాల మతాలకు అతీతంగా అందజేయడం చాలా సంతోషమన్నారు. దాదాపు 390 మంది విద్యార్థులకు ఈ ప్రతిభా అవార్డ్స్ అందుకోవడం, అందజేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు శాలువాతో సత్కరించి మెమొంటో పాటు సర్టిఫికెట్ అందజేసి ఒక మొక్కను కూడా బహుకరించారు. ఈ కార్యక్రమంలో సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణతో పాటు ఏపీ ఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర, ఏఎస్పి మల్లికార్జున వర్మ, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు ఎండ్లూరి ప్రభాకర్, సుంకు వేణుగోపాల్, శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమీ తోట శరత్‌చంద్ర, తేజశ్వర్ రెడ్డి, భవాని రవికుమార్, గిరిధర్, ప్రసాద్‌రాయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంధ్యామూర్తి శిష్య బృందంచే కూచిపూడి భరతనాట్యం చేయడం జరిగింది. కళాకారుడు తరిమెల రాజు బృందం విద్య గురించి పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.

# పనులు నత్తనడక సాగడంపై మంత్రి నిమ్మల సీరియస్, ఏజెన్సీకి నోటీసులు జారీ

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** గతంలో బుడమేరు వరదకు పడిన మూడు గండ్లను కలుపుతూ నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు నత్తనడక సాగడంపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే మూడు సార్లు స్వయంగా వచ్చి క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి, సీజన్ మొదలయ్యే నాటికి పనులు పూర్తి చేయాలని ఆదేశించినా పనులు నెమ్మదించడంతో ఏజెన్సీకి నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, సిఈ సుగుణాకరరావులతో కలసి పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించార. గతేడాది వచ్చిన బుడమేరు వరదల వల్ల విజయవాడ తీవ్రముంపుకు గురైందని, ఆగండ్లను పూడ్చుడానికి గట్లపైనే ఉండి రాత్రింభవళ్ళు పనిచేశామని, స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం పది రోజులు బస్సులోనే ఉండి పర్యవేక్షించారని గుర్తు చేశారు. గతంలో కూడా పులివాగుకు వరదలు వచ్చిన సమయంలో ఇదే ప్రాంతంలో పలు మార్లు గండ్లుపడ్డాయని అధికారులు, స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం గతంలో పడిన మూడు గండ్లను కలుపుతూ శాశ్వతప్రాతిపదికన సిసి వాల్ నిర్మాణం కొరకు 23 కోట్ల రూపాయల అగ్రిమెంట్ వాల్యూతో టెండర్లు కూడా పిలిచి పనులు కూడా చేపట్టడం జరిగిందని స్పష్టం చేశారు. ఐతే పనులు నెమ్మదిగా సాగుతుండటం, సరిపడినంత మెషినరీగానీ, సిబ్బంది గానీ లేకపోవడంతో ఏజెన్సీ, అధికారులపై మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-06-25) అక్కయ్యపాలెం జీఎల్; PI90SGL11378232, 11588571, 11710981, 11743601, 11764338, 11765239, 11803740, 11801017. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; PBV8SGL11364508, 11376492, 11497062, 11496011, 11588401, 11605099, 11687953, 11689942, 11725553, 11803429. అనంతపుర్ కల్యాణ్‌దుర్గ్ రోడ్ I; PIV9SGL11197632, 11428177, 11440210, 11564421, 11578664. అనంతపుర్ సుభాష్ రోడ్ I; PGA7SGL11410860, 11488293, 11488813, 11566122, 11599036, 11684015. బద్వేల్ ఫోర్ రోడ్ సర్కల్ I; PJU6SGL11661613, 11687488, 11768044, 11767553. భీమవరం భీమవరం జీఎల్; PEG7SGL11664058, 11766680. బొబ్బిలి పెద్ద బజార్ మైన్ రోడ్ I; PKI4SGL11417706, 11441501, 11500517, 11555365, 11567209, 11569995. చీరాల సంత బజార్ I; PEJ9SGL11482895, 11497504, 11497729, 11632480, 11684448, 11784826. (12-06-25): డాబాగార్డెన్స్ జీఎల్; PI55SGL11414165. ద్వారకానగర్ జీఎల్; PI52SGL11473086, 11510915, 11580543, 11743451, 11773767. ఏలూరు వసంత మహల్ స్ట్రీట్ జీఎల్; PEG8SGL11127627. గుడివాడ బిజీఎల్; P563SGL6282590, 11533468, 11664114. గూడూర్; P5N7SGL10115490, 10940907, 11077555. హెచ్‌బీ కాలనీ జీఎల్; PI58SGL11707710. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జీఎల్; PEG4SGL11412774, 11564333, 11707519, 11726884, 11721959, 11770085, 11775761, 11772453. కదిరి ఎన్‌టీఆర్ సర్కల్ I; PIW8SGL11632720. (13-06-25) కంచర పాలెం జీఎల్; PI54SGL11401210, 11554457, 11659506, 11793255. కొత్తపేట గుంటూర్; P73FSGL11528637. కూర్మన్నపాలెం జీఎల్; PI57SGL11381841, 11401698, 11396839, 11478471, 11553214, 11579642, 11637479, 11741272. మదనపల్లె ఎన్‌టీఆర్ సర్కల్ I; PEG6SGL11134598, 11461831, 11583764, 11704755, 11723816. మధురవాడ జీఎల్; PI93SGL11513632, 11583807, 11740762, 11749931, 11773916. మార్కాపూర్; PW03SGL10853131. మంత్రిపాలెం జీఎల్; PI94SGL11513264. నంద్యాల్ శ్రీనివాస్ నగర్ జీఎల్; PE01SGL11744460, 11802106. (16-06-25) నరసారావుపేట అరుండేల్ పేట్ జీఎల్; PE02SGL11376023, 11446074, 11459300, 11585862, 11624627, 11707957, 11790857, 11801098, 11801282. నర్సీపట్నం మైన్ రోడ్ I; PIW7SGL11512883, 11699492, 11714394, 11743523, 11780287. నెల్లూర్ బీజీఎల్; P468SGL11618244, 11767348, 11789127. నెల్లూర్ జీఎల్; P19ISGL11378636. నెల్లూర్ స్టోన్‌హౌస్‌పేట్ జీఎల్; PXB4SGL11442012, 11458737, 11461489, 11470045, 11468742, 11469659, 11579659, 11636089, 11636004, 11684762. నెల్లూర్ వేదయపాలెం జీఎల్; PXB5SGL11446919, 11447486, 11588346, 11586193, 11713138, 11707810, 11769538. కొత్త గాజువాక జీఎల్; PI53SGL11393128, 11416033, 11418176, 11483294, 11550519, 11772107, 11769914. పాత గాజువాక జీఎల్; PB47SGL11416217, 11409607, 11553584. (17-06-25) ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; PEJ8SGL11529917, 11530466. పెద్దవాల్తైర్ జీఎల్; PI56SGL11480974, 11552974, 11637072, 11660950, 11729974, 11769503, 11763951, 11805746. పెందుర్తి జీఎల్; PI92SGL11377264, 11384698, 11393501, 11460077, 11501316, 11515031, 11550437, 11551697, 11549202, 11658415, 11653829, 11660323, 11658178, 11660623, 11708074, 11747292, 11747507, 11743146, 11790931, 11788891, 11788483, 11800240. పీలేరు కడప రోడ్ జీఎల్; PEG3SGL11558558, 11580528, 11587074, 11598730, 11635990, 11707253, 11801581, 11799426. రైల్వేకోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PGC5SGL11417292, 11461454, 11564176, 11580923, 11589038, 11656487, 11661505, 11786893, 11786402, 11786609. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; PBW3SGL11660532. రవీంద్ర నగర్ జీఎల్; PI95SGL11374805, 11426501, 11519473, 11521569, 11604810, 11616671, 11637185, 11707652, 11729832, 11742190, 11773502. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; PBW4SGL11385271, 11376453, 11443608, 11510229, 11570660, 11582601, 11588020, 11635920, 11635998, 11693940, 11686432, 11761993, 11791564. (18-06-25): శ్రీకాకుళం రామలక్ష్మణ జంక్షన్ జీఎల్; PBW5SGL11510080. శృంగవరపు కోట కప్పు వీధి జీఎల్; PBW6SGL11415800, 11413265, 11707715. సూళ్లూర్‌పేట పాండు రంగ స్ట్రీట్ జీఎల్; PBW7SGL11382450, 11381507, 11401681, 11730914, 11794276, 11802411. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; PBW8SGL11402816, 11430650, 11458924, 11504277, 11583293, 11596103, 11612656, 11724887, 11765325, 11804333. తగరపువలస భీమిలి రోడ్ I; PIW6SGL11445713, 11529152. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8SGL11204878, 11358134, 11439108, 11585198, 11770418, 11770939, 11803242. తిరుపతి బీజీఎల్; P442SGL11380728, 11459816, 11459849, 11459735, 11459561, 11568469, 11658150, 11692983, 11804603, 11804198. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2SGL11383299, 11532724, 11772934. (19-06-25): తిరుపతి తిలక్ రోడ్ జీఎల్; PMB9SGL 11769059. తుని సినిమా రోడ్ జీఎల్; PBW9SGL11473050, 11558152. విజయవాడ అడిషనల్ గురునానక్ కాలోనీ జీఎల్; PGH4SGL11637421, 11802028. విజయవాడ అజీత్ సింహ్ నగర్ జీఎల్; PLB9SGL11185473, 11381906, 11395476, 11685065. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1SGL11439857, 11533706, 11695152, 11694618, 11723864. విజయవాడ ఎలూరు రోడ్ జీఎల్; PMB2SGL11290616, 11483673, 11483787, 11608878, 11801958. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్; PMB7SGL11696329. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6SGL11460005, 11531883. (20-06-25) విజయవాడ లబ్బిపేట్ జీఎల్; PGA8SGL11537405, 11750900. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3SGL11425577, 11431581, 11467805, 11473992, 11482440, 11479921, 11765649. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5SGL11707039. విజయవాడ సత్యనారాయణపురం జీఎల్; PMB4SGL11499449. వైజాగ్ బీజీఎల్; P408SGL11396627, 11729273, 11783752, 11799383. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91SGL11398342, 11503245, 11548903, 11634193, 11657331, 11746399. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; PBX1SGL10989129, 11392584, 11461832, 11579711. విజయనగరం ఎంజీ రోడ్ జీఎల్; PCZ4SGL11227577, 11481542, 11597202, 11684915.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

పేద జనానికి తిండి తిప్పలు సమకూర్చినప్పుడే నిజమైన నాగరికత ఉన్నట్లు లెక్క.

-జాన్సన్

# అధిక ఫీజులపై అదుపేది?

దురుగొట్టంవాడు ఊదుతూ ఉంటే చల్లార్చుడు గొట్టంవాడు చల్లార్పుతున్నట్లుగా ఉంది ఫీజుల విషయంలో కొన్ని ప్రైవేట్ సంస్థలు, పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వం నిర్ణయించి ఫీజుల కంటేఎక్కువ వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పాలకులు పదేపదే హెచ్చరిస్తున్నారు. కొన్ని విద్యాసంస్థలకు నోటీసులు కూడా ఇస్తున్నారు. కానీ ఇవేమీ పట్టనట్టు తమను ఏమీ చేయలేవన్నట్టుగా కొన్ని యాజమాన్యాలు ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నారు. నూతన విద్యాసంవత్సరం ఇంకా ప్రారంభం కాకముందే ఈ వసూళ్ల కార్యక్రమం జోరందనుకున్నది. కొన్ని యాజమాన్యాలు అయితే గత యేడాది కన్నా ఈ యేడాది రెట్టింపు చేశారు. మరికొన్ని చోట్ల రెండు, మూడు రెట్లు పెంచిన సంస్థలు కూడా ఉన్నాయి. ఈ దోపిడీ ఎల్‌కేజి నుంచే ఆరంభం అవుతున్నది. ఎల్‌కెజికే లక్షలాది రూపాయలు వసూలు చేసే పాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూ చేసి ఆర్థికస్తోమతను అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రసీదు ఇస్తూ చట్టానికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ దోపిడీని భరించలేక వారు అడిగిన ఫీజులు కట్టలేక తల్లిదండ్రులు కొందరు అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. ఇది కొత్తగా వచ్చింది కాదు. ప్రతియేడాది జరుగుతున్నదే. సంబంధిత అధికారులు చర్చలు జరిపి కొన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నా ఈ ఫీజుల దోపిడీని అదుపు చేయలేకపోతున్నారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈ ఫీజులు రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం రూపొందించిన చట్టంకానీ, నిబంధనలు కానీ అలాంటి వారిని ఏమీ చేయలేకపోతున్నారు. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల మోత పెరిగిపోయింది. ఇందులో కూడా ఆదాయం చూసుకుంటున్న సంస్థలు లేకపోలేదు. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధన భారం మోయలేనంతగా పెరుగుతున్నది. ఈ విద్యా వ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుంచో ఉంది. రానురాను పెరిగిపోవడం ఆందోళన కలిగించే అంశం. గతంలో ప్రైవేట్ ఆధ్వర్యంలో నడిచే బడులు సామాజిక బాధ్యతగా భావించి నడిచేవి. అప్పట్లో వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండాపోయింది. చట్టాల అవసరం అంతగా తలెత్తలేదు. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఎయిర్‌కండిషన్ రూమ్‌లు, బస్సులు, డ్రస్సులు అంటూ ప్రతిదాంట్లో వ్యాపార ధోరణితో కొన్ని యాజమాన్యాలు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం. పోని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయంటే అదీ లేదు. అసలు తనిఖీలే కరవైపోయాయి. సైన్స్ ల్యాబ్, ఆటస్థలాలు, గ్రంథాలయాలు వంటి ప్రాథమిక వసతులు కూడా ఉన్నా లేకపోయినా పట్టించుకోవడం లేదు. ఇదంతా ఒక్కఎత్తైతే అసలు ఏ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల సంఖ్య తక్కువేమీ లేదు. వాటిల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంటుంది. పాఠశాలలు మూసివేస్తే వారు ఇచ్చే బదలీ సర్టిఫికేట్ ఎందుకూ పనికిరావు. ఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవి కావు. బాహాటంగా, పెద్దపెద్ద బోర్డులు పెట్టి, ప్రకటనలు ఇచ్చి, ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను ఒప్పించి, మెప్పించి తమ పాఠశాలల్లో చేర్చుకుంటున్నారు. ఇలాఅక్రమంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉంటున్నారు. యేడాదికోసారి గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్చవద్దని పత్రికా ప్రకటనలు ఇచ్చి దాంతో తమ బాధ్యత తీరినట్లు చేతులు దులుపుకుంటున్నారు. వారిపై క్రిమినల్ కేసులు ఎందుకు పెట్టలేకపోతున్నారో అర్థంకాదు. ఇక ఉన్నత విద్య పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్నిప్రైవేట్ కాలేజీలు ఇంటర్మీడియేట్‌కు రెండేళ్లకు పదిలక్షల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంజినీరింగ్ విద్యపరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఇప్పటికే లక్షలాది మంది ఇంజినీర్లు ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఎన్నో కాలేజీలు విద్యార్థులు లేక మూతపడ్డాయి. ప్రధానంగా అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అక్కడి తలుపులు కూడా మూసుకుపోయినట్లే చెప్పొచ్చు. ఎంతోమంది అమెరికా నుండి తిరుగు ప్రయాణం పట్టారు. అక్కడి పరిస్థితులు ఏమాత్రం బాగాలేకపోవడంతో అటు చదువు కొనసాగించలేక, చిన్నాచితక ఉద్యోగాలు చేసుకునే అవకాశాలు కనుమరుగు కావడంతో వెనుతిరగక తప్పడం లేదు. ఇక మెడికల్ విద్య అనేది అందని ద్రాక్షపండుగా తయారైంది. లక్ష్మీప్రసన్నులకు మాత్రమే లభ్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. మెడికల్ సీటు కోటి రూపాయల వరకు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇక మెడికల్‌లో పిజి సీటు రెండు నుంచి నాలుగు కోట్లకుపైగా పలుకుతున్నాయి. అంతా బహిరంగమే. దీని గురించి పాలకులకు తెలియంది ఏమీ లేదు. చదివిన, చదువుకుంటున్న వారిని ఎవరిని అడిగినా కథలుకథలుగా చెప్పుకుంటారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థలను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా చట్టాలకు పదునుపెట్టాలి. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదం మోపాలి.

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

నువ్వీ కార్యం సాధించలేవు అని అందరూ అన్న పనిని నిర్వహించడమే మనిషి జీవితంలో గొప్ప ఆనందం.



వార్డ్ బగెహాట్

# ప్రజావాక్కు



### ఉపాధ్యాయులను బాధ్యులు చేయడం తగదు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదవతరగతి పరీక్షల మూల్యాంకనంపొరపాట్లు చేసినందున అన్నమయ్య జిల్లాలో ఇద్దరు టీచర్లును, నెల్లూరు జిల్లాలో ఇద్దరు టీచర్లును విద్యా శాఖ అధికారులు సస్పెండ్ చేసినట్లుతెలుస్తోంది. పదవ తరగతి పరీక్షలు మూల్యాంకనంలో జరిగిన తప్పులను సరిచేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్న క్రమంలో ఉపాధ్యాయులను బాధ్యులు చేసింది. వాస్తవానికి స్పాట్ వాల్యుయేషన్ నిబంధనలు పాటిస్తూ ఒకరోజులో అసిస్టెంట్ ఎగ్జామినర్ ఎన్నిపేపర్స్ ఒత్తిడిలేకుండా దిద్దగలడో పరిగణలోకి తీసుకోవాలి. కానీ ప్రభుత్వం పదవతరగతి ఫలితాలను శరవేగంగా విడుదలచేసేందుకు పరీక్షల మూల్యాంకన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై విపరీతమైన ఒత్తిడి పెట్టడం జరుగుతోంది. నిబంధనల మేర మూల్యాంకనం జరపాలని, ఉపాధ్యాయులపై ఒత్తిడిలేని మూల్యాంకనం ప్రతీ సంవత్సరం జరగాలని డిమాండ్ చేస్తున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### 'కోటా'లోనే ఎందుకు విద్యార్థుల ఆత్మహత్యలు?

ప్రవేశపరీక్షల శిక్షణకు కేంద్రంగా ఉన్న రాజస్థాన్ రాష్ట్రంలోని 'కోటా' నగరంలో విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళనకర రీతిలో పెరిగిపోతుండటం పై సుప్రీంకోర్టు ఈ మధ్యనే తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. 2023 సంవత్సరంలో నగరంలో 26 మంది విద్యార్థులు ఆత్మహత్యలు, 2025లో ఇప్పటికే 14 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఈ భయంకర సంఖ్య జాతీయస్థాయిలో ఆందోళన రేకెత్తిస్తోంది. తక్షణమే కోటాలో ఆత్మహత్యలను నిరోధించడానికి వ్యవస్థాగత విద్యాసంస్కరణలు చేపట్టాలి. అలాగే ఆ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు తక్షణ పటిష్ట చర్యలు చేపట్టి బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### గురుకులాలలో ఇంటర్మీడియేట్ కోర్సులు

వచ్చే విద్యా సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీమైనారిటీ గురుకులాలలో తప్పనిసరిగా ఇంటర్మీడియట్ స్థాయిలో అన్ని కోర్సులు ఎంపీసీ, బైపిసి, హెచ్ఈసి, సిజిసి, ఎంఇసి అన్నికోర్సులను ప్రవేశపెట్టాలి. హిస్టరీ, సివిక్స్, కామర్స్ వంటి కోర్సులను కూడా తప్పనిసరిగా ప్రారంభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### పోలికలు మంచిది కాదు

ఇందిరాగాంధీ, నరేంద్ర మోడీల మధ్య ఎవరు గొప్ప అనే సంవాదం ఈ మధ్యతరచుగా పేపర్లలో వ్యాసాలు, సభలలో ఉపన్యాసాలు దర్శన మిస్తున్నాయి. గతంలో జరిగిన ఐదు యుద్ధాల్లోనూ పాకిస్థాన్ భారత్‌చేతిలో చిత్తుగా ఓడిపోయింది. అప్పటి ప్రధానులైన జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, వాజ్ పేయి, ఇప్పటి నరేంద్రమోడి ఆచి తూచి వ్యవహరించి భారత్‌కు విజయబాటలు వేసారు. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాప్రభుత్వమని దేశ విదేశీ నాయకులు కీర్తిస్తున్నారు. పాకిస్థాన్‌మీద చేసిన సర్జికల్‌స్ట్రైక్, ఆపరేషన్ సిందూర్‌ల పర్యవసానంతో మోడీప్రతిష్ట ప్రపంచంలో పైస్థాయికి చేర్చింది. ఇద్దరిమధ్య పోలికలు తీసుకురావడం మంచిది కాదు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### పరిస్థితిని చక్కదిద్దాలి

హైడ్రా కొన్ని దూకుడుగా చేసినా కొన్ని కొన్ని సందర్భాలలో కొంచెం ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యంగా చెరువులను ఆశాంతము ఆక్రమణ నిర్మితాలైన కళాశాలల విషయంలో ఎకనామిక్ ఇయర్స్ దృష్టిలో పెట్టుకొని సమయము ఇవ్వడము అభినందించవలిసిన విషయమే. అలాగేప్రభుత్వం ఫుటపత్‌లపై ఇష్టారాజ్యంగా షాపులు పెట్టి పాదచారులకు ఎంత ఇబ్బందికరమో, కార్లలో నిత్యంతిరిగే అధికారులకు తెలియదు. ట్రాఫిక్ పోలీసులు పాపం వింత చూసే మనుషుల్లాగే ఉంటున్నారు. లోకల్ ఇన్ఫ్లుయెన్స్‌కీ బై చెప్పి ఈ పరిస్థితిని చక్కదిద్దకపోతే ప్రమాదాలు తప్పవు.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### విద్యుత్ ఛార్జీల వివరాలు

మన రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల బిల్లులో ప్రధానంగా వినియోగం అయిన యూనిట్లు ప్రకారం వినియోగ ఛార్జీ ఉంటుంది. దానిపై కస్టమర్ ఛార్జీ, పన్ను, సర్ఛార్జీ, వగైరా ఉండొచ్చు. ఇది కాక కోడ్‌లో ఉంటూ అదనంగా ఏమి ఊహించలేని ఛార్జీలు కలిపి బిల్లు చాలాఎక్కువగా ఉంటున్నది. కంప్యూటర్‌లో వివరం రానప్పుడు, దానిసూచీ బిల్లు వెనుక నోట్‌లో ఉంటే తెలుస్తుంది. కార్యాలయంలో అవి గతం వినియోగంపై ఛార్జీలు అని చెప్తున్నారు. కొన్ని బిల్లులు మెషిన్‌లోబిల్లు రాలేదని కన్స్యూమర్ ఎప్ ద్వారా చూసి కట్టమని చెప్తున్నారు. కనీసం యూనిట్ల సంఖ్య అయిన తెలియనప్పుడు అమోంట్‌నీ ఎవరూ ఊహించలేరు. మరి బిల్లు సకాలంలో చెల్లించే ముందే నివృత్తి కావాలి.

-బొల్లోజు మేఘానధ్, విశాఖపట్నం

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఎంతకాలం ఈ వాచావాత్సల్యం?

**కనీస మద్దతు ధర ఏప్రాతిపదికపై నిర్ణయిస్తారో రైతులు పెడుతున్న ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థంకాని నిగూఢరహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధర నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లో భానుప్రతాప్‌సింగ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పూర్వపరాల్లోకి వెళ్లితే 1967లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా' కమిటీ సిఫారసు మేరకు వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా డాక్టర్ 'సేన్' కమిటీ సూచనల మేరకు వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. మద్దతు ధర నిర్ణయించడంలో కీలకపాత్ర వహించేది ఈ కమిషనే.**

దామెర్ల సాయిబాబ

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడప దాటలేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతున్నాయి. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవన విధానంలో ఆశించిన మార్పులు రావడం లేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకుంటున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. 'నీ చేతన్ నా చేతన్ వరమడిగిన కుంతి చేత వాసవి చేతన్... అరయంగ కర్ణుడీల్గె ఆరువ్వురి చేతన్ అన్నట్లు రైతుల ఈ దుస్థితికి ఎంతో మంది మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతి చేస్తున్న విన్యాసాలు కూడా కారణాలవుతున్నాయి. ప్రకృతి ఎందుకోఏమోకానీ రైతులపట్ల పగబట్టి పంతం పూని, దెబ్బ మీద దెబ్బ కొడుతున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో అన్నదాతలు అల్లాడిపోతున్నారు. ఈసారి ఖరీఫ్ సీజన్‌పై అకాల వర్షాలు, వడగండ్ల వానలు విరుచుకుపడ్డాయి. పండించిన పంటలు అమ్ముకోవడంలో రైతులు పడిన, పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలో పాలకులు తీసుకుంటున్న జాగ్రత్తలు, ఇస్తున్న ఆదేశాలు కిందిస్థాయిలో అమలు జరగడం లేదనే చెప్పొచ్చు. రైతులకు చేయూతనిచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం క్వింటాలుకు ఐదువందల రూపాయలు బోనస్ ప్రకటించింది. మార్కెట్లో ఈసారి రెండువేలకు మించి ధర లేకపోవడంతో రైతుల్లో అధికశాతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తమ ధాన్యాన్ని తీసుకువస్తున్నారు. కేంద్రప్రభుత్వం ప్రకటించిన రూ. 2,300తోపాటు ఐదు వందల బోనస్‌తో క్వింటాలుకు రూ.2,800 వస్తుండడంతో రైతులకు కొంత ఊరట లభిస్తున్నది. అయితే ధాన్యం కొనుగోలు దగ్గర రైతులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. గత రెండు నెలల నుంచి కురుస్తున్న అకాల వర్షాలు వారికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చిన తర్వాత కూడా కళ్లముందే నీటిపాలవుతుంటే నిస్సహాయంగా చూస్తున్న అన్నదాతల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. కొన్ని కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం ఉండదు. ధాన్యపు రాశులకు రక్షణ ఉండదు. ఒకపక్క ప్రభుత్వం ఒక్క నిముషం కూడా ఆలస్యం చేయకుండా రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రకటనలు ఇస్తుంటే కిందిస్థాయిలో ఒక్కరోజు కాదు, రెండు రోజులు కాదు వారాల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. వర్షం వస్తే నానిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తమ ధాన్యాన్ని సత్వరం కొనుగోలు చేయాలంటూ రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. విక్రయించడంలోనే కాదు విత్తే దగ్గర నుంచి రైతులు పడుతున్న కష్టాలు అన్నీఇన్నీ కావు. మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు. ఎరువులు, గిట్టుబాటు ధర, అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలు, సరసమైన ధరలకు సకాలంలో అందించాలి. ప్రయత్నం చేస్తున్నట్లు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చెబుతూనే ఉన్నారు. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. ఈ యేడాది రెండు వారాలముందే నైరుతిరుతు

## ఒక్క మాట

పవనాలు దేశంలోకి ప్రవేశించాయి. తెలుగురాష్ట్రాలను తాకాయి. అటు ధాన్యాన్ని అమ్ముకోవడం ఒక సమస్య అయితే ఇప్పుడు విత్తనాలు, ఎరువులతో సాగుకు సమాయత్తం కావాల్సిన తరుణం. గత మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ముందస్తు వానలు రావడంతో అందుకు అనుగుణంగా రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని తక్షణం కొనుగోలు చేయాలని, అలాగే సాగుకు ముందస్తు ప్రణాళికతో అడుగులు వేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. అలాగే నకిలీ విక్రేతలపై కొరడాలు ఝుళిపించాలని, ఏ పరిస్థితుల్లోనూ నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా కాకూడదని ఆదేశాలు ఇచ్చారు. ఇప్పుడే కాదు గతంలో ఉన్న పాలకులు కూడా ఇలాగే ఎన్నో హెచ్చరికలు, ఆదేశాలు ఇచ్చారు. వందలాది క్వింటాళ్ల నకిలీ, నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు పట్టుబడ్డాయి. కొందరిని జైళ్లకు పంపించారు. అయినా ఇది ఆగడం లేదు. అంతేకాదు రెండేళ్ల క్రితం తెలంగాణ హైకోర్టు కూడా ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. విత్తనాల కోసం రైతులు ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడాల్సివస్తుందని, వారిపై ప్రభుత్వ నియంత్రణ లేదంటూ అందిన ఒక లేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా పరిగణనలోకి తీసుకుంది. దీనిపై అప్పటి ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యవసాయరంగ కార్యదర్శి, రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్‌తోపాటు మరి కొందరు ఉన్నతాధికారులకు నోటీసులు ఇచ్చింది. అప్పట్లో కొంత కలకలం రేపి చర్యలు చేపట్టారు. ఆ తర్వాత మామూలే. వాస్తవానికి నకిలీ, నాసిరకం విత్తనాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. తల తాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి మొత్తం పెట్టుబడి పెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకు వచ్చేసమయంలో అవి నాసిరకమో? నకిలీవని తేలితే రైతు కుప్పకూలిపోతున్నాడు. మళ్లీ పెట్టుబడికి డబ్బు తెచ్చే మార్గం లేక, మరో తోవలేక, ఆత్మాభిమానం చంపుకొని అప్పులవారి ముందు తలవంచుకోలేక అన్నదాతలు బలవర్మణాలకు గురవుతున్నారు. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు దేశంలో వేలాది మందిని నేల తల్లిని నమ్ముకున్న హాలికులు అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదో ఇప్పుడు ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత ప్రారంభం కాలేదు. మొన్న పొగాకు రైతులు, నిన్నపత్తి రైతులు, మిర్చి రైతులు పండ్లతోటల రైతులు ఇలా ఒక్కరేమిటి అన్ని రకాల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. విత్తన చట్టం అన్నదాతల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టివేయలేం. వాస్తవంగా ఆయా రాష్ట్రాల వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలు సేకరించి పరీక్షిస్తే తప్పవిత్తనాల అక్రమ వ్యాపారం బయటపడే అవకాశం లేదు. ఆ మేరకు ప్రయోగశాలలు లేకపోవడమో, అవినీతి చోటుచేసుకోవడంతో క్షేత్రస్థాయిలో పరిస్థితులు అదుపు తప్పిపోతున్నాయి. ఇక కేంద్రప్రభుత్వం మొన్న బుధవారం వరితోసహా పద్నాలుగు పంటలకు మద్దతు ధర ప్రకటించింది. ఇదిసాగులో పెరిగిన పెట్టుబడులకుఏమాత్రం అనుగుణంగా లేదని రైతులు పెదవి విరుస్తున్నారు. వరి పంటకు కేవలం అరవైతొమ్మిది రూపాయలు పెంచారు. మిగిలిన పంటల విషయంలో కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఈమద్దతు ధర ఏమాత్రం గిట్టుబాటు కావడంలేదు. కనీస మద్దతు ధర ఏప్రాతిపదికపై నిర్ణయిస్తారో రైతులు పెడుతున్న ఖర్చులు ఎలా అంచనా వేస్తారో ఎవరికీ అర్థం కాని నిగూఢరహస్యంగా మారిపోయింది. కనీస మద్దతు ధర నిర్ణయించడానికి ఎలాంటి స్థిరమైన గణిత నమూనా లేదని వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌కు 1998లో భానుప్రతాప్‌సింగ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పూర్వపరాల్లోకి వెళ్లితే 1967లో దేశంలో ఏర్పడిన ప్రత్యేక పరిస్థితుల ఆధారంగా 'ఝా'కమిటీ సిఫారసు మేరకు వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ తర్వాత కాలంలో వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా డాక్టర్ 'సేన్' కమిటీ సూచనల మేరకు వ్యవసాయోత్పత్తుల వ్యయాల ధరల కమిషన్‌ను ఏర్పాటుచేశారు. మద్దతు ధర నిర్ణయించడంలోకీలక పాత్ర వహించేది ఈ కమిషనే. ఏదిఏమైనా విధానాలు అమలులో ఉన్న లోపాలకారణంగా రైతులకు న్యాయమైన గిట్టుబాటు ధర లభించడం లేదనేది వాస్తవం. ఖర్చుపెరిగి, రాబడితగ్గి అన్నదాతలు అప్పులపాలైపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. నిజమైన భారతదేశం గ్రామాల్లో ఉన్నదని, గ్రామస్వరాజ్యం సాధించిన రోజే స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసినప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. ఇప్పుడు రైతులకు కావాల్సింది వాచావాత్సల్యం కాదు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు. వారికున్న ఏకైక ఉపాధి వారిపాలిట మృత్యువు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. •

# ఉద్యమకారుల త్యాగాలు గుర్తించాలి

ప్రొ. ననుమాస స్వామి

పోరాటమే శ్వాసగా సాధించిన తెలంగాణ నిత్య ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తుంది. విద్యార్థుల బలిదానాల వల్ల, ఉద్యమకారుల త్యాగాల వల్ల ఏర్పడిందే తెలంగాణ రాష్ట్రం. 60 ఏళ్లుగా కంటున్న తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర కల 2014లో నెరవేరింది. 2025 జూన్ 2 నాడు యావత్ తెలంగాణ ప్రజలు రాష్ట్రావతరణ పండుగ జరుపు కొనే శుభ సమయమిది. ఇప్పటికీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఇంకా నెరవేరకుండానే మిగిలి ఉన్నాయి. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు భారతీయులందరూ సంతోష పడ్డట్టుగానే తెలంగాణ ప్రజలు మా రాజ్యం మాకు వచ్చిందని సంతోష పడ్డారు. రాజకీయ పార్టీల పాలన ఎలా ఉన్నప్పటికీ దేశభక్తి ప్రధానంగా సాగినవిధంగానే స్వరాష్ట్రంలోనూ ప్రజలు సాగుతూ వచ్చారు. చూస్తుండగానే దశాబ్ద కాలం గడిచి పోయింది. తొలుత ఒక పార్టీ, మలిత ఒక పార్టీలకు తప్ప తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అమరుల త్యాగాలకు సరియైన న్యాయం జరగలేదు. ఉద్యమకారుల పెన్షన్లు, స్థలాలహామీలు అటకెక్కాయి. తెలంగాణ అమరుల త్యాగాల స్ఫూర్తి, చరిత్రకు అద్దం పట్టే స్మారక భవనం నిరుపయోగంగా ఉంది. 'నానాటికి తీసికట్టు నాగంబొట్టు' నానుడిని జ్ఞాపకం తెప్పిస్తున్నాయి. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుమీద ఇచ్చిన భగవద్గీత లాంటి ఎన్నికల ప్రణాళికలో, తెలంగాణ ఏర్పడాలని సమైక్య రాష్ట్రంలో తొలి, మలి దశ ఉద్యమంలో పోరాడిన యోధుల త్యాగాలను గుర్తించి వారికి గౌరవ వేతనం ఇస్తామని, ఇంటి స్థలం 250 గజాల ఇస్తామని స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ప్రాణాలకు తెగించి పోరాడిన తొలిమలి తెలంగాణ ఉద్యమకారుల అనంత త్యాగాలపై పాలకులు చూపుతున్న వివక్షతను మండలిలో, అసెంబ్లీలోనూ ప్రజా ప్రతినిధులు కొందరు లేవనెత్తారు. పాలకులు ఇప్పటికైనా ఉద్యమకారుల త్యాగాలను గుర్తించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే 1969 ఉద్యమకారుల నాయకుడొకరు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని 2015లో కల్సి జైలుపాలైన ఉద్యమకారులకు పెన్షన్లను ఇవ్వాలని కోరారు. ఆయన భూరి మనస్సుతో నూతన తెలంగాణ రెండో అవతరణ(2016) దినోత్సవ వేడుకల్లో 100మంది ఉద్యమకారులకు పెన్షన్ అమలుకు ఒక జాబితా తయారుచేసి ప్రకటించబోయారు. నకిలీ ఉద్యమకారులు ఆ పెన్షన్ జాబితాను వేడుకల సభలోనేతీవ్రంగా అడ్డుకొన్నారు. అంతేగాదు సభ రసాభాసమవుతుందని ముఖ్యమంత్రి ముందే గ్రహించి రాష్ట్రగవర్నర్ మాట్లాడ్డం ఆపగానే తాను ప్రసం గించకుండానే ఆ వేదిక దిగిపోయిన దుర్గతి పట్టింది. అంతే ఆనాటి నుండి ఏ ముఖ్యమంత్రి వచ్చినా ఉద్యమకారుల పెన్షన్ల ఊసేఎత్తలేదు. ఉద్యమకారుల త్యాగాలవల్లే రాష్ట్రం ఏర్పడిందని పెన్షన్లు వారి హక్కు అంటూ అదివారికి గౌరవ వేతనమని కోర్టుచెప్పిన విషయం విస్మరించొద్దు. సెంట్రల్ జైలులో శిక్ష అనుభవించిన 278 మంది ఉద్యమకారులు ఇటీవల తెలంగాణ హైకోర్టు నుండి పెన్షన్ అర్హత సంపాదించారు. వారి పెన్షన్ల కోసం ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్య మంత్రికి లేఖలురాశారు. ముఖ్యమంత్రి కార్యాలయ సెక్రెటరీ ఆదేశాలతో ప్రిన్స్‌ఫల్ సెక్రటరీరెవిన్యూ శాఖ వారు పెన్షన్ పాలసీ రూపొందించేందుకు అనుమతి ఇవ్వాలిందిగా రెవిన్యూ మంత్రికి రాశారు. ముఖ్యమంత్రి గుర్తింపు పొందిన తొలి ఉద్యమకారులకు 2025 జూన్ 2 నాడు తెలంగాణ 11వ అవతరణోత్సవాన్ని పురస్కరించుకొని పెన్షన్లని ప్రకటిస్తే ప్రతిష్టాత్మకంగా ఉంటుంది. •

# పొగాకు ఉత్పత్తులను నిషేధించలేమా?

డి. మోహన రావు

రెండువేల ఇరవైఐదులో మనం నిలబడి ఉన్న ఈ తరుణంలో, మన సమాజం ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకరమైన, నిశ్శబ్ద హంతకులలో పొగాకు వినియోగం ఒకటి. పొగాకు కోరల్లో చిక్కుకుని వేలాదిమంది మరణిస్తున్నారు. ఆకర్షణీయమైన ప్యాకింగ్లతో, రకరకాల రుచులతో యువతను పొగాకు ఉత్పత్తులకు ఆకర్షించేటట్లు పరిశ్రమలు చేస్తున్నాయి. పొగాకు, నికోటిన్ ఉత్పత్తులపై పరిశ్రమ వ్యూహాలను, మత్తెక్కించే మాయమాటలతో చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే, పొగాకు పరిశ్రమ మన భవిష్యత్తును, ముఖ్యంగా యువతను, ఎలా తమ వ్యూహాలతో వలలో వేసుకుంటుందో తెలియజేయాలి. రుచికరమైన ఫ్లేవర్లు, ఆకర్షణీయమైన డిజైన్లతో పిల్లలను, యువతను ఎలా ఆకర్షిస్తున్నారో మనం తెలుసుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ టొబాకో ట్రెండ్స్ రిపోర్ట్ 2000-2030 (2024) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ 125 కోట్ల మందికి పైగా పొగాకును వినియోగిస్తున్నారు. ఇది ప్రతి ఐదుగురిలో ఒకరు పొగాకును వాడుతున్నారని స్పష్టం చేస్తోంది. 2000లో వయోజన జనాభాలో మూడింట ఒక వంతు పొగాకు వాడుతుండగా, 2022 నాటికి ఈ సంఖ్య ఐదింట ఒక వంతుకు తగ్గింది. తక్కువ, మధ్య ఆదాయ దేశాలలో పొగాకు వినియోగం వేగంగా తగ్గుతున్నప్పటికీ, ఆగ్నేయాసియా ప్రాంతంలో అత్యధికంగా 26.5శాతం పొగాకు వినియోగదారులున్నారు. ఆ తర్వాత యూరోపియన్ ప్రాంతం (25.3శాతం)తో, 2030 నాటికి యూరోపియన్ ప్రాంతంలోనే అత్యధిక రేట్లు ఉంటాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ అంచనా. 2025 నాటికి పొగాకు వినియోగంలో 30శాతం తగ్గింపు అనే ప్రపంచలక్ష్యాన్ని మనం చేరుకోలేదని, కేవలం 25శాతం తగ్గుదల మాత్రమే ఉంటుందని అంచనా. మరీ ఆందోళనకరమైన విషయమేమిటంటే యువతను ఎలావలలో వేసుకుంటున్నారు అనే పరిశోధన చేసింది. దీని ప్రకారం 3.9కోట్ల మంది 13నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సున్న పిల్లలు పొగాకును ఉపయోగిస్తున్నారు. ఇది పరిశ్రమ ఆకర్షణీయమైన వ్యూహాలకు నిదర్శనం. 2025 నాటికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తాజా అంచనాలు హెచ్చరిస్తున్నాయి, ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని పొగాకు పరిశ్రమ అనుసరిస్తున్న మార్కెటింగ్ వ్యూహాల వల ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 80 లక్షల మంది పొగాకు కారణంగా మరణిస్తున్నారు. ఇందులో 70 లక్షల మందికి పైగా ప్రత్యక్ష పొగాకు వాడకం వల్ల, సుమారు 13 లక్షల మంది సెకండ్‌హ్యాండ్ పొగాకుకు గురికావడం వల్ల మరణిస్తున్నారు. ఈ మరణాలలో 80 శాతం అల్ప, మధ్య ఆదాయ దేశాలలోనే సంభవిస్తున్నాయి. ఇది పేదరికం ఆరోగ్య అసమానతలకు అద్దం పడుతోంది. పొగత్రాగే వారికి దగ్గరగా ఉండేవారు పీల్చే




'సెకండ్ హ్యాండ్ పొగ' కూడా అంతే ప్రమాదకరం. దీని వలన ఏటా ప్రపంచవ్యాప్తంగా 13లక్షల మంది మరణిస్తున్నారు. ఈ సెకండ్‌హ్యాండ్ పొగాకుకు గురై ఏడాదికి అరవై ఐదు వేలమంది పిల్లలు మరణిస్తున్నారు, ఇది మన నిర్లక్ష్యానికి నిదర్శనం. నివేదికల ప్రకారం, 2025 నాటికి ఈ సంఖ్యలు పెద్దగా తగ్గలేదు, ఎందుకంటే బహిరంగ ప్రదేశాలలో పొగత్రాగడం ఇంకా కొనసాగుతోంది. అమాయ కులను విషపు కోరల్లోకి లాగుతోంది. దురదృష్టవశాత్తు, పొగాకు ఉత్పత్తి, వినియోగంలో ప్రపంచంలో మనదేశం రెండవ స్థానంలో ఉంది. దేశంలో సిగరెట్, బీడీ, చుట్ట, హుక్కాల రూపంలో పీల్చడం ద్వారా, అలాగే ఖైనీ, గుట్కా వంటి నమిలే పొగాకు రూపంలో వినియోగిస్తున్నారు. భారత ప్రభుత్వ నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ 2024 సర్వే ప్రకారం, 10నుండి 14 సంవత్సరాల వయస్సుగల పిల్లలు రెండు కోట్ల మందికి పైగా పొగాకు వ్యసనానికి గురవుతున్నారు. ప్రతిరోజూ దాదాపు 5500 మంది కొత్తగా ఈ వ్యసనంలోకి అడుగుపెడుతున్నారు. ప్రతి ఏటా సుమారు 13.5 లక్షల మంది మరణాలకు పొగాకు కారణమవుతుంది. భారతదేశ జి.ఎ.టి.ఎస్. (గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే) ఇండియా 2 (2016-17) ప్రకారం, 15 సంవత్సరాలు పైబడిన పెద్దలలో మొత్తం పొగాకు వినియోగం 28.6శాతం (2009-10 లో 34.6శాతం నుండి తగ్గుదల)పురుషులలో ఇది 42.4శాతం కాగా, మహిళలలో 14.2శాతం. ధూమపానం వలన పది లక్షల మంది, నమలడం, పీల్చడంవంటి ఇతర మార్గాల ద్వారా 3.5 లక్షల మంది ప్రజలు చనిపోతున్నారు. గ్లోబల్ యూత్ టోబాకో సర్వే 2024 ప్రకారం, సిగరెట్ తాగే అలవాటు ప్రారంభమయ్యే సగటు వయస్సు 11.5 సంవత్సరాలు కాగా, బీడీకి 10.5 సంవత్సరాలు, పొగరాని పొగాకు వినియోగంలో 9.9 సంవత్సరాలుగా ఉంది. ఈగణాంకాలు పరిశ్రమ వ్యూహాలు ఎంతగా పని చేస్తున్నాయో, మన భవిష్యత్తును ఎలా ప్రశ్నార్థకం చేస్తున్నాయో స్పష్టం చేస్తున్నాయి. దేశంలో 15 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న జనాభాలో 28.6శాతం మంది పొగాకును ఉపయోగిస్తున్నారు. పొగాకు వినియోగం పల్లెలలో కంటే పట్టణాలలో ఎక్కువగా ఉంది. ఇళ్లల్లో 48.8శాతం, పనిచేసే ప్రదేశంలో 26.2శాతం, రెస్టారెంట్లలో 7.4శాతం, బస్సులు, రైళ్లలో 13.3శాతం మంది సెకండ్ హ్యాండ్ పొగాకుకు గురవుతున్నారు. ఈ పరిస్థితి మారాలి. ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలి పీల్చేహక్కు ఉంది. పొగాకు వాడకం ద్వారా ఒక వ్యకి ఆయుః ప్రమాణం 15 సంవత్సరాలు తగ్గిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా సంభవించే క్యాన్సర్ మరణాలలో 25శాతం పొగాకు వాడకం వల్ల సంభవిస్తున్నాయి. క్యాన్సర్, క్షయ, ఆస్తమా, సిఒపిడి వంటి శ్వాసకోశ వ్యాధులతో పాటు గుండెవ్యాధులు, బ్రెయిన్ స్ట్రోక్‌తో సహా మధు మేహం, బి.పి వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధులకు పొగాకు వాడకం ప్రధాన కారకం. దీనిలో ఉండే నికోటిన్ అనారోగ్యం కలిగిస్తుంది. పొగాకు నమలడం వల్ల చిగుళ్లు, దంత సమస్యలు, నోటి నుండి జీర్ణాశయం వరకూ ఉండే అవయవాల క్యాన్సర్లు, ల్యుకోప్లాకియా లాంటి వ్యాధులు వస్తాయి. పొగాకు వినియోగం ప్రపంచ ఆర్థికవ్యవస్థపై గణనీయమైన భారాన్ని మోపుతుంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చులు ఉత్పాదకత కోల్పో వడం వల్ల ఏటా సుమారు 1.4 ట్రిలియన్ల నష్టం అంచనా వేయబడింది. •

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దామచర్ల

**ఒంగోలు, ప్రభాతవార్త**

తిరుమలలో శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, కుందుల నారాయణరెడ్డిలు శుక్రవారం దర్శించుకున్నారు. వీరితో పాటు దామచర్ల కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు స్వామి వారిని దర్శించుకున్నారు.



ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

### పొగాకు వ్యాపారులపై

# ప్రభుత్వం నియంత్రణ ఏదీ..?



- ధర పడిపోయి జీవితాలు కూలిపోయి కరువు రైతుపై పొగాకు బోర్డు
- గత ఐదేళ్లలో లాభాలు పంటగా అమ్మకాలు
- ప్రస్తుతం ధర తగ్గడంతో ఆందోళన
- రైతులవద్ద భారీగా లోగ్రేడ్ పొగాకు నిల్వలు

**ఒంగోలు, ప్రభాతవార్త**

పొగాకు వేలం కేంద్రాల్లో ఈ ఏడాది ఆరంభ ధరలు చూసి రైతు సంబర పడ్డాడు. గత ఏడాది లాగే ఈ సారి కూడా లాభాలు మూటకట్టుకోవచ్చని ఆశ పడ్డారు. అయితే తాజా పరిస్థితులు రైతులను బెంబేలెత్తిస్తున్నాయి. నాలుగేళ్ల లాభాలు చూసిన రైతు నేడు నష్టాల ఊబిలో కూరుకుపోయే దుస్థితి నెలకొంది. ప్రకాశం రీజియన్ పరిధిలోని 11వేలం కేంద్రాల్లో సుమారు 30వేల మంది రైతులు పొగాకు సాగు చేస్తున్నారు. పొగాకు బోర్డు ఈ ఏడాది 68వేల 500 హెక్టార్ల సాగుకు అనుమతి ఇవ్వగా పరిమితికి మించి 88వేల హెక్టార్లలో రైతులు పొగాకు సాగు చేశారు. పొగాకు బోర్డు అనుమతించిన పంట ఉత్పత్తి పరిమాణం సుమారు 10527 మిలియన్ కిలోలు ఉండగా పంట ఉత్పత్తి అంచనా సుమారు 162



మిలియన్ కిలోలుగా నిర్ణయించారు. ప్రకాశం రీజియన్ పరిధిలో మార్చి 10వ తేదీ పొగాకు కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. తొలి రోజు కిలో అత్యధికంగా రూ.280, అతి స్వల్పంగా రూ.278 పలికింది. రానున్న రోజుల్లో మంచి ధర పలికి ఈ సారి ఖర్చులు పెరిగిన గట్టెక్కవచ్చని భావించారు. కొనుగోలు ఊపందుకుంటున్న తరుణంలో పరిస్థితి తలకిందులైంది. ధరలు తగ్గిపోవడం, వేలం కేంద్రాలకు వస్తున్న పొగాకు బ్యారన్‌లు 40శాతం వెనక్కి పంపడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. దళారులు, బయర్లు కుమ్మక్కయ్యారు. నాణ్యత పేరుతో దొంగాట మొదలు పెట్టారు. పొగాకు వేలం కేంద్రాలకు వచ్చిన వాటిలో 10శాతం బేళ్ళకు మాత్రమే అత్యధిక రేటు రూ.280 చెల్లిస్తూ మిగతా వాటిని వారికి ఇష్టం వచ్చిన రేటుకు తీసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా బోర్డు అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో తెచ్చిన సరుకును వెనక్కి తీసుకెళ్ళలేక కొంత మంది రైతులు వచ్చిన రేటుకే తెగనమ్ముకుంటున్నారు. మరి కొంత మంది ఆర్థిక భారమైన కోల్డ్ స్టోరేజ్‌లకు తరలిస్తున్నారు. పొగాకు అంతర్జాతీయ వాణిజ్య పంటగా ఉంది. ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల్లోనే పొగాకు పండుతుంది. మన రాష్ట్రంలో ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాల్లోనే ఎక్కువ సాగవుతుంది. పొగాకు రైతులకు మాత్రం గిట్టుబాటు ధర లేక ఏటా మంత్రులు, ఎమ్మెల్యేలు, రైతు సంఘాల నేతలకు పని పెడుతున్నారు. వేలం కేంద్రాల చుట్టు తిరగడం తంతుగా మారింది. దీని అంతటికి కారణం వ్యాపారుల గుత్తాధిపత్యమే అందుకు కీలక పాత్ర పోషించే ఐటీసీదే. వాస్తవానికి ఐటీసీపై కేంద్రం గాని, రాష్ట్రం గాని నియంత్రణ చేసే పరిస్థితులు ఉందా లేదా అంటే లేదని చెప్పాలి. అందుకే వారు చేతులెత్తేశారు. ప్రతి ఏడాది పొగాకు రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారవుతుంది. రైతులు రోడ్లు ఎక్కినప్పుడే అధికారులు గాని, ప్రజాప్రతినిధులు గాని స్పందిస్తున్నారు. ఈ నెల 28వ తేదీన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పొగాకు రైతులకు మద్దతుగా పొదిలి వేలం కేంద్రాన్ని సందర్శించి నిరసన కార్యక్రమం చేపట్టాల్సి ఉండగా.. వర్షాల కారణంగా ఆయన పర్యటన రద్దైంది. వ్యాపారులు సిండికేట్‌గా మారి సీలింగ్ ధరలు అమలు చేస్తుంటారు. రైతులు నెలలు తరబడి ఆందోళన చేసిన పట్టించుకునే నాధుడే లేడు. వేలం చివరి వరకు ఏదో రకంగా మాటలతోనే కాలయాపన చేస్తున్నారు. నెల రోజుల క్రితమే మంత్రులు వేలం కేంద్రాన్ని సందర్శించారు. ఎటువంటి రైతులకు ఎటువంటి నష్టాలు కలుగచేయమని వారికి గిట్టుబాటు కల్పించే బాధ్యత మాదని భరోసా ఇచ్చారు. అయితే ఇంత వరకు మంత్రులు ఇచ్చిన భరోసా అమలు కావడం లేదు. పొగాకు రైతులు నష్టపోయే మరియొక సమస్య అమ్మకాలు సకాలంలో జరిగి డబ్బు చేతికి వస్తే పెట్టుబడులకు చేసిన అప్పులు తీర్చుకుంటే వడ్డీలు అయిన మిగులుతాయి. మూడు నెలలు పంట కాలం అయితే ఆరు ఏడు నెలల పాటు అమ్మకాలు జరుగుతున్నాయి. దీంతో పెట్టుబడులకు వడ్డీలు పెరిగిపోవడంతో పాటు దీర్ఘకాలంగా నిల్వ ఉండటంతో పొగాకు నాణ్యత, బరువు తగ్గిపోతున్నాయి. సేద్యాలు చేసేందుకు పచ్చాకు ముఠాలకు క్యూరింగ్ కర్రకు కూలీలకు అప్పులు చేస్తారు. ఈ ఏడాది ఎప్పటికి పూర్తవుదుందో కూడా చెప్పలేని పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. ఈ ఏడాది వాతావరణం అనుకూలించకపోవడం, లేత ప్లాంటేషన్‌ల కారణంగా లో గ్రేడ్ ఉత్పత్తి ఎక్కువగా జరిగింది. సుమారు 60శాతం మేర సగటున లోగ్రేడ్ ఉంటుందని అంచనా వేస్తున్నారు. సగటున లోగ్రేడ్‌కు రూ.230 ఉంటేనే రైతులు గట్టున పడే అవకాశం ఉంది. లేదంటే అప్పులు మిగిలిపోయే ప్రమాదం ఉంది. గ్రేడ్ పొగాకు ధరలించేందుకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతో అధిక శాతంలో ఉన్న గ్రేడ్ మార్కెట్ తలుచుకుంటేనే గుబులుపుడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొగాకు ధరలపై రాజకీయ క్రీనీడ కొనసాగుతుంది. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారు. తమ ప్రభుత్వ హయాంలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించామని, వైసీపీ ముఖ్య నేతలు చెప్తుండగా తమ హయాంలోనే పొగాకు రైతులకు గిట్టు బాటు ధర కల్పిస్తున్నామని అధికార పక్ష నేతలు వెల్లడిస్తున్నారు. కాగా పొగాకు రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో బ్యారన్‌కు రూ.4లక్షల వరకు నష్టం వస్తుంది. దీంతో రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పొగాకు రైతుకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.







## ఎస్‌టిసిచే పొగాకు కొనుగోలు చేయించాలి

### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**ఒంగోలు టౌన్, మే 30, ప్రభాతవార్త**



పొగాకు రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్‌టిసికి రూ.300 కోట్లు కేటాయించి కొనుగోలు చేయించా లని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎపి రైతు సంఘం ప్రతినిధి బృందంతో త్రోవగుంట వేలం కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ–ఐటిసి కంపెనీ రైతు లకు సరైన ధర కల్పించకుండా నియంత్రిస్తున్నట్లు వుందని, పొగాకు ధర పతనం అవుతున్నా ఐటిసి షేర్ల ధర పెరగడంలో ఆంతర్యం ఏమిటన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి, ముఖ్య మంత్రి హామీలు నెరవేరని స్థితిలో విదేశీ ఆర్డర్లు, లో గ్రేడ్ కొనే వీలు అని అధికారి చెప్పడం కంటి తుడుపు చర్య అన్నారు. రైతులు పోరాడి సాధించుకున్న పొగాకు బోర్డును లేకుండా చేయాలని కంపెనీలు కుట్ర చేస్తున్నాయన్నారు. పొగాకు రైతులను గట్టెక్కించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, ట్రేడర్స్‌తో చర్చిండంతో పాటు ఎస్‌టిసి ద్వారా 25 శాతం పొగాకు కొను గోలు చేయించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదరి ్శ ఎం.హరిబాబు, జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జయంతిబాబు, పమిడి వెంకట్రావు పాల్గొన్నారు.

## సమైక్యతా సదస్సు

**ఒంగోలు టౌన్, మే 30, ప్రభాతవార్త**

సిపిఎం ఆధ్వర్యంలో జూన్ 1న సాయంత్రం 5 గంటలకు సుందరయ్య భవనంలో సమైక్యతా సదస్సు జరుగును. మత సామరస్యం, దేశ సమగ్రత అంశాలపై మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తారు.

## తప్పుడు సంకేతాలు పంపడమా..?

**ఒంగోలు టౌన్, మే 30, ప్రభాతవార్త**

దేశ రక్షణ, అంతర్గత భద్రతపై ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకుంటుంటే కొన్ని పార్టీలు, కొన్ని సంఘాల వైఖరి ప్రజలకు తలనొప్పిగా మారింది. పహల్గామ్ దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ చేపడితే వక్రభాష్యాలు చెప్పడం విడ్డూరమే. ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు చెప్పినా వినకపోవడంతో బుద్ధి చెప్పాల్సి వచ్చింది. దీనిపైనా అనవసర చర్చలు పెట్టారు. ప్రజాభిప్రాయాలకు భిన్నంగా కొన్ని శక్తులు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. మద్యం మత్తులో పాస్టర్ రోడ్డు ప్రమాదానికి గురై మరణించాడని ఫోరెన్సిక్ నివేదిక ఉన్నా రగడ చేశారు. పోలీస్‌ను బెదిరిస్తే చితక్కొట్టుడు తట్టుకోలేక ధర్నాలు. ప్రతిదానికి కులం, మతం తీసుకొస్తే శాంతి, సామరస్యం సాధ్యమా అన్న ఆలోచన లేదు. వామపక్షాల స్టీరియో టైప్ ఎవరి కోసమో అనిపిస్ో్తంది. దేశ సమగ్రత విషయంలో వామపక్షాలు తీరు మార్చుకోకుంటే ప్రజలు నిలదీయడం ఖాయం. ప్రజాసంఘాలు మత రాజకీయాలకు స్వస్తి చెప్పకపోతే మూల్యం చెల్లించుకోవాల్సిందే.

## సాగర్ పుస్తకం కరదీపిక - ఎపి శాక్స్ డైరెక్టర్ ప్రశంస

**ఒంగోలు టౌన్, మే 30, ప్రభాతవార్త**



బాలల హక్కుల పరిరక్షణ గురించి సాగర్ వ్రాసిన పుస్తకం కరదీపిక అని ఎపి శాక్స్ డైరెక్టర్ నీలకంఠారెడ్డి ప్రశంసించారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన స్థానికంగా మీడియాతో మాట్లాడుతూ రెండు దశాబ్దాల తన అనుభవాన్ని "అనంత సాగర ప్రయాణం" పుస్తకంలో సాగర్ చక్కగా వివరించాడని, సా మ్రర్ట్ ఫోన్ లేని రోజుల్లో బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాల నిరోధం, వెట్టిచాకిరి నుండి బాలలకు విముక్తి అద్భుత విజయం అన్నారు. స్వచ్ఛంధ సంస్థల భాగస్వామ్యంతో సత్ఫలితాలు వస్తాయని సాగర్ నిరూపించాడని, అసమాన కృషితో జాతీయ స్థాయి అవార్డు సాధించి అందరిలో స్ఫూర్తి నింపాడన్నారు.

## సేవ్ ది యానిమల్

**ఒంగోలు టౌన్, మే 30, ప్రభాతవార్త**

బెంగుళూరు నుండి విజయవాడ వెళ్తున్న రైలులో నాలుగు కుక్క పిల్లలను వదిలేయడం రేణిగుంటలో గార్డ్ గమనించడం జరిగింది. ప్రయాణికులను విచారించినా స్పందన లేకపోవడంతో ఒంగోలు రైల్వే స్టేషన్‌లో రైల్వే పోలీస్‌లకు అప్పగించారు. ఆర్‌పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ స్థానికంగా సేవ్ ది యాని మల్ ఫౌండే షన్‌కు సమా చారం ఇవ్వడంతో ఛైర్మన్ దివ్య కుక ్క పిల్లలను స్వీకరించారు. ఈ సంద ర్భంగా దివ్య మీడియాతో మాటా ్లడుతూ అపాయంలో మూగజీవాలు కనిపిస్తే 7075799899 నం బర్‌కు ఫోన్ చేసిన స్పందించి సంరక్షణ బాధ్యత తీసుకుంటామన్నారు.



### ఘనంగా పూజ్యశ్రీ పుణ్య శ్లోక అహల్యా బాయ్

# హోల్కర్ 300 శతజయంతి వేడుకలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



పూజ్యశ్రీ పుణ్య శ్లోక అహల్యా బాయ్ హోల్కర్ 300 శతజయంతి (31.5.1725-31. 5.2025) ఉత్సవాలలో భాగంగా బిజెపి జాతీయ పార్టీ కేంద్ర నాయకత్వం ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా 10 రోజులు పాటు నిర్వహించనున్నారు. జిల్లాలో 20 ప్రదేశాల్లో ఒంగోలు అర్బన్, ఒంగోలు రూరల్, కొత్తపట్నం, నాగులుప్పలపాడు, ఎస్ఎన్‌పాడు, సింగరాయకొండ, జరుగుమల్లి, కొండేపి, పొదిలి, కనిగిరి మండలాలలో కన్వీనర్ జిల్లెళ్ళమూడి. రమాదేవి, కో కన్వీనర్ హానం ఆషారావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. 28వ తేది ఒంగోలు నగరంలో 1000 మందితో భారీర్యాలీ, అనంతరం



ఎకెవికె కాలేజీలో హాల్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వరి, జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు పివి శివ రెడ్డి, సావర్కర్, జిల్లా నాయకులు, విశ్వ హిందూ పరిషత్ నాయకులు సోమ సుబ్బారావు, వేమూరి పెరుమాళ్ళు తదితరులు పాల్గొన్నారు. తదుపరి మీటింగ్‌కు హాజరు అయిన 1000 మంది మహిళామణులకు కన్వీనర్ జిల్లెళ్ళమూడి. రమాదేవి, కో కన్వీనర్ హానం. ఆషారావు చీరలు, పసుపు కుంకుమలు పంపిణీచేశారు. ఈ ర్యాలీ బాపూజీ కాంప్లెక్స్ నుండి ఎకెవికె కాలేజీ వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న మహిళలు పాల్గొన్నారు.

## చిరుమామిళ్ల శ్రీనివాసరావుకు ఘనసత్కారం

**ఒంగోలు, ప్రభాతవార్త**



వైద్యఆరోగ్య శాఖలో సుమారు 35 ఏళ్ల పాటు వివిధ హోదాలలో పనిచేసి వేటపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంటుగా ఈ నెలాఖరుతో ఉద్యోగ విరమణ చేస్తున్న చిరుమామిళ్ల శ్రీనివాసరావును ఉద్యోగ సంఘాల నాయకులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది శుక్రవారం ఘనంగా సన్మానించారు. సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో అంకితభావంతో విధులు నిర్వహించి తోటి సిబ్బందికి శ్రీనివాసరావు ఆదర్శంగా నిలిచారని ఉద్యోగ సంఘాల నాయకులు ఏపీ ఎన్జీవో రాష్ట్ర మాజీ అధ్యక్షులు బండి శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కూచిపూడి శరత్, చీరాల తాలూకా అధ్యక్షులు సిహెచ్ శేషుబాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వై.స్వాతి కిరణ్, సాయి వైష్ణవి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని చిరుమామిళ్ల శ్రీనివాసరావుతో పనిచేసిన అనుభవాలను వారు పంచుకున్నారు.

## బడి బస్సుకు 33 పరీక్షలు

**ఒంగోలు, ప్రభాతవార్త**



బడి బస్సుల సామర్ధ్యం(కండీషన్) విషయంలో కేంద్రం కఠిన నిబందనలు తీసుకువచ్చింది. ఆ మేరకు రవాణా శాఖ అధికారులు పకడ్బందీ తనిఖీలు మొదలు పెట్టారు. 33 పరీక్షలు చేసి అన్ని సరిగ్గా ఉంటేనే దృవీకరణ పత్రం జారీ చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు వెయ్యి బస్సుల వరకు ఉన్నట్లు అంచనా. నిత్యం ఒక్కో బస్సులో 45 నుంచి 50మంది విద్యార్థులు తరలిస్తుంటారు. మరో పది రోజుల్లో పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఆ లోపు బడి బస్సులకు సామర్థ్యం పరీక్షలు పూర్తి చేయించుకుని పత్రాలు పొందాలని రవాణా శాఖ అధికారులు ఆదేశించారు. దీంతో పరీక్షా కేంద్రాల వద్ద బడి బస్సులు బారులు తీరుతున్నాయి. రవాణా శాఖ జారీ చేసే వాహన సామర్థ్యం(ఫిట్‌నెస్) సామర్థ్య పత్రాలు ఇక ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించారు. ఇందులో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒంగోలు సమీపంలోని కొణిజేడు రోడ్డులో ఉన్న ఆర్టీఓ కార్యాలయం వద్ద చీరాల, దర్శి కేంద్రాల్లో ఏర్పాటు చేశారు. శబ్ద కాలుష్యం, వాహన టైర్ల సామర్థ్యం, బ్రైకులు, వాహన బరువు, హెడ్‌లైట్, వేగనియంత్రణ, టైర్ లైటింగ్ ఇలా 33 పరీక్షలు చేస్తారు. రోజుకు 40 వాహనాలు తనిఖీ చేసి సామర్థ్య పత్రాలు అందజేస్తున్నారు. పరీక్షలన్నీ మోటారు వాహన తనిఖీ అధికారుల సమక్షంలో నిర్వహిస్తారు. వాహనానికి సంబంధించిన వివరాలన్ని కంప్యూటర్లో నమోదు చేస్తారు. అనంతరం వాహన సామర్థ్యం ఆధారంగా పత్రం ఇస్తారు. ఫిట్నెస్ పత్రం కోసం మే 1వ తేదీ నుంచి ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల బస్సులు రవాణా కార్యాలయానికి తరలి వస్తున్నాయి. ఒంగోలు జిల్లాలో మే 1నుంచి 20వ తేదీ వరకు సుమారు 600వాహనాలను పరీక్షించగా అందులో 50 బస్సులను వెనక్కి పంపించినట్లు సమాచారం. కండీషన్ లేకుండా ఉపేక్షించం, కొన్ని బస్సులు ఇంకా గ్యారేజ్ నుంచి బయటకు రావడం లేదు. పాఠశాలలు తెరిచే లోగా ప్రతి బస్సుకు ఫిట్నెస్ పత్రం పొందాల్సిందేనని రవాణా శాఖ అధికారులు అంటున్నారు. అత్యవసర ద్వారాలు ఉండాలి, అగ్నిమాపక యంత్రాలతో పాటు ప్రధమ చికిత్స కిట్ అందుబాటులో ఉండాలి. ముందు వెనుక లైట్లు, తలుపుల వద్ద లాకింగ్ సిస్టం, పిల్లలు ఎక్కి దిగేలా అనువైన ఫుట్‌బోర్డ్ ఉండాలి. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అద్దాలు పగలగొట్టి బయటకు వెళ్లేలా ఏర్పాట్లు చేసుకోవాలి. చిన్నారులు చేతుల బయట పెట్టకుండా ఉండేలా బస్సు అద్దాలకు ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేయాలి. ఫైర్ అలారంతో పాటు మంటలు ఆర్పేలా వాటర్ స్ప్రే పరికరాలు ఉండాలి. బస్సు టైర్లు, ఇంజన్ సామర్థ్యం పరికరాలన్ని బాగున్నాయా లేదా అని సరి చూసుకోవాల్సి ఉంది.

## ఒంగోలు టౌన్‌లో ఆకస్మిక తనిఖీలు చేసిన విద్యుత్ ఎస్ఇ

**ఒంగోలు, ప్రభాతవార్త**



జిల్లా విద్యుత్‌శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు ఒంగోలు టౌన్‌లో ఆకస్మిక తనిఖీలు ప్రజాభిప్రాయ సేకరణ చేసారు. ట్రాన్స్ఫార్మర్లు పనితీరు, ట్రాన్స్ఫార్మర్లు దగ్గర తెసుకోవాల్సిన భద్రత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అని తనిఖీలు చేశారు. తరువాత ట్రాన్స్ఫార్మర్లు దగ్గర బిగించిన మీటర్‌ను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పధకం పి.ఎం. సూర్యఘర్. ఈ పధకంను జిల్లా ప్రజల్లోకి మరింత విస్తురుతంగా తీసుకొనివెళ్ళాలనే లక్ష్యంతో ఈ పధకం అమలవుతున్న తీరుని ఈ పధకం ద్వారా పొందే లబ్దిని ప్రజలకు వివరించి తరువాత కమ్మపాలెంలోని కొంతమంది పి.ఎం. సూర్యఘర్ పధకం లబ్దిదారులతో మాట్లాడారు. ఈ పధకం వల్ల తమకు విద్యుత్ బిల్లు చాలా ఆదా అయ్యింది అని అంతేకాకుండా కొంత ఆదాయం కూడా పొందాము అని ఎస్.ఈకి తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఈ పాండురంగారావు, ఏ.ఈ. ఈ సంతోష్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# వల్లాపల్లి గ్రామంలో పడకేసిన పారిశుధ్యం

**బల్లికురవ, మే30, ప్రభాతవార్త**



మండలంలోని వల్లాపల్లి గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. పర్యవేక్షించాల్సిన పంచాయతీ కార్యదర్శి అత్యున్నత స్థాయి అధికార హోదాలో గ్రామానికి ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు పోతాడో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. గ్రామంలోని ఎస్టీ కాలనీ సమీపంలో తరచు మురుగు కాలువ విషయమై ఘర్షణలు తలెత్తుతున్న సదరు అధికారికి చీమ కుట్టినట్లు కూడా ఉండదు. ఒక్కొక్క పంచాయతీ కార్యదర్శి అదనపు విధుల పేరుతో ఏ ఒక్క చోట కూడా విధులకు సకాలంలో హాజరు కారు. ప్రజా సమస్యలైతే పట్టవు కానీ, కాసుల కక్కుర్తి అయితే మహా జోరుగా కొనసాగిస్తుంటారు. వీరి చేతివాటానికి పనుల కోసం వెళ్లే ప్రజలు బెంబేలెత్తుతుంటారు. సాక్షాత్తు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గతంలో అంబడిపూడి గ్రామ సభలో మాట్లాడుతూ అవినీతిపంచాయతీ కార్యదర్శులను, సాగనంపమని సిఫార్సులు చేసిన నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ తాము ఎంపిక చేసుకున్న పంచాయతీల పరిధిలోనే తమ అవినీతి దందాను కొనసాగిస్తుంటారు. గ్రామాభివృద్ధికి వినియోగించాల్సిన పంచాయతీల నిధులను నిర్లజ్జగా స్వాహా చేస్తుంటారు. పైకి మాత్రం నంగనాచి కబుర్లు చెబుతూ కార్యాలయానికి సైతం రాకుండా తమ చేరిష్మాను చూపిస్తుంటారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆయా పార్టీలకు చెందిన నాయకుల వత్తాసుతో విధులకు సైతం నిత్యం డుమ్మా కొడుతుంటారు. ప్రజా సమస్యల మీద పని చేసే సమయం కంటే నాయకుల ప్రాపకాండ కోసం ప్రదక్షిణలు చేయడమే వీరికి మరింత ఇష్టం. ఫలితంగా గ్రామాలలో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయి. ప్రజల మధ్య వివాదాలకు కేంద్ర బిందువులుగా మారుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిస్తే అవినీతి అధికారులకు చరమగీతం పాడవచ్చు.



# పచ్చిరొట్ట పైర్లు సాగు చేపట్టాలి

**బల్లికురవ, మే30, ప్రభాతవార్త**



అల్పపీడనాలు, రుతుపవనాలు ప్రభావంతో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పచ్చిరొట్ట పంటల సాగుకు అనుకూలంగా ఉంటుందని, కావున రైతులందరూ పచ్చిరొట్ట పంటల సాగు చేపట్టాలని వ్యవసాయ అధికారి కుమారి సూచించారు. పచ్చిరొట్ట పంటల సాగు చేపట్టాలనుకున్న రైతులు రైతుసేవ కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. జనుము, జీలుగ విత్తనాలు ఒక్కో రైతుకు గరిష్టంగా ఐదు ఎకరాల వరకు అందజేయడం జరుగుతుందన్నారు.50 శాతం సబ్సిడీపై ఈ విత్తనాలు అందజేస్తున్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు పోలీసు కౌన్సెలింగ్

**బల్లికురవ, మే 30, ప్రభాతవార్త**



ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు భద్రత కల్పించడం లక్ష్యంగా ఎస్సై నాగరాజు వాహనదారు లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం బల్లికురవ చెన్నుపల్లి రహదారిలో హెల్మెట్లు ధరించని వారికి అపరాధ రుసుం విధించారు. అంతే కాకుండా ఆయా ద్విచక్ర వాహనాలపై ఉన్న పాత చలనాల సొమ్మును కూడా వసూళ్లు చేశారు. ప్రమాదాల నివారణ కోసం ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. కుటుంబ యజమాని భద్రంగా ఇల్లు చేరితే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందన్నారు.

## ద్విచక్రవాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**గిద్దలూరు (కొమరోలు), మే 30, ప్రభాతవార్త**



ద్విచక్రవాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన కొమరోలు మండలంలోని బ్రాహ్మణపల్లె రాష్ట్ర ప్రధాన రహదారిలో శుక్రవారం చోటుచేసుకుంది. బ్రాహ్మణ పల్లె గ్రామ సమీపంలోని రహదారిలో ద్విచక్రవాహనంను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై ఉన్న వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడు మదనపల్లికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. కొమరోలు ఎస్సై జె నాగరాజు ఘటనా స్థలానికి వెళ్ళి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికిగల వివరాలు తెలియాల్సి ఉంది.

## రేషన్ షాపుల వద్దే రేషన్ పంపిణీ జరుగుతుంది

**- తహశీల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు**

**రాచర్ల, మే 30, ప్రభాతవార్త**



జూన్ 1వ తేదీ నుండి రేషన్ షాపుల వద్దే రేషన్ పంపిణీ జరుగుతుందని తహశీల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు అన్నారు. గతంలో రేషన్ కార్డు లబ్దిదారుల ఇళ్ల వద్దకే వచ్చి రేషన్ ఇచ్చే పరిస్థితి ఉండేదని, ప్రస్తుత ప్రభుత్వం ఆ విధానాన్ని తొలగించి రేషన్ షాపుల వద్దే పంపిణీ చేసే విధానాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. కాబట్టి రేషన్ పొందే లబ్దిదారులు రేషన్ షాపుల వద్దకు వెళ్లి రేషన్ తీసుకోవాలన్నారు. 65 సంవత్సరాల వయసు కలిగి వృద్ధాప్యంలో ఉన్నవారికి నడవలేని వికలాంగులకు రేషన్ ఇళ్ళ వద్దకు వచ్చి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8గంటల వరకు రేషన్ పంపిణీ జరుగుతుందన్నారు. ప్రజలు దీనికి సహకరించి రేషన్ తీసుకోవాలన్నారు.

# నేటి నుండే పింఛన్ల పంపిణీ

**- ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి**

**రాచర్ల, మే 30, ప్రభాతవార్త**



వృద్ధాప్య, వికలాంగ, వితంతువు పింఛన్లు నేటి నుండే పంపిణీ చేయడం జరుగుతుందని మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి తెలిపారు. జూన్ 1వ తేదీ ఆదివారం అయినందున మే 31వ తేదీ శనివారమే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కాబట్టి పింఛన్లు పొందే లబ్దిదారులందరూ శనివారమే పింఛన్లు తీసుకోవాలని ఆయన కోరారు. ఒక వేళ ఎవరైనా శనివారం అందుబాటులో లేకపోతే వారికి జూన్ రెండవ తేదీ సోమవారం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఉదయం 6గంటల నుండి పింఛన్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని, అధికారులు ఇళ్ల వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తారని తెలిపారు.

## ఆర్టీసీ బస్టాండ్ తనిఖీ చేసిన తహశీల్దార్ చిరంజీవి

**మార్కాపురం, మే30, ప్రభాతవార్త**



ఆర్టీసీ బస్టాండ్లో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు కల్పించాలని మార్కాపురం తహశీల్దార్ వి.చిరంజీవి ఆర్టీసీ అధికారులను సూచించారు. శుక్రవారం ఆయన సిబ్బందితో కలిసి మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ను సందర్శించి తనిఖీ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లను పరిసరాలను చూసి అధికారులతో అసహనం వ్యక్తం చేశారు. ప్రయాణికులకు కనీస మౌలిక వసతులు సమకూర్చలేకపోతున్నారని అపరిశుభ్రం గా ఉన్న బస్టాండ్ను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రయాణికులకు కోసం దాతల సహాయంతో ఏర్పాటు చేసిన ఫ్యాన్లు పనిచేయడం లేదని, కనీస తాగునీటి సౌకర్యం కూడా లేదని ఆర్టీసీ బస్టాండ్ లోపల షాపులలో అధిక ధరలకు విక్రయిస్తున్నారని, ద్వితీయ శ్రేణి మున్సిపాలిటీ కేంద్రంగా, డివిజన్ కేంద్రంగా ఉన్న మార్కాపురం పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ దుస్థితి ఇది అని పలువురు ప్రయాణికులు తహశీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే ఆర్టీసీ బస్టాండ్లో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ సిబ్బందికి సూచించారు.

## యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుంది

**- ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి**

**రాచర్ల, మే 30, ప్రభాతవార్త**





యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి అన్నారు. రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం యోగాసనాల ముగింపు కార్యక్రమం జరిగింది. ముందుగా పాఠశాలలోని సరస్వతి దేవీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ యోగా చేయడం ద్వారా మంచి ఆరోగ్యం మానసిక ప్రశాంతత లభిస్తుందనే సదుద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఈ యోగా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారని, వారి ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని అన్నారు. యోగాసనాల ద్వారా మంచి ప్రయోజనాలు కలుగుతాయని యోగా చేసి ఆ ప్రయోజనాలను ప్రజలు గుర్తించాలన్నారు. యోగా ద్వారా ఆరోగ్యం, ఆయుష్షు పరంగా మేలు జరుగుతుంది తప్పా ఎలాంటి కీడు జరగదన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు యోగాసనాలు చేసి తద్వారా మంచి ఆరోగ్యం, ఆనందం పొందాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడం హర్షించదగ్గ విషయమని అందుకు ప్రతిఒక్కరు ప్రభుత్వానికి అభినందనలు తెలియజేయాలన్నారు. అనేక పనుల్లో సతమతమవుతున్న ప్రజలు ఇలాంటి కార్యక్రమాలపై దృష్టిసారించారని, అందుకే మన పనుల్లో యోగా కూడా ఒక భాగమని ప్రభుత్వం మనకు గుర్తు చేసిందన్నారు. ప్రతి ఒక్కరు యోగాకు కొంత సమయం కేటాయించి సంతృప్తికరమైన ఆరోగ్యానికి, ఆయుష్షుకు తమవంతు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు ఓవిఎస్ కుమార్ రాచర్ల జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బిఎల్ రామానాయక్, వెలుగు కార్యాలయ ఏంపిఎం పి రమేష్ బాబు, ఉపాధి హామీ పథకం ఈసి జే నాగేశ్వరరావు, ఎంపిడిఓ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్, టైపిస్ట్ మాధవిలత, మండలంలోని అన్ని సచివాలయాల కార్యదర్శులు శివరామకృష్ణ, బాలస్వామి, ప్రతాపరెడ్డి, శిరీష దేవీ, వీరగరుడు, సురేష్, అనీల్ కుమార్, నాయక్, విష్ణువర్ధనాచారి, గణేష్, రంగనాయకులు, నారాయణ స్వామి, గురునాథరెడ్డి, సరస్వతి దేవి మరియు సచివాలయాల సిబ్బంది, ఉపాధిహామీ,వెలుగు సిబ్బంది,పొదుపు గ్రూపుసంఘాల ప్రతినిధులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సాంబన్న కృషి

**- పర్చూరు ప్రగతికి జడ్పీ నిధులతో బాటలు**

**- 19 పనులకు రూ.93.50 లక్షలు మంజూరు**

**- నిధులు విడుదల చేస్తూ సీఈఓ ఉత్తర్వులు**

**- స్మశానవాటికలు, గ్రామీణ రోడ్లు, ప్రహరి నిర్మాణాలు**

**మార్టూరు, మే 30, ప్రభాతవార్త**



పర్చూరు నియోజకవర్గ అభ్యున్నతే ధ్యేయంగా ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి చేస్తున్నారు. జిల్లా పరిషత్ జనరల్ ఫండ్ నుంచి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేస్తూ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గంలో 19 పనులకు గాను రూ.93.50 లక్షలు నిధులు మంజూరు చేశారు. ప్రధానంగా గ్రామాలలో హిందూ ముస్లిం ఎస్సీ స్మశాన వాటికలు, గ్రామీణ ప్రాంతాలలో లింక్ రోడ్లు, స్మశానాల ప్రహరి నిర్మాణాలు, మంచినీటి వసతికి నిధులు విడుదల చేశారు.

**గ్రామాలలో అభివృద్ధి పనులు ఇలా :**


మార్టూరు మండలం వలపర్ల గ్రామంలో హిందూ స్మశాన వాటిక వారి నిర్మాణానికి రూ.10లక్షలు, అలాగే మార్టూరులోని బండి నాగేశ్వరరావు కాలనీ ఎస్సీ స్మశాన వాటికకు రూ.10లక్షలు, యద్దనపూడి గ్రామంలో పెంట్యాల వెంకటేశ్వర్లు ఇంటి నుంచి సైదులు ఇంటి వరకు రూ.5లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణం యద్దనపూడి మండలంలో గన్నవరంలో రమణాయకుంట గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షలు , పర్చూరు మండలం నాగులపాలెం ముస్లిం స్మశాన వాటిక ప్రహరి నిర్మాణానికి రూ.10లక్షలు, పర్చూరు మండలం గొల్లపూడి గ్రామంలో ఎస్టీ కాలనీ మంచినీటి వసతికి రూ.3లక్షలు, పర్చూరు మండలం ఉప్పుటూరులో హోమియోపతి వైద్యశాల బిల్డింగ్ నిర్మాణానికి రూ.10లక్షలు, ఇంకొల్లు మండలం పూసపాడు గ్రామంలో బాపినీడు కుంట గ్రావెల్ రోడ్డుకు రూ.4లక్షలు, పూసపాడులోని ఆర్అండ్బి రోడ్డు నుంచి వయా తిమిడ్తపాడు గ్రావెల్రోడ్డుకు రూ.3.50లక్షలు, పూసపాడులోని ఆర్అండ్బి రోడ్డు నుంచి స్వర్ణకెనాల్గ్రావెల్ రోడ్డుకు రూ.3లక్షలు, చిన్నగంజాం మండలం చింతగుంపల హిందూ స్మశాన వాటికకు రూ.5లక్షలు, చింతగుంపల ఎస్సీ స్మశాన వాటికకు రూ.5లక్షలు, కడవకుదురు ఒంగోలు, చీరాల డొంక రోడ్డు గ్రావెల్ నిర్మాణానికి రూ.5లక్షలు, కారంచేడు ముస్లిం స్మశాన వాటిక ప్రహరి గోడ నిర్మాణానికి రూ.10లక్షలు, కారంచేడు కుంట డొంక రోడ్డు గ్రావెల్ నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేస్తూ నిధులు విడుదల చేశారు.

**అరాచక పాలన నుంచి అభివృద్ధి పరుగులు :**

వైసీపీ ఐదేళ్ల పాలనలో అరాచకాలు తప్ప అభివృద్ధికి నోచుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రతినిత్యం ప్రజల కోసం అభివృద్ధి దిశగా పని చేస్తున్నారు. ప్రభుత్వంలో మంత్రులతో తనకున్న పరిచయం, ప్రభుత్వ సహకారంతో అభివృద్ధికి నిధులు భారీగా తీసుకొస్తున్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషి చేసి నిధులు మంజూరు చేయడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ ఇన్ఛార్జీ గూడూరి ఎరిక్షన్బాబు

**పెద్దదోర్నాల, మే30, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల మండల ఓ దినపత్రిక జర్నలిస్టు ఆవులపాటి శ్రీనివాస్ సోదరుడు ప్రసాద్కు శుక్రవారం పెద్దదోర్నాలలో జరిగిన వివాహ వేడుకలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జీ గూడూరి ఎరిక్షన్బాబు పాల్గొని నూతన దంపతుల జంటను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత కంప్యూటర్ కోర్స్ శిక్షణా తరగతులు

**సంతనూతలపాడు, మే30, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం ఎండ్లూరు డొంక వద్ద గల జిల్లా మహిళా ప్రాంగణంలో మహిళలకు ఉచిత కంప్యూటర్ కోర్స్ శిక్షణ తరగతులు జరగనున్నట్లు మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ వై.అంజమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 15 నుండి 45 సంవత్సరాలు లోపు మహిళలు దీనిని సద్వినియోగపరుచుకోవాలని ఆమె కోరారు. శిక్షణ తదుపరి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించినట్లు జిల్లా మేనేజర్ అంజమ్మ పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం మొబైల్ సెంటర్ 9963005209ను సంప్రదించాలని కోరారు.

## బాల్యవివాహాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు

**- తహశీల్దార్ మంజునాథరెడ్డి**

**యర్రగొండపాలెం,మే30,ప్రభాతవార్త**



యర్రగొండపాలెం పట్టణంలోని వైకొత్తపల్లె గ్రామంలో పోలురాణి అనే చిన్న బాలిక 14 సంవత్సరాలు ఉన్నటువంటి బాలికకు బాల్య వివాహం చేయుటకు సిద్దపడి ఉన్నారు. సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ మంజునాథరెడ్డి ఐసిడిఎస్ సిబ్బంది, బాలిక ఇంటి వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాలికను మంచి చదువు చదివించి 18సంవత్సరాలు విచ్చిన తరువాత వివాహం చేయాలని అధికారులు సూచించారు. గ్రామల్లో ఎక్కడైన బాల్యవివాహలు జరుగుతుంటే తమకు సమాచారం అందించాలని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్వో నాసర్వలి, ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటి మెంబర్ మంద మరియబాబు, ఆశవర్కర్, ఆంగన్వాడి కార్యకర్త మహిళా పోలీస్, గ్రామ పెద్దలు అందరు కలిసి ఆ బాలికకు, తల్లిద్రండులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

# ఆవుపై పెద్దపులి దాడి

**- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**

**అర్ధవీడు, మే 30 ,ప్రభాతవార్త**



ఆవుపై పెద్దపులి దాడిచేసి చంపిన ఘటన మండలంలోని పాపినేనిపల్లె అటవీ ప్రాంతంలో శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని నారంపల్లె గ్రామానికి చెందిన ఫణికుమార్ తన ఆవులను బుధవారం మేతకోసం అటవీ ప్రాంతానికి పంపాడు. ఆవులలో ఒక ఆవు తిరిగి రాకపోవడంతో గురువారం వెళ్ళి వెతకగా బొప్పాయి తోటలో ఆవు మృతిచెందినట్లు గుర్తించారు. సమాచారమందుకున్న అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించగా పెద్దపులి దాడిచేసినట్లు ధృవీకరించారని సమాచారం. ఇప్పటి నుంచి పొలాలకు వెళ్ళేవారు కానీ, గేదెలను మేతకు అటవీ ప్రాంతానికి వెళ్ళే వారు కానీ కొంచెం జాగ్రత్తగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు.

## జూన్ 2వ తేదిన మండల కార్యాలయం వద్ద ధర్నాను విజయవంతం చేయండి

**యర్రగొండపాలెం,మే30,ప్రభాతవార్త**



అర్హులైన పేదలందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని జూన్ రెండవ తేదిన అన్ని మండల కార్యాలయలవద్ద సిపిఐ ఆధ్వర్యంలో జరుగు దర్నాను విజయవంతం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి దేవేండ్ల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో రాష్ట్రంలో 32 లక్షల ఇళ్లస్థలాల నిర్మాణం చేపట్టిందని వాటిల్లో 50శాతం కూడా పూర్తి కాలేదని, అగిపోయిన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని ఆయన అన్నారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికలవాగ్దానాలలో ఇచ్చిన హామీలో భాగంగా పట్టణాల్లో రెండు సెంట్లచొప్పున ఇళ్లస్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఇచ్చి నిర్మాణం చేపట్టాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బాణాల రామయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగా శిక్షణా తరగతులు

**సంతనూతలపాడు, మే 30, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఘనంగా యోగాంధ్ర శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. 27వ తేదీన ప్రారభమైన ఈ శిక్షనా తరగతులు శుక్రవారం నాటికి నాలుగో రోజుకు చేరుకున్నవి. సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్బాబు ఈ శిక్షణా తరగతులను పర్యవేక్షిస్తున్నారు. రిసోర్స్ పర్సన్స్గా మండల ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఏ.కరుణాకర్, చిలకపాడు హైస్కూల్ ఉపాధ్యాయులు పీఎంకే ఆత్రేయులు వ్యవహరిస్తున్నారు. యోగా ద్వారా మానసిక ఆరోగ్య సంరక్షణ కలుగునని ఎంపీడీఓ సురేష్బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పలు యోగా ఆసనాలపై రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ కరుణాకర్, ఆత్రేయులు వివరించారు. ఈ యోగా శిక్షనా తరగతుల్లో ఎంపీడీఓ డి.సురేష్బాబు, డిప్యూటీ ఎంపీడీఓ ఎం.రమణమ్మ, గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సచివాలయాలు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత, మైనార్టీ యువకులపై దాడి చేసిన

## తెనాలి సీఐ రమేష్బాబును తక్షణమే సస్పెండ్ చేయాలి

**- రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యులు సంకే సుబ్బారావు డిమాండ్**

**సంతనూతలపాడు, మే30, ప్రభాతవార్త**

గుంటూరు జిల్లా తెనాలి కేంద్రంలో దళిత మైనార్టీ యువకులపై దాడి చేసిన తెనాలి మూడవ టౌన్ సీఐ రమేష్బాబును తక్షణమే సస్పెండ్ చేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంకె సుబ్బారావు డిమాండ్ చేశారు. ఒంగోలులో అగ్రకుల వర్గీయులకు అన్యాయం జరిగితే తక్షణమే అదే రోజు హోమ్ మినిస్టర్ అనిత వచ్చి పరామర్శించారని అయితే తెనాలిలో దళిత మైనార్టీ యువకులపై పోలీసు శాఖ దాడి చేసినను నేటి వరకు రాష్ట్ర హోంశాఖ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు అనిత, వీరాంజనేయస్వామిలు పరామర్శించకపోవడం మరింత దారుణమని బీజేపీ నేత సుబ్బారావు ఆందోళన వ్యక్తం చేశారు. దళితులు అన్యాయం జరిగితే ఎస్పీ, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నోరు విప్పి నేటి వరకు దీనిని ఖండించకపోవడం మరింత దారుణం అన్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇందుకు బాధ్యులైన తెనాలి మూడో పట్టణ సీఐ రమేష్బాబును సస్పెండ్ చేయాలని బీజేపీ నేత సుబ్బారావు డిమాండ్ చేశారు.

# విద్యుత్ తీగలు తెగిపడి నాలుగు గేదెలు మృతి

**- అధికారుల నిర్లక్ష్యం వలనే ప్రమాదం జరిగినట్లు గ్రామస్తుల ఆరోపణలు**

**అర్ధవీడు, మే 30 ,ప్రభాతవార్త**



గాలి వానకు విద్యుత్ తీగలు తెగిపడి నాలుగు పాడి గేదెలు మృతిచెందిన సంఘటన అర్ధవీడులోని పాత తహశిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. అర్ధవీడుకు చెందిన చెన్నారెడ్డి అనే పశుపోషకునికి చెందిన నాలుగు గేదెలు తమ ఇంటివద్ద కట్టివేసి ఉండగా గాలివానకు విద్యుత్ తీగలు తెగిపడడంతో గేదెలు విద్యుత్ షాక్కు గురై మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య కారణంగానే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని అనేక ప్రాంతాలలో విద్యుత్ తీగలు క్రిందకు వ్రేలాడుతూ ఉంటున్నాయని విద్యుత్ శాఖ అధికారులు కానీ, సిబ్బంది కానీ ఈ సమస్యలపై దృష్టిసారించకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. అర్ధవీడు మండల ఇన్చార్జి విద్యుత్ శాఖ అధికారి నరసయ్య అర్ధవీడులో ఉండకుండా కంభంలో విద్యుత్ కార్యాలయం ఏర్పాటు చేసుకుని ఉండడంతో సిబ్బందిపై పర్యవేక్షణ ఉంచకపోవడంతో ఇటువంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. విద్యుఉత్ తీగలు ఎక్కడ ఉన్నాయా లేవా అనే విషయాలపై కూడా సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడం విద్యుత్ శాఖ అలసత్వానికి నిదర్శనమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జిల్లా విద్యుత్ శాఖ అధికారులు సైతం మండల సిబ్బందిపై పర్యవేక్షణ కొరవడడంతోనే మండల సిబ్బంది నిద్రావస్తలో విధులు నిర్వహిస్తున్నారని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి మండల విద్యుత్ శాఖ అధికారిని అర్ధవీడులో ఉండేలా చేసి సిబ్బందిని విధులపట్ల అప్రమత్తం చేయాలని, పాత విద్యుత్ స్తంభాల స్థానాల్లో కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని, క్రిందకు వ్రేలాడుతున్న తీగలను సరిచేసి ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చూడాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## వైసిపి స్టేట్ యూత్వింగ్ సెక్రటరీగా నెమిలిదిన్నె చెన్నారెడ్డి నియామకం

**కంభం, మే 30, ప్రభాతవార్త**




కంభం మండలం జంగంగుంట్ల గ్రామానికి చెందిన నెమలిదిన్నె చెన్నారెడ్డి వైసిపి స్టేట్ యూత్వింగ్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నుండి ఆదేశాలు జారీ అయ్యాయి. మండంలోని జంగంగుంట్ల గ్రామానికి చెందిన నెమిలిదిన్నె చెన్నారెడ్డి గతంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్గా పనిచేశారు. ఆయన 2024 సార్వత్రిక ఎన్నికలలో చేసిన విశేష కృషిని గుర్తించిన వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆయనను స్టేట్ యూత్వింగ్ సెక్రటరీగా నియమించడం శుభపరిణామమని పలువురు వైసిపి సీనియర్ నాయకులు తెలుపుతున్నారు. స్టేట్ యూత్ వింగ్ సెక్రటరీగా నియమితులైన నెమిలిదిన్నె చెన్నారెడ్డిని మార్కాపురం మాజీ శాసనసభ్యులు, గిద్దలూరు వైసిపి ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి అన్నా రాంబాబు, పలువురు వైఎస్సార్సీపి సీనియర్ నాయకులు, మండల వైసిపి నాయకులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా నెమిలిదిన్నె చెన్నారెడ్డి మాట్లాడుతూ తనను స్టేట్ యూత్ వింగ్ సెక్రటరీగా నియమించిన వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతన్నానని అన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో వైసిపి బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఆయన అన్నారు.

## అర్హులైన కౌలు రైతులను గుర్తించాలి

**సింగరాయకొండ, మే 30,ప్రభాత వార్త**

గ్రామాలలో అర్హులైన కౌలు రైతులను గుర్తించి,కౌలుదారు గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిప్యూటీ తహశీల్దార్ ముస్తక్అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులకు,వ్యవసాయ, ఉద్యానసహాయకులకు కౌలుదారుకార్డుల జారీపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల డిప్యూటీ తహసీల్దార్ ముస్తక్ మాట్లాడుతూ కౌలుదారు చట్టంలోని విధివిధానాల ప్రకారం గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు సంబంధిత గ్రామాల్లో సొంత భూమిలేని కౌలు రైతులను గుర్తించి వారి వివరాలను గ్రామరెవెన్యూ అధికారులకు అందజేయాలనీ తెలిపారు. మండలవ్యవసాయఅధికారివి.సుధాకర్ మాట్లాడు తూ ప్రతి గ్రామంలో అర్హులైన కౌలు రైతులను గుర్తించి వారికి మాత్రమే కౌలు రైతు గుర్తింపు కార్డులను జారీ చేయవలసిందిగా వ్యవసాయ మరియు రెవెన్యూ గ్రామస్థాయి సిబ్బందికి సూచించారు. భవిష్యత్తులో సాగుదారు హక్కు పత్రం(దిదిళిది) ఉన్న రైతులకు పంట నమోదు, అన్నదాత సుఖీభవ, వితనాల పంపిణీ,సూక్ష్మ పోషకాల పంపిణీ వంటి వివిధ పథకాలువర్తిస్తాయని అన్నారు. గ్రామస్థాయిలోని రెవెన్యూ అధికారులు, వ్యవసాయ/ఉద్యాన సహాయకులు గ్రామాల్లోని నాయకులతో సంప్రదించి గ్రామస్థాయిలో సాగుదారు హక్కు పత్రం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వాస్తవసాగుదారులుకు హక్కుపత్రం జారీ చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూఅధికారులు, గ్రామవ్యవసాయ/ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.



## పాతమాగులూరు వద్ద రోడ్డు ప్రమాదం - మహిళకు గాయాలు




**సంతమాగులూరు ,మే 30 ,ప్రభాతవార్త**
గుంటూరు - కర్నూలు రహదారిపై పాతమాగులూరు వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన అడపాల జ్యోతి కి గాయాలయ్యాయి. వివరాలలోకి వెళితే బాధిత మహిళ పశువుల మేత తీసుకుని ఇంటికి వెళుతుండగా వినుకొండ వైపు నుండి వస్తున్న బ్యాంకు ఏటీఎం లలో డబ్బు నింపి వచ్చే వాహనం డ్రైవర్ అదుపు తప్పి మహిళను ఢీకొట్టింది. బాధిత మహిళను నరసరావుపేట వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.

## నేడు ప్రాథమిక వైద్యశాలలో ఎంపీహెచ్ఏ శివకుమారి పదవీ విరమణ

**సంతమాగులూరు, మే 30 ,ప్రభాతవార్త**

సంతమాగులూరు ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల పరిధిలోని ఏల్చూరు గ్రామంలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఈ .శివకుమారి పదవీ విరమణ కార్యక్రమాన్ని శనివారం సంతమాగులూరు ప్రాథమిక వైద్యశాలలో జరుప నున్నట్లు వైద్యాధికారి నిర్మల్ కుమార్ తెలిపారు. శివకుమారి 1996లో నాటి ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వెలిగండ్ల మండల కేంద్ర ప్రాథమిక వైద్యశాలలో ఏఎన్ఎం గా ప్రభుత్వ ఉద్యోగ భాద్యతలు చేపట్టారు. ప్రస్తుతం సంతమాగులూరు మండలంలోని ఏల్చూరు గ్రామ మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ గా పనిచేస్తూ 29 సంవత్సరాలు ప్రజా ఆరోగ్యశాఖలో మహిళా ఆరోగ్య కార్యకర్తగా సేవలు అందించిన శివకుమారి ఈ నెల 31తో న పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ఆమె సేవలను గుర్తు చేస్తూ అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి నిర్మల్ కుమార్ తెలిపారు.

# ఇంటి వద్దనే రేషన్ బియ్యం ఇవ్వాలి

### - రాయల మాలకొండయ్య



**వెలిగండ్ల, మే30, ప్రభాతవార్త**
ప్రజా పంపిణీ వ్యవస్థలో మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ ఎండీయులను జూన్ 1 నుంచి నిలిపివేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని మండల సీపీఎం పార్టీ నాయకులు రాయల మాలకొండయ్య డిమాండ్ చేశారు. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో 9,260 ఎండీయు వాహనాల నుంచి కోట్లాది మంది లబ్ధిదారులకు ఇంటికే సరుకులు చేరవేస్తున్నారని, ఈ వాహనాలపై ఆధారపడి ఆపరేటర్లు, అసిస్టెంట్లు 18,520 మంది ఉన్నారని, ఒక్కో వాహనం రూ.5.75 లక్షలు బ్యాంకు నుంచి ప్రభుత్వం ఆపరేటర్లకు రుణం ఇచ్చిందని, ప్రతి నెల ఆపరేటర్లు 3000 ఈఎంఐ చెల్లిస్తున్నట్లు వారన్నారు. వీరి సేవలతో లబ్ధిదారులు రేషన్ డిపోల వద్ద పడి కాపులు పడాల్సిన అవసరం లేకుండా ఉండన్నారు. సామాన్య మధ్య తరగతి ప్రజలు ఉపాధి కోల్పోకుండా ఈ వ్యవస్థ భాగా ఉపయోగపడిందని, మండలంలో శుక్రవారం రేషన్ షాపులకు దూరంగా ఉన్న గ్రామాలను సందర్శించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం జరిగిందన్నారు. రామగోపాలపురం రేషన్ షాపుకు కుకుమ్మపాడు నుంచి రావాలంటే 6 కిలోమీటర్లు ఉందని, రామాపురం నుంచి 40 రూపాయలు ఛార్జీ కావాల్సి వస్తుందని, ఎల్లాపల్లు కాశయ్య చెప్పారు. రేషన్ డీలర్లు వెళ్లిన సమయానికి అందుబాటులో ఉండలేక ఇబ్బంది పడవలసి వస్తుందని వారి దృష్టికి తీసుకురావడం జరిగిందని, మండలంలో ఇలాంటి గ్రామాలు ఇబ్బంది పడే గ్రామాలు చాలా ఉన్నాయని, అనేక గ్రామాలకు ఇబ్బందులు వస్తున్నాయని ఆలాంటి ఇబ్బందులు తొలగిపోవాలంటే యధావిధిగా వాహనాల ద్వారా రేషన్ అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని రాయల మాలకొండయ్య కోరారు.

## త్రిపురాంతకం సాగర్ కాలువపై వంతెన నిర్మాణం చేపట్టాలని చేస్తున్న

### ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు కృషి ఫలించేనా..?

**త్రిపురాంతకం, మే 30, ప్రభాతవార్త**


త్రిపురాంతకం నుండి నియోజకవర్గ కేంద్రమైన ఎర్రగొండపాలెం వెళ్ళే ప్రధాన రహదారిలోని నాగార్జున సాగర్ కుడి ప్రధాన కాలువపై 40ఏళ్ల నాడు నిర్మాణం చేసిన వంతెన మీద రాకపోకలకు తీవ్ర అసౌకర్యం, అంతరాయంగా ఉన్నా ఏ ప్రభుత్వం అధికారం చేపట్టే ముందు, అధికారం చేపట్టిన తర్వాత మాటలకే పరిమితం కానీ, నిర్మాణం చేపట్టలేదన్న విషయంపై మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులతో వాపోతున్నారు. వివరాలలోకి వెళితే నాగార్జున సాగర్ జవహర్ కుడి ప్రధాన కాలువపై సుమారు 40ఏళ్ళకు పైగా నిర్మాణం చేసిన వంతెనపై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఈ విషయం 10 సంవత్సరాలు కాంగ్రెస్, ఆ తరువాత 5సంవత్సరాలు ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం, ఆ తరువాత వైసిపి, మరలా తిరిగి అధికారం చేపట్టిన నేటి తెలుగుదేశంపార్టీ కూడా వంతెన నిర్మాణం చేపడతామని ఎన్నికల హామీలే తప్పా నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయింపు జరగలేదు. దీంతో ఈ రహదారిలో వెళ్ళే వాహనా చోదకులు, ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

**ఇరుకైన వంతెనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న భక్తులు, ప్రజలు :**
కాగా దేశంలోనే సుప్రసిద్దమైన పుణ్యక్షేత్రం శ్రీమత్ బాలత్రిపుర సుందరిదేవీ శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి దేవస్థానమునకు నిత్యం స్వామివారిని దర్శించుకుని వచ్చే భక్తులకు కూడా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్నది. ముఖ్యంగా మహాశివరాత్రి పండుగ ఈ క్షేత్రంలో మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా మహాశివరాత్రి పండుగను జరుపుకుంటారు. ఈ మూడు రోజులపాటు ఉభయ రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలతోపాటు దేశంలోని పలు రాష్ట్రాల్లోని శివ భక్తులు లక్షల్లో మహాశివరాత్రి పండుగకు జాగరణ చేసి రోజంతా ఇక్కడే నిద్రచేసి స్వామివారిని దర్శించుకుని వెళుతుంటారు.కాగా ఈ మూడు రోజులపాటు శ్రీ పార్వతీ పరమేశ్వరులైన దేవతలను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల వాహనాలన్నీ ఇదే రహదారిలో రాకపోకలు సాగించడంతో నానా అవస్థలు పడుతుంటారు ఈ రాకపోకలకు క్రమబద్ధీకరణ చేసి స్థానిక పోలీసులు నిరంతరం మూడు రోజులపాటు ట్రాఫిక్ కంట్రోల్ చేసి రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా, ప్రమాదాలు చోటుచేసుకోకుండా స్థానిక పోలీసులు తీవ్ర శ్రమించాల్సి వస్తుంది. ఎంత నియంత్రణ చేసినా కష్టంగానే ఉంటుంది. కారణం ఇరుకైన ఒకేఒక్క బ్రిడ్జి కావడం, వేరొక మార్గం లేకపోవడమే.

**వంతెన సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్ళిన టీడీపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు :**
ఈ విషయమై ఇటీవల ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు గ్రామ రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ దృష్టికి తీసుకెళ్లడంతోపాటు స్వయంగా వంతెన వద్దకే మంత్రితో ఇరుకైన వంతెనను సందర్శింప ఇక్కడి పరిస్థితులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో మంత్రి స్పందించి వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసేందుకు సమ్మతించినట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న మండల ప్రజలు ఎరిక్షన్ బాబు కృషికి అభినందనలతో హర్షం వ్యక్తం చేసునతన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నుండి వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసి సంబంధిత శాఖ ద్వారా నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేస్తే 2025-26 ఆర్థిక సంవత్సరానికి వంతెన నిర్మాణం పూర్తి చేసే వచ్చే ఏడాది మహాశివరాత్రికి ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా వంతెన నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు ఇన్చార్జికి మంత్రికి, ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంలో ఆ ప్రాంత పాలకులు అధికార ప్రతినిధులు దృష్టిసారిస్తే నిధులు మంజూరు చేయించే అవకాశం అంత కష్టతరమేమీ కాదని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అందుకు నిదర్శనం త్వరలో జరగనున్న స్థానిక గ్రామ పంచాయితీ, మండల పరిషత్ ఎన్నికల సంవత్సరం లోపే జరిగే అవకాశం ఉంది. కాబట్టి వీలైనంత త్వరలో ప్రజలకు అవసరమైన ఇలాంటి నిర్మాణాలు చేపడితే అధికార పార్టీకి నియోజకవర్గంలో బలం చేకూరడంతోపాటు ఆ పార్టీ మద్దతుదారులు అధిక సంఖ్యలో గ్రామ పంచాయితీ సర్పంచ్లు, ఎంపిటిసిలు గెలుపొందే అవకాశం ఉందని మండల ప్రజలు, రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నారు. ఈ విషయంలో అధికార పార్టీ నాయకులు, జిల్లా అధికారులు దృష్టిసారిస్తే పనులు వేగవంతంగా జరిగే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని సత్వరమే నిధులు కేటాయింపు చేసి పనులు చేపడితే సాధించలేనిది ఏమీ లేదని కూడా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నిధులు లేవు అని సంక్షేమం లేక అభివృద్ధి లేక ఏదో ఒకటి చెప్పి కాలం వెల్లదీస్తే ప్రభుత్వాన్ని కూడా ఎర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలు వ్యతిరేకించే అవకాశం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ విషయంలో ఇన్చార్జి కృషి చేసి వంతెన నిర్మాణం చేపట్టి కృషివలుడవుతారని ప్రజలు తమ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంత పాలకులు, అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే మరి.

## పంట సాగు హక్కు పత్రం జారీపై ఆర్ఎస్కె సిబ్బందికి శిక్షణ

**గిద్దలూరు, మే 30, ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో తహశిల్దార్ ఎం ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో కౌలు రైతులకు పంటసాగు హక్కు పత్రం జారీపై మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులకు, ఆర్ఎస్కె సిబ్బందికి శుక్రవారం శిక్షణకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పి.ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ 2025-26వ సంవత్సరానికి గిద్దలూరు మండలానికి 1534 కౌలు కార్డులు టార్గెట్ ఇవ్వడం జరిగిందని, ఈ కార్డు కాల పరిమితి 11 నెలలు మాత్రమే ఉంటుందని అని తెలియజేశారు. దీని వలన భూ యజమానులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని, కౌలు రైతులకు పంట మీద మాత్రమే హక్కు ఉంటుందని భూమి మీద ఎటువంటి హక్కు ఉండదని తెలిపారు. దేవాదాయ భూములకు కౌలు కార్డులు ఇవ్వవచ్చుని, అసైన్మెంట్ పొలాలకు కౌలు కార్డులు ఇవ్వకూడదని, తెలిపారు. ఒకే కుటుంబంలోని భార్య, భర్తలకు, తండ్రి కొడుకులకు కూడా ఇవ్వకూడదని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన సమయంలో కౌలు రైతులకు కార్డులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భూ యజమానులతోపాటు కౌలు రైతులు కూడా ప్రభుత్వం ద్వారా అందే ప్రతిఒక్క పథకంలో అర్హులు కావాలనే ఉద్దేశ్యంతో పంట సాగుదారు హక్కు చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. కౌలు రైతులకు కూడా భూ యజమానులతో సమానంగా పంట నమోదు, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, పంట నష్టపరిహారం, కౌలు రుణాలు, ధాన్యం కొనుగోలు, సబ్సిడీ పై విత్తనాలు పంపిణీ మొదలైన పథకాలు పొందవచ్చని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రతిఒక్క రైతు సేవా కేంద్ర సిబ్బంది కౌలు రైతులకు తెలియజేసి సంబంధిత పత్రాలు తీసుకొని విఆర్వోను సంప్రదించి కౌలు పత్రాలు పొందే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాస్కరరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విఆర్వోలు, రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరులో స్పెషల్ డ్రైవ్

**గిద్దలూరు, మే 30 ,ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆదేశాల మేరకు గిద్దలూరు మడలంలోని పలు దుకాణాలపై శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తహశిల్దార్ ఎం ఆంజనేయరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని బాణాసంచా, ఎల్పిజి, సినిమా థియేటర్లు, రైస్మిల్లులు, ఎఫ్పిషాపులు,ఎంఎస్డి మరియు హెచ్ఎస్డి అవుట్లెట్స్,ఆర్వోప్లాంట్లను తనిఖీ నిర్వహించి తగు సూచనలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్ఫోర్స్మెంట్ డిటీ శ్రీరామ్ నారాయణ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి భాస్కరరావు, ఫుడ్ ఇన్స్పెక్టర్ సాల్మన్, గ్రామ రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిప్పాయపాలెంలో ప్రి ఖరీఫ్ కార్యక్రమం

### - రైతులు ఖరీఫ్ సాగుకు సన్నద్ధం కావాలి - నోడల్ అధికారి టి వెంకటేశ్వరరెడ్డి

**మార్కాపురం రూరల్, మే 30, ప్రభాతవార్త**


మార్కాపురం మండలంలోని తిప్పాయపాలెం తదితర గ్రామాల్లో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్లో భాగంగా శుక్రవారం ప్రీ -ఖరీఫ్ కార్యక్రమాన్ని కెవికె నోడల్ అధికారి డా.టి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్కు రైతులు ఏ విధంగా శాస్త్రవేత్తల సలహాలతో పొలాలలో చేసుకోవాలో తెలిపారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైతుల అభ్యున్నతికి చేయూతగా అందించే వివిధ రకాల పథకాల గురించి ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. భూసార పరీక్షలను ఖరీఫ్ సాగుకు ముందే చేయించుకొని ఖరీఫ్ సాగుకు సన్నద్ధం కావాలని సూచించారు. సేద్య విభాగం శాస్త్రవేత్త డా.టి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకు సన్నద్ధమయ్యే రైతులు ముందుగా వారివారి పొలాలను లో దుక్కులు చేపట్టాలని, తద్వారా భూమి నుండి ఆశించే వేరుకుళ్ళు తెగుళ్ళ నుండి పంటలు రక్షించుకోవచ్చునని, అంతేకాకుండా కలుపును కూడా సమర్ధవంతంగా అరికట్టవచ్చునని తెలిపారు. అదేవిధంగా ప్రత్తిలో వచ్చే ఎండు తెగులు, మిరపలో వేరుపురుగు, కందిలో కాయ ఈగ, మారుక మచ్చల పురుగు నివారణకు సస్యరక్షణ మరియు యాజమాన్య పద్ధతులను వివరించారు. మార్కాపురం ఏడిఏ బాలాజి నాయక్ మాట్లాడుతూ ఈ పంట నమోదు మరియు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే వివిధ పథకాల వివరాలను తెలియజేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారి డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖాళీగా ఉన్న భూములలో ఫారెస్ట్ జాతికి చెందిన లేదా ఉద్యానవన పంటలను సాగు చేసుకోవడం వలన భూతాపాం తగ్గి, వర్షాలు సకాలంలో కురవటానికి దోహదపడతాయని తెలిపారు. దీనితోపాటు భూమిలో సేంద్రియ కర్బనం పెరగటానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. రైతులకు 50%సబ్సిడీలో పచ్చరొట్ట ఎరువులకు సంబంధించిన విత్తనాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఉద్యానవన అధికారి డి రమేష్ మాట్లాడుతూ ఈ గ్రామాలలో ఏఏ పంటలు అనుకూలంగా ఉంటాయి, ఏ పంటలను సాగు చేసుకోవాలి, వాటిలో యాజమాన్య పద్ధతులను ఎలా చేపట్టాలో తెలియజేశారు. అదేవిధంగా ఏ ఉద్యానవన పంటలకు సబ్సిడీ వస్తుంది, అవి ఎవరికి వర్తిస్తాయో తెలియజేశారు. రైతులకు వివిధ సీజన్లలో అవసరమైన రైతు శిక్షణా కార్యక్రమాలను అందజేస్తామని తెలియజేశారు. అదేవిధంగా ఆయా అనుబంధ శాఖల అధికారులు ఈ కార్యక్రమం ద్వారా వారు అందించే సేవలను గురించి రైతులకు క్లుప్తంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు స్వయంగా వారి వారి సమస్యలను నేరుగా అధికారులకు వివరించి వారి సమస్యలకు పరిష్కారాలను పొందగలిగారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు కంభం, అర్ధవీడు, పెద్దారవీడు, తిప్పాయపాలెం, గ్రామ సెక్రటరీ, విఏఏ మరియు వివిధ అనుబంధ శాఖల అదికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కౌన్సిల్ సమావేశం

**గిద్దలూరు, మే 30, ప్రభాతవార్త**


గిద్దలూరు పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం ఈనెల 31వ తేదీ అనగా నేడు శనివారం ఉదయం 11గంటలకు నగర పంచాయితీ ఛైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని నగర పంచాయితీ కమీషనర్ శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు సమావేశానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు. కావునా సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

## కొండా వారి వివాహ వేడుకలో పాల్గొన్న పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి

**గిద్దలూరు, మే 30, ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణంలోని సీతారామ కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన కొండా వెంకట రామిరెడ్డి కుమారుని వివాహ వేడుకలో గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధువరులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొండా వెంకటరామిరెడ్డి కుటుంబ సభ్యులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట పలువురు వైఎస్సార్సీపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యామిత్ర స్టాక్ పాయింట్లను తనిఖీ చేసిన

## సమగ్ర శిక్ష ఏఎస్పిడి ప్రసన్న కుమార్

**మార్కాపురం రూరల్, మే 30, ప్రభాతవార్త**

మార్కాపురం మండల స్థాయి సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర స్టాక్ పాయింట్లను సమగ్ర శిక్ష అడిషనల్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసన్నకుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,మార్కాపురంలోని సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర సామాగ్రి స్టాక్ పాయింట్లను సమగ్ర శిక్ష అడిషనల్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఏపి డాక్టర్ ఎంఆర్ ప్రసన్న కుమార్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించడమైనది. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా సరఫరా కాబడుతున్న పాఠ్య పుస్తకములు, నోట్ పుస్తకములు, డిక్షనరీలు మరియు బెల్ట్ల యొక్క నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన సామాగ్రి త్వరలో సరఫరా అవుతుందని తెలిపారు. పాఠశాలలు పున: ప్రారంభించే నాటికి విద్యార్థినీ విద్యార్థుల చేతుల్లో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర సామాగ్రిని అందజేయాలని ఆదేశించారు. ప్రభుత్వ విద్యార్థినీ విద్యార్థులకు ఇచ్చేటటువంటి కిట్టు యొక్క విలువలను అందరూ గుర్తించాలని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునే విధంగా తగినసలహాలు, సూచనలు ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. మండలంకు సరఫరా చేయబడినటువంటి సామాగ్రిని మండల ఇండెంట్ను పరిశీలించారు. మండల స్థాయి రిసీవింగ్ టీమ్ సభ్యులు, డిస్ట్రిబ్యూషన్ సభ్యులు, కిట్లు పంపిణీ చేసేటప్పుడు క్వాలిటీ చెక్ చేసుకొని నాణ్యమైన వాటిని పంపిణీ చేయాలని, డ్యామేజి ఏమైనా ఉన్నయెడల వెంటనే జిల్లా అధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. విద్యా కిట్ల పంపిణీని పర్యవేక్షించడానికి స్టేట్ నుండి ఒక సీనియర్ అధికారిని నోడల్ ఆఫీసర్గా, జిల్లా సమగ్ర శిక్ష నుండి ఒక అధికారిని పరిశీలకుడిగా నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఓవి వీరారెడ్డి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు (సిఆర్పి/సిఆర్ఎంటి) కె సుధాకర్రావు, ఎస్ సతీష్ బాబు, జి శివశంకర్ రెడ్డి, ఎంవి రామిరెడ్డి, కె గ్లోరిరాణి, ఎస్ స్వరూపం, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది, ఎస్ సుబ్బారావు, జివి నరసింహారావు, బి ఆదినారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏపి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజును కలిసిన డాక్టర్ ఏలూరి

**పెద్దారవీడు, మే 30, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణ రాజును శుక్రవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో బిజేపి రాష్ట్ర నాయకులు డా.ఏలూరి రామచంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ముఖనయంగా ప్రకాశం జిల్లా వెనుకబాటుతనంపై విస్తృతంగా చర్చించామని ఏలూరి తెలిపారు. ప్రకాశం జిల్లాలో వెలుగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరాన్ని డిప్యూటీ స్పీకర్కు వివరించామన్నారు. సానుకూలంగా స్పందించిన రఘురామకృష్ణరాజు అవసరమైన మేర ప్రకాశం జిల్లా అభివృద్ధికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.ఈ సందర్భంగా విలువైన సమయాన్ని కేటాయించిన ఉప సభాపతి రఘురామకృష్ణరాజుకి డా. ఏలూరి రామచంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# అచ్చంపల్లిలో అట్టహాసంగా బండలాగుడు పోటీలు

**రాచర్ల, మే 30 ,ప్రభాతవార్త**


మండలంలోని ఒద్దులవాగు పంచాయితీ పరిధిలోని అచ్చంపల్లి గ్రామంలో శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ పట్టాభి రామస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట కుంభాభిషేకం మహోత్సవం సందర్భంగా శుక్రవారం ఎడ్ల బండలాగుడు పోటీలను కార్యనిర్వాహకులు గ్రామ పెద్దలు అట్టహాసంగా నిర్వహించారు. ఈనెల 29వ తేదీ నుండి 31వ తేదీ వరకు మూడు రోజులపాటు ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం బండలాగుడు పోటీలు నిర్వహించామని, ఈ పోటీల్లో మొత్తం ఏడు జతలు ఎడ్లు పాల్గొన్నాయని వారు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న ఎడ్లజతల్లో బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అత్తోట శిరీష చౌదరి ఎడ్లు తమ సత్తా చాటి మొదటి బహుమతి రూ.80వేలు దక్కించుకున్నాయి. ఈ బహుమతిని మార్కాపురం మాజీ శాసనసభ్యులు, గిద్దలూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి సహకారంతో విజేతకు అందజేయడం జరిగిందన్నారు. రెండో బహుమతి నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల మండలం అగ్రహారానికి చెందిన బోరెడ్డి కేశవరెడ్డి ఎడ్లు దక్కించుకోగా ఆ బహుమతి రూ.60వేలను ఈదుల నాగేశ్వరరెడ్డి (హెచ్ఎం) సహకారంతో విజేతకు అందించారు. మూడవ బహుమతి రూ.40వేలను గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం గ్రామానికి చెందిన గరికపాటి లక్ష్మయ్య చౌదరి ఎడ్లు గెలుపొందగా బహుమతిని గురక శ్రీనివాసరెడ్డి సహకారంతో విజేతకు అందజేశారు. ప్రకాశం జిల్లా పొట్లపాడు మండలం కూరపాడు గ్రామానికి చెందిన నుసుమ్ బైపురెడ్డి ఎడ్లు నాల్గవ బహుమతి రూ.30వేలను గెలుపొందగా ఆ బహుమతి సొమ్మును నరసరావుపేటకు చెందిన లింగారెడ్డి సహకారంతో విజేతకు అందించారు. ఐదవ బహుమతి రూ.20వేలను బాపట్ల జిల్లా సంతమాగులూరుకు చెందిన వజ్రాల తేజశ్రీ రెడ్డి ఎడ్లు దక్కించుకోగా ఆ బహుమతి సొమ్మును బిజ్జం రామభూపాల్ రెడ్డి సహకారంతో విజేతకు అందించినట్లు తెలిపారు. ఆరవ బహుమతి రూ.15వేలను సూర్యపేట జిల్లా కోదాడకు చెందిన పరశ్రీయాదవ్ డాక్టర్ హుస్సేన్ ఎడ్లు గెలుపొందగా దాత సూర్యవతి రెడ్డి సహకారంతో విజేతకు అందించారు. ఏడవ బహుమతి రూ.10వేలను నంద్యాల జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన చల్లా వెంకట హారిక ఎడ్లు గెలుపొందగా ఆ బహుమతి సొమ్మును మరో దాత సహకారంతో విజేతకు అందించినట్లు వారు తెలిపారు. ఎడ్ల పోటీల యాంకర్గా కె వెంకటరామిరెడ్డి వ్యవహరించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏదుల చంద్రారెడ్డి, తిరుపతి రెడ్డి, మోటాటి బాలకోటి రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కేశవరెడ్డి, సుదర్శన్ రెడ్డి, రవీంద్రా రెడ్డి, వై బాలనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాలో 36 మంది ఎంపిక




**సంతనూతలపాడు, మే30, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం ఎండ్లూరు డొంక వద్ద గల జిల్లా మహిళా ప్రాంగణంలో శుక్రవారం జరిగిన మోగా జాబ్ మేళాలో వివిధ ఉద్యోగాల నిమిత్తం 36 మందిని ఎంపిక చేశారు.స్కిల్ హబ్ మహిళా ప్రాంగణంలో రిలయన్స్ డిజిటల్, ఎస్బీఐ కార్డ్స్, శ్రీచెక హుందాయి, శ్రీరామ్ చిట్స్ ఇండియా ప్రైవేటు లిమిట్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,టాటా ఎలక్ట్రానిక్స్, తోషిబా అనే పది కంపెనీలతో మోగా జాబ్ నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాలో 74 మంది అజెండ్ అవ్వగా అందులో 36 మంది సెలెక్ట్ అయ్యారు. ఈ మెగా జాబ్ మేళాకి ముఖ్య అతిధులుగా ప్రకాశం జిల్లా డిస్టిక్ స్కిల్ దవలప్మెంట్ ఆఫీసర్ రవితేజ యాదవ్ హాజరైనటువంటి జాబ్ మేళాలను నిరుద్యోగ విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమంలో మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ అంజమ్మ, ప్రకాశం జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ షేక్ భాషా, మహిలా ప్రాంగణం అకౌంటెంట్ శాంతకుమారి, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ షేక్ భాషా, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిమెంట్ రహదారులలో నాణ్యత తనిఖీ



**బల్లికురవ, మే30, ప్రభాతవార్త**
మండలంలోని ఉప్పుమాగులూరు, సోమవరప్పాడు, అంబటి పూడి, వెలమవారిపాలెం, బల్లికురవ గ్రామ పంచాయతీలలో రూ.90లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంటు రహదారులు, సైడు కాలువల నిర్మాణాల నాణ్యతను శుక్రవారం అధికారులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో క్వాలిటీ కంట్రోల్ డిప్యూటీ ఈఈ శ్యాంప్రసాద్, విజిలెన్స్ ఏఈ సీహెచ్ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఏఈ మాధవరెడ్డిలు పాల్గొన్నారు.

## కత్తితో దాడి చేసిన నిందితుడిని వెంటనే అదుపులోకి తీసుకోవాలి

### - సీపీఎం నాయకుల డిమాండ్



**కనిగిరి, మే 30, ప్రభాతవార్త**
ఈనెల 28వ తేదీన జరిగిన కత్తితో దాడి చేసిన ఘటనలో గాయపడ్డ శాలిరెడ్డి కాలనీకి చెందిన షేక్ మౌలాలిని శుక్రవారం సీపీఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పీసీ కేశవరావు, పార్టీ నాయకుడు ఎస్.కే జబీరా పరామర్శించారు. ప్రస్తుతం మౌలాలి కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. సీపీఎం నాయకులు వెల్లడించిన వివరాల మేరకు మౌలాలి శాలిరెడ్డి కాలనీ నుంచి మోటారు బైక్‌పై వెళ్తుండగా, అభిలాష్ అనే వ్యక్తి అతనిపై కత్తితో దాడి చేశారు. ఈ ఘటన జరిగిన మూడు రోజులు గడిచినా నిందితుడిని పోలీసులు ఇప్పటికి అదుపులోకి తీసుకోకపోవడన్ని వారు తీవ్రంగా ఖండించారు. రోడ్డుపై నిందితులు స్వేచ్ఛగా సంచరిస్తుండగా, ప్రజల ప్రాణాలకు రక్షణ ఎలా ఉంటుంది..? అని నాయకులు ప్రశ్నించారు. మౌలాలిపై దాడికి పాల్పడిన అభిలాష్‌పై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని, తగిన శిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని వారు పోలీసు శాఖను డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించకపోతే, ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని కూడా నేతలు హెచ్చరించారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి, మే30, ప్రభాతవార్త**
డ్రైనేజీ కాలువల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం ద్వారా ఎక్కువ కాలం నిలబడి ప్రజలకు ప్రయోజనకరం చేకూరుస్తాయని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరి పట్టణంలోని ఎనిమిదవ వార్డులో డ్రైనేజీ కాలువల నిర్మాణపు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అప్పగించిన అభివృద్ధి పనులైన డ్రైనేజీ కాలువల పనులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. డ్రైనేజీ కాలువల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే వర్షాలు వచ్చి డ్రైనేజీ కాలువల్లో నీరు నిండిపోయి రోడ్లపై మురికి నీరు పారడం వల్ల సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా విష జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నదని ఆయన తెలియజేశారు. డ్రైనేజీ కాలువలు నాసిరకంగా ఉంటే ప్రజలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోబడతాయని కాంట్రాక్టర్ సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని ఆయన కాంట్రాక్టర్లకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ షరీఫ్ ఉద్దీన్, కాంట్రాక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

### - సీఐ శ్రీకాంత్‌బాబు





**నాగులుప్పలపాడు, మే30, ప్రభాతవార్త**
గ్రామాల్లో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్‌బాబు హెచ్చరించారు .నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలు గ్రామంలో ఈ మధ్య జరిగిన ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసుకు సంబంధించి గ్రామంలో శాంతి భద్రతల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఇరు వర్గాల వారితో ఎస్సై షేక్ రజియా సుల్తానా తో కలిసి శుక్రవారం సమావేశం నిర్వహించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీకాంత్‌బాబు మాట్లాడుతూ గ్రామంలో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. రెండు రోజుల క్రితం జరిగిన సంఘటనకు కారకులైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఏదైనా చిన్న చిన్న గొడవలు పెట్టుకుని గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారి మీద చర్యలు తీసుకుంటామన్నారు. రెండు కంటే ఎక్కువ నేరాల్లో పాల్గొన్న వారి మీద రౌడీ షీట్లు ఓపెన్ చేయబడునని సూచించారు. అనంతరం బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

## జూన్ 4న నిర్వహించే వెన్నుపోటు దినోత్సవంను జయప్రదం చేయండి



**నాగులుప్పలపాడు, మే30, ప్రభాతవార్త**
జూన్ 4న నిర్వహించే వెన్నుపోటు దినోత్సవాన్ని జయప్రదం చేయాలని వైసీపీ శ్రేణులకు బుల్లెట్ కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం మద్దిపాడు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడారు. జగనన్న ఆశయ సాధన కోసం మేరుగు నాగార్జున నాయకత్వంలో ముందుకు నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి రాచూరి పెద్దమ్మ తిరునాళ్ల మహోత్సవం






**సీఎస్‌పురం, మే30, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన సీఎస్‌పురం వడియరాజుల నగర్‌ని రాచూరి పెద్దమ్మతల్లి ఆలయంలో ఆలయ తిరునాళ్ల మహోత్సవాలు నేటి శనివారం నుండిజూన్ 5వ తేదీ వరకు 6 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. రాచూరి పెద్దమ్మ తల్లి తిరునాళ్ల ప్రతి 3 సంవత్సరాలకు ఒక సారి అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మొదటి రోజు 31వ తేదీ శ్రీ వెంకటేశ్వరస్వామి జలది ఉత్సవం, పూజలు, పొంగళ్లు, జూన్ 1వ తేదీ అంకాలమ్మ తల్లి జది ఉత్సవం, 2వ తేదీ గురప్పస్వామి పూజా కార్యక్రమాలు 3వ తేదీ పుట్టబంగారం తెచ్చుట, పూజలు, 4వ తేదీ చౌడమ్మ వారి పసుపు కుంకుమ తెచ్చుట, గ్రామోత్సవం 5వ తేదీ పొంగళ్లు గండదీపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిరునాళ్లను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ కోరారు.

## పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ పూజల్లో పాల్గొన్న ఇన్‌ఛార్జీ డాక్టర్ దద్దాల





**సీఎస్‌పురం, మే 30, ప్రభాతవార్త**
మండలంలోని గుంతచెన్నంపల్లి గ్రామంలో గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం రెండు రోజులుగా జరుగుతోంది. ఈ సందర్భంగా శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ, గ్రామోత్సవం పూజల్లో వైఎస్సార్‌సీపీ కనిగిరి ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయదవ్, పలువురు వైసీపీ నాయకులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ, స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి వెంకటయ్య, పార్టీ జిల్లా టీయూసీ అధ్యక్షులు మితికాల గురవయ్య, సర్పంచ్ ఎం.భానుతేజ, మన్నేపల్లి పెద్దన్న, అటేలయ్య, మిరియం వెంకటేశ్వర్లు, గిద్దాల మాలకొందయ్య, తిరుమలయ్య, కొత్త శ్రీనివాసులు, నాగేశ్వరరావు, తిరుమలయ్య, కలిగిరి శ్రీరాములు, బండి పద్మనాభం, బుర్రాల పార్థసారధి, కొత్త వాసు, వీరయ్య, గొబ్బిళ్ళ శ్రీనివాసులు, తమ్మినేని శివరామిరెడ్డి, ప్రభాకర్, ఈర్ల శ్రీను, మోటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీతారామస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బైరెడ్డి, బోయిళ్ళ



**కనిగిరి, మే30, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని లక్ష్మీ నరసాపురం గ్రామంలో శుక్రవారం సీతారామస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, బోయిళ్ల నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారామస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు పోలు సుధాకర్‌రెడ్డి సారధ్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో లక్ష్మీ నరసాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ మన్నేపల్లి విజయ శేఖర్, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, గవిరెడ్డి రమణారెడ్డి, గవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఇల్లూరి శ్రీనివాసులురెడ్డి, బోయిళ్ళ తిరుపతిరెడ్డి, గవిరెడ్డి శ్రీదేవి, గ్రామస్తులు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.

## దేవాలయాల నిర్వాహకులకు పోలీసుల సూచనలు



**కొండపి, మే 30, ప్రభాతవార్త**
కొండేపి మండలంలో పేరు ఎన్నిక కలిగిన దేవాలయాల్లో నిర్వాహకులకు, ఆలయ పూజారులకు పోలీసులు తగు సలహాలు, సూచనలు అందించారు. ఇటీవల మండలంలోని పెట్లూరులోని పురాతన ఆలయంలో చోరీ జరిగి దేవుని విగ్రహాలకు సంబంధించిన ఆభరణాలు చోరీకి గురయ్యాయి. ఇలాంటి సంఘటనలు జరగకుండా నివారించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా కొండపి సిఐ తన సిబ్బందితో ఆలయాలను పరిశీలించి పలు జాగ్రత్తలు, సూచనలు వారికి అందించారు. కె ఉప్పలపాడులో ఉన్న శివాలయాన్ని పరిశీలించి ఆలయంలో బంగారు ఆభరణాలు ఉంటే వాటిని బ్యాంకు లాకరులో భద్రపరచుకోవాలని, విలువైన వస్తువులను జాగ్రత్తగా ఆలయంలో దాచుకోవాలని అదేవిధంగా ఆలయంలో పలు చోట్ల సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ పెద్దలు, ఆలయ పూజారులకు సూచనలు అందించారు.

## దర్శిలో బాలోత్సవం ఘనంగా ప్రారంభం

### - రేపు మ్యాజిక్ రామన్ ప్రదర్శన





**దర్శి, మే30, ప్రభాతవార్త**
విజ్ఞానం, వినోదం, మానసిక వికాసం లక్ష్యంగా చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 15 సంవత్సరాల బాల, బాలికలకు శిక్షణ ఇస్తున్నామని బాలోత్సవం రాష్ట్ర నాయకురాలు కంకణాల రమాదేవి అన్నారు. ఈ రోజు నుంచి 3 రోజుల పాటు సుందరయ్య భవనంలో జరిగే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలకు అవసరమైన సామాజిక విజ్ఞానం, మానసిక వికాసం పెంపొదక చిన్న, చిన్న విషయాలకే ఒత్తిడికి తట్టుకోలేక ఆవేదనతో ఆత్మహత్యలు, కక్షలు పెరుగుతున్నాయని సామాజిక చైతన్యం కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బాల బాలికలకు బాలోత్సవం పేరుతో పెద్ద ఎత్తున సంస్కృతిక కార్యక్రమాలు జరుపుతున్నామని దర్శిలో పెద్ద సంఖ్యలో హాజరైన బాలలకు అభినందనలు తెలిపారు. ఝాన్సీ నర్సింగ్ హోమ్ డాక్టర్ బి.కోటిరెడ్డి రిబ్బన్ కట్ చేసి పాటతో ప్రారంభించి చిల్డ్రన్స్ క్లబ్ దర్శి వారు చిన్న పిల్లలకు ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం పిల్లల మానసిక వికాసానికి ఉపయోగడపతాయని, ప్రశ్నించడం నేర్చుకున్నప్పుడే విజ్ఞానం పెరుగుతుందని అన్నారు. ఈ రోజు రాష్ట్ర నాయకులు కే.రమాదేవి, సీహెచ్ వినోద్, దర్శి ఉపాధ్యాయురాలు నాగ స్రవంతి, ప్రజా నాట్యమండలి నాయకలు ఉప్పు మోహన్‌రావు, దేశభక్తి గీతాలు, మ్యాథ్స్ ట్రిప్స్, ఆటలు, ఇంగ్లీష్ పద్యాలు, నీతి కథలు, పేపర్ క్రాఫ్టింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. రేపు ఉదయం 9గంటల నుంచి సైన్స్ మ్యాజిక్ ప్రదర్శన శిక్షణ, నృత్యాలు, పాటలు ఉంటాయని ఒంగోలు నుంచి ఇంద్రజాల ప్రదర్శకులు రామన్ హాజరవుతారని నిర్వాహకులు కేవీ పిచ్చయ్య, ఈమని నాగేశ్వరరావు, ఆదినారాయణ తెలిపారు.

## యోగా శిక్షణా తరగతులు



**చీరాల, మే30, ప్రభాతవార్త**
యోగాంధ్ర క్యాంపెయిన్ 2025 ఇంటర్నేషనల్ డే ఆఫ్‌యోగా కార్యక్రమంలో భాగంగాఈనెల 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగా ఫర్ ఒన్ ఎర్త్ ఒన్ హెల్త్ థీమ్‌తో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో యోగ గురువులచే చీరాల పురపాలక సంఘ అంబేద్కర్ భవనం నందు యోగా శిక్షణా ఉద్యోగులకు, సచివాలయ సిబ్బందికి,ప్రజలకు నిర్వహించారు. యోగా చేయుట వలన శారీరక, మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యంగా జీవించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్‌సయ్యద్‌అబ్దుల్ రషీద్,అసిస్టెంట్ ఇంజనీర్ గీతాశ్రీ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఛలో విజయవాడ జయప్రదం చేయండి

### - ఏపీజీఈఏ



**వేటపాలెం, మే30, ప్రభాతవార్త**
చీరాల ఇరిగేషన్ ఆఫీస్ నందు జూన్5వ తేదీన తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి పసుమర్తి శ్రీనివాసరావు తెలియజేశారు. ఏపీజీఈఏ రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ ప్రస్తుతం ఉద్యోగులు ఎదుర్కొంటున్న 14 ప్రధానమైన డిమాండ్లపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల 3వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం విజయవాడలో ఏర్పాటు చేయడం జరిగింది. ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల తాలూకా ప్రెసిడెంట్ వినోద్, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్



**చీరాల, మే30, ప్రభాతవార్త**
చీరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించి కన్సన్ డిపార్టుమెంట్స్‌కు పంపించి త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సుమారుగా 85 అర్జీలు రాగా పెన్సన్ 21 అర్జీలు, ఇళ్ల స్థలాలు 49 అర్జీలు, ఇతర సమస్యలు 15 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, గంజి పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు గుర్తింపు కార్డులు అందజేత



**చీరాల, మే30, ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆగష్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసులు దినోత్సవం రోజు బాపట్ల జిల్లాలోని యానాదులు తీర ప్రాంతంలోని 8 మండలాల్లో చేపలు వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్నారు. వీరికి జిల్లాలో ఎటువంటి మత్స్యకార సొసైటీలు లేనందున స్థానిక చీరాల ఎమ్మెల్యే సహకారంతో చీరాల నియోజకవర్గంలోని యానాదుల కు నూతన మత్స్యకార సొసైటీలు ఏర్పాటుతో పాటు గుర్తింపు కార్డులను ఇవ్వాలని అధికారులతో మాట్లాడి చొరువ చూపడం జరిగింది. గుర్తింపు కార్డులు చీరాల పార్టీ ఆఫీసులో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చేతుల మీదుగా జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుమలశెట్టి ఆధ్వర్యంలో ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీరాల ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్‌రావు, ఎక్స్ ఎంపపీ నాదెండ్ల కోటేశ్వరరావు, ఏసుదాసు, నాదెండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీభత్సం సృష్టించిన చైన్‌స్నాచర్లు

**దర్శి, మే30, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా దర్శి మండలంలోని తూర్పు వీరాయపాలెం గ్రామంలో శుక్రవారం చైన్ స్నాచర్ల బీభత్సం సృష్టించారు. తెల్లవారుజామున ఇంట్లో నిద్రిస్తున్న పద్మ అనే మహిళ మెడలోని రెండు సవర్ల చైన్‌ను ఎత్తుకెళ్లిన దుండగులు. అంతే కాకుండా మరో గంట వ్యవధిలో ఇంటి బయట నిద్రిస్తున్న మరో మహిళ మెడలోని రెండున్నర సవర్ల చైన్‌ను ఎత్తుకెళ్లారు. దీంతో గ్రామంలోని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దీంతో హుటాహుటీన ఎస్ఐ ఎం.మురళి పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## సీతారామస్వామి ధ్వజస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి





**ముండ్లమూరు, మే30, ప్రభాతవార్త**
మండలంలోని వేంపాడు గ్రామంలో శుక్రవారం సీతారామస్వామి గుడి ధ్వజస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని దేవుని ఆశీర్వాదాలు అందుకున్న దర్శి ఎమ్మెల్యే వైసీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్థానిక ప్రజల తోటి నాయకుల తోటి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ టి.రత్నరాజు, వైసీపీ కన్వీనర్ చింత శ్రీనివాసులురెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి సూదిదేవర అంజయ్య, వైసీపీ నాయకులు పాలడుగు చిరంజీవి, మేదరమెట్ల వీరయ్య చౌదరి, బోడపాటి వసంత తదితరులు పాల్గొన్నారు.

## వైద్యభాగంలో నాలుగు పంచాయతీలకు అవార్డులు



**ముండ్లమూరు, మే30, ప్రభాతవార్త**
మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని నలుగురు సర్పంచ్‌లకు వైద్య సేవలు అందించినందుకు టీబీ ముక్తి పంచాయతీ కార్యక్రమంలో వారికి జిల్లా కలెక్టర్ ఒంగోలులో సర్టిఫికేట్లు, మెమోంటోలు ప్రధానం చేశారు. డీఎంహెచ్ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, టీబీ ఫోగ్రామం అధికారి శ్రీవాణి వైద్యుల సమక్షంలో ఈ కార్యక్రమంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈదర సర్పంచ్ పద్మావతి, అదే విధంగా బొప్పూడివారిపాలెం సర్పంచ్ వై.అంజమ్మ, నాయుడుపాలెం సర్పంచ్ గొర్రె శ్రీదేవి, అదే విధంగా భీమవరం సర్పంచ్ సుజాతలు పాల్గొని సన్మానం పొందారు. వీరిని డాక్టర్ సీహెచ్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ బి.మధు, శంకర్, మారెళ్ళ వైద్యాధికారులు, సిబ్బంది అభినందించారు. వీరికి జిల్లా జాయింట్ కలెక్టర్ సమక్షంలో మెమోంటోలు ప్రధానం చేశారు.

## ఖరీఫ్ సాగుకు రైతులు సన్నద్ధం కావాలి

### - కేవీకే నోడల్ ఆఫీసర్ టి.మానస



**ముండ్లమూరు, మే30, ప్రభాతవార్త**
ముండ్లమూరు మండలంలోని పోలవరం, శంకరాపురం గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ఫ్రీ ఖరీఫ్ కార్యక్రమాన్ని కేవీకే నోడల్ ఆఫీసర్ టి.మానస ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్‌కు రైతులు ఏ విధంగా శాస్త్రవేత్తల సలహాలతో సన్నద్ధమవాలో తెలిపారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికి చేయూత అందించే విధంగా రకాల పథకాల గురించి ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. భూసార పరీక్షలను ఖరీఫ్ సాగుకు ముందే చేయించుకుని ఖరీఫ్ సాగుకు సన్నద్ధమయ్యే రైతులు ముందుగా వారి వారి పొలాలను లో దుక్కులు చేపట్టాలని తద్వారా భూమి నుండి ఆశించే వేరుకుళ్ళు తెగుళ్ళ నుండి పంటలు రక్షించుకోవచ్చని, అంతే కాకుండా కలుపును కూడా సమర్ధవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. అదే విధంగా వరిలో వచ్చే ఉల్లికోడు, మొక్కజొన్నలో కత్తెరపురుగు, కందిలో కాయ ఈగ, మారుకా మచ్చల పురుగు నివారణకు సస్యరక్షణ , యాజమాన్య పద్ధతులను వివరించారు. దర్శి ఏడీఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఈ పంట నమోదు, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే వివిధ పథకాల వివరాలను తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి మహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న భూములలో ఫారెస్ట్ జాతికి లేదా ఉద్యానవన పంటలను సాగు చేయడం వల్ల భూతాపాన్ని తగ్గి, వర్షాలు సకాలంఒల కురవడానికి దోహదపడుతుందని తెలిపారు.దీనితో పాటు భూమిలో సేంద్రియ కర్బనం పెరగడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. రైతులకు 50శాతం సబ్సిడీలో పచ్చిరొట్టె ఎరువులకు సంబంధించిన విత్తనాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఉద్యానవన అధికారి డాక్టర్ ఎం.రవి వెంకన్న బాబు మాట్లాడుతూ ఈ గ్రామాలలో ఏఏ పంటలు అనుకూలంగా ఉంటాయి,ఏ పంటలను సాగు చేసుకోవాలి, వాటిలో యాజమాన్య పద్ధతులను ఎలా చేపట్టాలో తెలియజేశారు. అదే విధంగా ఏ ఉద్యాన పంటలకు సబ్సిడీ వస్తుంది, అవి ఎవరికి వర్తిస్తాయో తెలియజేశారు. వి.శేషమ్మ, ఏవో, డీఆర్‌సీ మాట్లాడుతూ రైతులకు వివిధ సీజన్‌లలో అవసరమైన రైతు శిక్షణా కార్యక్రమాలను అందజేస్తామని తెలియజేశారు. అదే విధంగా ఆయా అనుబంధ శాఖల అధికారులు ఈ కార్యక్రమం ద్వారా వారు అందించే సేవలను గురించి రైతులకు క్లుప్తంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు స్వయంగా వారి వారి సమస్యలను నేరుగా అధికారులకు వివరించి వారి సమస్యలకు పరిష్కారాన్ని పొందగలిగారు. ఈ కార్యక్రమంలో పోలవరం గ్రామ సర్పంచ్ లీలమ్మ, వీఏఏ, వివిధ అనుబంధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం - ఎంపీడీఓ సునీత



**ముండ్లమూరు, మే30, ప్రభాతవార్త**
యోగాతో ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని ఎంపీడీఓ పి.సునాత తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక ముండ్లమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పి.సునీత ఆధ్వర్యంలో 70 మందికి యోగా శిక్షణా తరగతులు నిర్వహించబడ్డాయి. యోగా శిక్షకులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల వ్యాయామా ఉపాధ్యాయుల చే ఉద్యోగులకు, ప్రజలకు యోగాంధ్ర అవగాహన కార్యక్రమం జరుపడింది. ఈ సంద్భంగా యోగా శిక్షకులు మాట్లాడుతూ సెల్ ఫోన్ వినియోగం పెరిగి ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, అందువలన ప్రతి రోజు కొంత సేపు యోగా చేయాలన్నారు. ఎంత ఒత్తిడి ఉన్న ప్రజలు క్రమం తప్పకుండా యోగా,వాకింగ్ చేయాలన్నారు. అనంతరం ఉద్యోగులు, ప్రజలచే యోగసనాలు చేయించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ఆర్.జనార్ధన్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులు, భారత్ గ్యాస్ రికార్డులు పరిశీలించిన తహశీల్దార్

### - ఎల్.లక్ష్మీనారాయణ



**ముండ్లమూరు,మే30, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన మండలంలని పెట్రోల్ బంకులను, బారత్ గ్యాస్ ఆఫీస్ రికార్డులను తహశీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పెట్రోల్ బంకులో డీజిల్, పెట్రోల్ నాణ్యతను, క్యాంటిటీని పరిశీలించారు. శ్రీవైష్ణవి భారత్ గ్యాస్ ఆఫీసులోగ్యాస్ పంపిణీకి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పెట్రోల్ బంకులలో కల్తీ జరిగిన అధిక ధరలకు పెట్రోల్ డీజిల్ అమ్మకాలు చేసిన ,కొలతలు తేడాలు ఉన్నట్లు ఫిర్యాదులువస్తే చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం గ్యాస్ వినియోగదారులకు అందజేసే ఉచిత గ్యాస్‌ను లబ్ధిదారులందరికి సక్రమంగా అందేలా చూడాలని ,గ్యాస్ ప్రభుత్వ ధర కంటే అధికంగా అమ్మకాలు చేస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సుజాత,పెట్రోల్ బంకు యజమానులు వెంకటరావు, బోడపాటి బ్రహ్మేశ్వరరావు, మేనేజర్ బి.హనుమంతరావు పాల్గొన్నారు.


## టీబీ రహిత పంచాయతీల సర్పంచ్‌లకు అవార్డులు



**సీఎస్‌పురం, మే30, ప్రభాతవార్త**
టీబీ రహిత గ్రామ పంచాయతీలుగా మండలంలోని ఆరివేముల గ్రామ పంచాయతీ ఎన్నికైంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాయలంలో ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలో గతంలో జిల్లా వైద్య అధికారులు చేసిన సర్వేలో టీబీ రహిత పంచాయతీలుగా ఎన్నికైన ఆరివేముల పంచాయతీకి సంబంధించి సర్పంచ్ సన్నపురెడ్డి రాధా రుక్మిణమ్మ తరుపున సన్నపురెడ్డి ప్రకాష్‌రెడ్డిలకు జేసీ రోణంకి గోపాలకృష్ణ టీబీ ముక్తభారత్ అభిమాన్ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు సర్పంచ్‌లను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# జెకె అభివృద్ధిని ఎవ్వరూ అడ్డుకోలేరు..!

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**జమ్ము, మే 30:** జమ్ముూకశ్మీర్‌లో ప్రారంభమైన అభివృద్ధి ఎలాంటి అవాంతరాలు ఎదురైనా కొనసాగుతుందని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా ఉద్ఘాటించారు. భారత్‌కు హాని తలపెట్టాలని చూసిన వారికి తగిన రీతిలో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. ఫూంచ్ జిల్లాలో పర్యటించిన అమిత్ షా, పాకిస్థాన్ దాడుల్లో దెబ్బతిన్ని ప్రాంతాలను పరిశీలించారు. ఈ దాడుల్లో మరణించినవారి కుటుంబాలను పరామర్శించిన అమిత్ షా వారికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు. అనంతరం బాధిత కుటుంబాల్లోని యువకులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. పాక్ దాడుల సమయంలో కశ్మీరీ పౌరులు, అధికారులు చూపిన ధైర్యం, దేశభక్తి దేశానికి మరింత బలాన్నిచ్చాయని అమిత్ షా పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రాంతాలకు కేంద్రం త్వరలోనే పునరావాస ప్యాకేజీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దాడుల సమయంలో పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో రాష్ట్ర అధికార యంత్రాంగం చురుకుగా పనిచేసిందని అమిత్ షా ప్రశంసించారు. జమ్ముూకశ్మీర్ అభివృద్ధి ఆగిపోవడం కానీ, నెమ్మదించడం కానీ జరగదు. 2014లో ఎంత వేగంతో అభివృద్ధి ప్రారంభమైందో, అంతే వేగంతో కొనసాగుతుంది. నరేంద్ర మోడీ ప్రధాని అయ్యాక బంకర్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. దాదాపు 9,500పైగా బంకర్లు నిర్మించాం. బంకర్లు ఆ మూడు రోజుల్లో పౌరుల ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర పోషించాయి. పెద్దసంఖ్యలో మరిన్ని బంకర్లను భారత ప్రభుత్వం నిర్మిస్తుంది. వీటి సాయంతో ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రజలను కాపాడగలమని హోం మంత్రి అన్నారు. పాక్ దురాక్రమణలను సమర్థవంతంగా అడ్డుకున్న బీఎస్ఎఫ్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రశంసించారు. బీఎస్ఎఫ్ దెబ్బకు జమ్ముూకశ్మీర్ సరిహద్దుల్లోని 118కిపైగా శత్రు స్థావరాలు ధ్వంసం అయ్యాయని ఆయన అన్నారు. అంతేకాదు పాక్‌కు చెందిన నిఘా నెట్‌వర్క్‌ను బీఎస్ఎఫ్ కూల్చేసిందని, దానిని మరమ్మత్తు చేయడానికి చాలా (45) సంవత్సరాలు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అమిత్ షా మొదటి సారిగా జమ్ముూకశ్మీర్‌లో రెండు రోజుల పర్యటన చేపట్టారు. జమ్ముకశ్మీర్ భద్రతా పరిస్థితిని, అమర్‌నాథ్ యాత్ర సంసిద్ధతను సమీక్షించారు. పాకిస్థాన్ దాడులకు గురైన వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్‌ను అమిత్‌షా ప్రశంసించారు. బీఎస్ఎఫ్ భారతదేశపు మొదటి రక్షణ శ్రేణిగా పనిచేస్తుంది. ఎడారులు, పర్వతాలు, అడవులు సహా అత్యంత కఠినమైన భూభాగాల్లో అచంచలమైన అంకిత భావంతో బీఎస్ఎఫ్ పనిచేస్తోంది. భారత సరిహద్దులపై ఏ రకమైన దాడి జరిగినా, అది వ్యవస్థీకృతమైనా, అసంఘటితమైనా, రహస్యమైనా, బహిరంగమైనా సరే మొదట దానిని ఎదుర్కొనేది బీఎస్ఎఫ్ జవాన్లే. వారి శౌర్యం, త్యాగం ప్రశంసనీయమని అమిత్ షా కొనియాడారు.




## ప్రభుత్వ ఇంజినీర్ ఇంట్లో ఆదాయానికి మించి ఆస్తులు

# విజిలెన్స్ తనిఖీతో నోట్లకట్టలు బయటకు విసిరిన అధికారి!

**భువనేశ్వర్, మే 30:** ఒక ప్రభుత్వ ఇంజినీర్ ఇంట్లో ఆదాయానికి మించి ఆస్తులు బయట పడ్డాయి. విజిలెన్స్ అధికారులు రావడంతో కంగుతిన్న అధికారి ఏం చేయాలో పాలుపోక నోట్లను కట్టలను బయటకు విసిరాడు. ప్రత్యక్ష సాక్షుల సమక్షంలో కిటికీ నుంచి విసిరిన నగదును అధికారులు రికవరీ చేశారు. ఈ సోదాల్లో భాగంగా రూ.రెండు కోట్లకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి చెందిన మొత్తం ఏడు ప్రాంతాల్లో జరిగిన సోదాల్లో 20 మంది అధికారులు పాల్గొన్నారు. వారు నోట్ల కట్టలు లెక్కపెడుతోన్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి.

# పాక్‌కు సిమ్‌కార్డులు సరఫరా చేస్తున్న రాజస్థాన్ వాసి అరెస్టు

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ భారత్‌లో చేస్తున్న గూఢచర్యం తవ్వేకొద్దీ బయట కొస్తోంది. దేశంలో విధ్వంసం సృష్టించడమే లక్ష్యంగా భారత పౌరులనే టార్గెట్ చేసుకుని నెట్‌వర్క్ నడుపుతున్నది. వివిధ ప్రలోభాలకు గురిచేసి తన దారిలోకి తెచ్చుకుని ఇండియన్ ఆర్మీ, సైనిక స్థావరాల రహస్యాలను చేజిక్కించుకుంటున్నది. 'పహల్గామ్' ఉగ్రదాడి తర్వాత భారత్‌లో ఉంటూ పాక్‌కు సహకరిస్తున్నవారిపై ప్రభుత్వం నిఘా సారించింది. ఇలా దాయాది వలలో చిక్కుకున్న వాళ్లు ఒక్కొక్కరుగా బయటపడుతున్నారు. తాజాగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్(ఐఎస్ఐ)కు అక్రమంగా భారత సంస్థలకు మొబైల్ సిమ్ కార్డులను సరఫరా చేస్తున్న రాజస్థాన్‌కు చెందిన కాసిమ్ అనే వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. డీగ్ జిల్లాలోని గంగోరా గ్రామానికి చెందిన కాసిమ్ (34) రెండుసార్లు పాకిస్తాన్‌కు వెళ్లాడని దాదాపు 90 రోజులపాటు అక్కడే ఉన్నాడని అధికారులు తెలిపారు. మొదట 2024 ఆగస్టులో, అనంతరం 2025 మార్చిలో పాక్‌కు వెళ్లాడని చెప్పారు. ఈ సందర్భంగా పాక్ గూఢచారి సంస్థ ఇంటర్‌సర్వీసెస్ ఇంటెలిజెన్స్(ISI) అధికారులను కలిసినట్లు అనుమాలున్నాయని ఒక సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. భారత సైన్యంతోపాటు ప్రభుత్వ సంస్థలకు చెందిన కీలక సమాచారాన్ని సేకరించడానికి భారత మొబైల్ నంబర్లను దుర్వినియోగం చేస్తున్నాడని స్పెషల్ సెల్‌కు నిఘా సమాచారం అందింది. ఆయన మొబైల్ సిమ్ కార్డులను భారత్‌లో కొనుగోలు చేసి, ఇక్కడి పౌరుల సహాయంతో సరిహద్దు మీదుగా పాక్‌కు పంపాడనే ఆరోపణలున్నాయని తెలిపారు. తమకు అందిన ఇన్‌పుట్ మేరకు చట్టప్రకారం



కాసిమ్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పార్లమెంటులో తమిళ ప్రజల వాణి వినిపిస్తా

## స్టాలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కమల్‌హాసన్



**చెన్నై, మే 30:** మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత పార్టీ నేత కమల్ హాసన్ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయంలో వీరిద్దరూ సమావేశమయ్యారు. తన పార్టీకి రాజ్యసభ సీటు కేటాయించడం పట్ల కమల్ హాసన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన దేశానికి డీఎంకే పొత్తు అవసరం ఉందని వ్యాఖ్యానించారు. అందుకే తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. స్టాలిన్ ఆహ్వానం మేరకు కమల్ ఆయనను కలిశాను. రాజ్యసభ నామినేషన్ కోసం సలహాలు ఇచ్చారు. త్వరలోనే నామినేషన్ కోసం ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. నా గొంతు తొలిసారిగా రాజ్యసభలో వినిపించబోతుంది. తమిళనాడు హక్కుల కోసం రాజ్యసభలో నా గొంతును వినిపిస్తాను. వివాదస్పద కన్నడ వ్యాఖ్యలపై తాను క్షమాపణలు చెప్పబోనని మరోసారి స్పష్టం చేశారు. తాను చెప్పినదాంట్లో తప్పు లేదని వాస్తవమేనన్నారు. కావాలనే దీనిని రాజకీయం చేస్తున్నారని తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ ప్రజలు తన ప్రేమను అర్థం చేసుకుంటారని చెప్పారు. ఇప్పటికే తాను అనేక బెదిరింపులను ఎదుర్కొన్నానని, ప్రజాస్వామ్య దేశంలో చట్టంపై నమ్మకం ఉందన్నారు. త్వరలో తమిళనాడులో ఖాళీ కానున్న ఆరు రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఆరుగురు రాజ్యసభ సభ్యుల పదవీలం 2025 జూలై 25న ముగియనుంది. ఈ నేపథ్యంలోనే నామినేషన్ల దాఖలు ప్రక్రియ జూన్ 2న ప్రారంభమవుతుంది.

ఆరు సీట్లకు గానూ 4 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ఇప్పటికే డీఎంకే ప్రకటించింది. అందులోనే ఒక స్థానానికి మిత్రపక్షమైన ఎంఎన్ఎంకు కేటాయించింది. ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా ఉన్న న్యాయవాది విల్సన్‌కు డీఎంకే మరోసారి అవకాశం ఇచ్చింది. మిగిలిన రెండు స్థానాలకు ఎస్ఆర్ శివలింగం, రుక్కయ్య మాలిక్ అలియాస్ కవిగ్నార్ సల్మాను కేటాయించినట్లు ప్రకటనలో తెలిపింది. ఈ క్రమంలోనే అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన మక్కల్ నీది మయ్యం పార్టీ కమల్ హాసన్‌ను రాజ్యసభకు ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకుంది.

# రాజ్యసభ సభ్యులకు 'స్మార్ట్' కంప్యూటర్లు!

**న్యూఢిల్లీ, మే 30:** రాజ్యసభ సభ్యులకు కంప్యూటర్ పరిజ్ఞానం మరింత పెంపొందించేదిశగా సెక్రటేరియట్ చర్యలుచేపట్టింది. ఛైర్మన్‌జ గదీప్ ధన్‌ఖడ్‌సూచనలమేరకు కేంద్రం కొత్త ప్రతిపాదనలు మంజూరు చేసింది. వీటివల్ల ఇపుడు రాజ్యసభ సభ్యులు తమ విధులు మరింత వేగంగా నిర్వర్తించుకునేందుకువీలుగా వారికి స్మార్ట్ గాడ్జెట్లు అందుతున్నాయి. వీటితోపాటు స్మార్ట్ టివిలు, స్మార్ట్ ప్రొజెక్టర్లు వేరబుల్స్ ఇతర గాడ్జెట్లు కూడా వారికి సమకూరుతున్నాయి. కంప్యూటర్ సామగ్రి కొనుగోలుకోసం ప్రత్యేకించి ఏర్పాటుచేసిన ప్రత్యేకపథకం కింద వీరికి ఈసామగ్రిని అందిస్తున్నారు. ఈనెల 23వ తేదీనే ఇందుకు సంబంధించిన సమావేశం జరి గింది. కంప్యూటర్ సామగ్రి మొత్తం రాజ్యసభ సభ్యులకు



అందుబాటులోకి వస్తుంది. ఎన్నికైన, నామినేటెడ్ రాజ్యసభసభ్యులు మూడేళ్లకు మించి కొనసాగేవారికి రెండులక్షల రూపాయలు కేటాయిస్తారు. అలాగే రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల్లో వచ్చిన ఎంపిలకు రూ.1.50 లక్షలు కేటాయిస్తారు. అదనంగా మూడేళ్లపాటు ఎంపిలకు లక్షరూపాయలు చొప్పున అందు బాటులోకి వస్తాయి. రాజ్యసభ సభ్యులకు ఇప్పటికే డెస్కుటాప్ కంప్యూటర్, లాప్‌టాప్, పెన్‌డ్రైవ్, ప్రింటర్, స్కానర్, యుపిఎస్, స్మార్ట్‌ఫోన్ వంటివి అందుతున్నాయి. ఇపుడు కొత్తగా స్మార్ట్ టివిలు, స్మార్ట్ డిస్‌ప్లేలు, స్మార్ట్ ప్రొజెక్టర్లు, పోర్టబుల్‌ప్రొజెక్టర్‌స్క్రీన్‌లు కూడా ఇస్తారు. టాబ్ కంప్యూటర్లు, కీబోర్డులు, స్మార్ట్ స్పీకర్లు, వేరబుల్స్ అంటే స్మార్ట్ వాచ్‌లు వంటివి అందుబాటులోకి వస్తాయి. వీటితోపాటే యాంటివైరస్ సాఫ్ట్‌వేర్,స్పీకర్లు, హెడ్‌ఫోన్, మైక్రోఫోన్, వెబ్‌కామ్, బ్లూటూత్ హెడ్‌సెట్, ఎయిర్‌పాడ్స్ వంటివికూడా అందిస్తారు.

## పంజాబ్‌లో బాణాసంచా తయారీ యూనిట్‌లో పేలుడు

# 5గురు మృతి, 25 మందికి గాయాలు

**అమృత్‌సర్, మే 30:** పంజాబ్‌లో రాష్ట్రంలోని ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు జరిగింది. ఈ పేలుడులో 5 మంది మృతి చెందగా, 25 మందికి పైగా కార్మికులు గాయపడ్డారు. ముక్త్‌సర్ సాహిబ్ జిల్లాలోని లంబి నియోజకవర్గం పరిధిలోని సింఘే వాలాఫరీద కోట్ కోట్లిలో ఈప్రమాదం జరిగింది. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం, ఈ పేలుడు జరిగిన చోట అక్కడ రెండు క్రాకర్ యూనిట్లు ఏర్పాటు చేశారు. ఒక యూనిట్‌లో క్రాకర్లు తయారు చేసి, మరో యూనిట్‌లో క్రాకర్లు ప్యాక్ చేస్తారు. అయితే క్రాకర్లు తయారు చేసే చోట ఈ పేలుడు జరిగింది. పేలుడు కారణంగా భవనం కూలిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మకులు మృతి చెందారు. కొంత మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. అనంతరం కొందరిని సివిల్ ఆసుపత్రికి, మరికొందరిని ఎయిమ్స్‌కి తరలించారు. ఎస్ఎస్‌పి అఖిల్ చౌదరి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాణసంచా కర్మాగారంలో అర్ధరాత్రి 1 గంటల సమయంలో పేలుడు జరిగింది. ఈ ఫ్యాక్టరీలో 4550 మంది వరకు వలస కార్మికులు పనిచేస్తున్నారు. వారందరికీ ఆ ఫ్యాక్టరీ లోపల వసతి ఉంది.



పేలుడులో ఐదుగురు కార్మికులు మృతి చెందారు. గాయపడిన 2025 మంది కార్మికులను బయటికి తీసుకువచ్చి ఆసుపత్రికి తరలించాం. ఇంకా కొంత మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. వారిని బయటకు తీసుకురావడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయని డిఎస్‌పి జస్పాల్ సింగ్ చెప్పారు. నేను ప్యాకింగ్ పని చేస్తాను. మేము ప్యాకింగ్ చేసిన తర్వాత నిద్రపోయాము. అకస్మాత్తుగా వెనుక నుంచి పెద్ద శబ్దం వినిపించింది. వెంటనే పరిగెత్తి బయటకు వెళ్లి చూసే సరికి భవనం కూలిపోయింది. ఆ సమయంలో చాలా మంది కార్మికులు శిథిలాల చిక్కుకున్నారు. 25 మందికి పైగా కార్మికులు లోపల పనిచేస్తున్నారు. ఆ కార్మికులందరూ వలస వచ్చిన వారేనని కార్మికుల్లో కొందరు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, ఫ్యాక్టరీ యజమాని టార్సేమ్ సింగ్ తన భార్య పేరుతో ఫ్యాక్టరీ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇంకా లైసెన్స్ రాలేదు. అతను అనధికారికంగా ఫ్యాక్టరీని ప్రారంభించారు. దీనితో అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# భారత్‌దాడులు ఆపాలని ప్రపంచదేశాలకు మొరపెట్టుకున్న పాక్

## ఐఎన్ఎస్ విక్రాంత్ వద్ద రక్షణమంత్రి రాజ్‌నాథ్

**న్యూఢిల్లీ, మే 30:** భారత నౌకాదళానికి చెందిన విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను శుక్రవారం కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సందర్శించారు. అక్కడి అధికారులతో మాట్లాడిన తర్వాత మంత్రి మాట్లాడుతూ మనదేశం శక్తివంతమైన దాడులుచేయడంతో భారత్‌ను ఆపాలని పాకిస్థాన్‌ప్రపంచదేశాలను వేడుకుంది. మనం నంబందనలప్రకారం సైనిక చర్యలను ఆపేశామని రాజ్‌నాథ్ అన్నారు.ఆపరేషన్ సమయంలో నావికాదళం పాత్ర అమోఘమని అన్నారు. పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాద స్థావరాలను వైమానిక దళం నేటమట్టంచేసింది. అదే



సమయంలో నావికా దళం సముద్రంలో చూపిం చిన సంసిద్ధత పాక్ నావికా దళాన్ని ఎక్కడికీ కదలనీయకుండా చేసిం దన్నారు. మీ ముందస్తు మోహరింపుతో పాక్ ధైర్యంపై దెబ్బకొట్టారని మీరు పాక్‌పై చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని, మీ సన్నద్ధతే దాయాదికి గట్టి హెచ్చరిక అన్నారు. భారత నావికాదళ శక్తిని సైనిక చర్యలను సామర్థ్యాలను చూసి శత్రుదేశం భయాందోళనకు గురయిందన్నారు. ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని ఇచ్చింది విరామం మాత్రమేనన్నారు. పాక్ మరో తప్పుచేస్తే ఈసారి కోలుకునే అవకాశమే లేకుండా గట్టిగా ప్రతిస్పందిస్తామని హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని కరాచి పోర్టు లక్ష్యంగా ఐఎన్ఎస్ విక్రాంత్ బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధనౌకలు జలాంతర్గాములను మోహరించిన సంగతి తెలిసిందే.



## జిన్‌పింగ్ కుమార్తె యుఎస్‌లో

# రహస్యంగా అధ్యయనం

## ట్రంప్ విధానాలపై చైనాలో ఆందోళనలు

**వాషింగ్టన్, మే 30:** అమెరికాలోని చైనీయుల వీసాలను రద్దు చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా నిర్ణయంపై చైనా విద్యార్థుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో అమెరికాకు చెందిన రాజకీయ కార్యకర్త లారా లూమర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కుమార్తె జి మింగ్జి మసాచుసెట్స్‌లో నివసిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మింగ్జిను కెమెరా ముందుకు తీసుకొచ్చి ఆమె తండ్రి విధానాల గురించి ప్రశ్నిస్తానంటూ లూమర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టులు తమ దేశానికి చెందిన వారు కాదని ఆమె వ్యాఖ్యానించారు. లూమర్ వ్యాఖ్యలతో జి మింగ్జి అంశం తెరపైకి వచ్చింది. దీంతో ఆమె గురించి తెలుసుకునేందుకు నెటిజన్లు ఆసక్తి చూపుతున్నారు.

**అంత్యంత రహస్యంగా జీవనం..** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కుమార్తె జి మింగ్జి. ఆమె జీవితం అత్యంత రహస్యంగా కొనసాగుతోంది. చైనాలోని బెజియాంగ్ యూనివర్సిటీలో చదువుకున్నారు. ఈ తర్వాత వేరే పేరుతో హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో సైకాలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత ఆమె తిరిగి చైనాకు వెళ్లిపోయారు. అయితే, తన చదువును కొనసాగించేందుకు ఆమె తిరిగి హార్వర్డ్‌కు వచ్చి ఉండవచ్చని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మింగ్జి ఉంటున్న ప్రాంతం, ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అన్ని విషయాలను చైనా అధికారులు ఎప్పటికప్పుడు ఎవరికీ తెలియకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీంతో ఆమె ఎక్కడ ఉంటుంది, ఏం చేస్తుంది అనే దానిపై కచ్చితమైన సమాచారం లేదు. కాగా ఆమె ప్రభుత్వ భద్రతలో మసాచుసెట్స్‌లో ఉంటున్నట్లు పలు కథనాలు వెల్లడిస్తున్నాయి. యుఎస్‌లో చదువుతున్న చైనా విద్యార్థుల్లో కొందరి వీసాలు రద్దు చేయనున్నట్లు రూబియో ప్రకటించారు. వారిలో చైనా కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలున్న వారు కూడా ఉంటారన్నారు. అయితే దీని బీజింగ్ తీవ్రంగా ఖండించింది. ఆ దేశ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ యుఎస్ చర్య రాజకీయ ప్రేరేపితమైనదన్నారు. జాతీయ భద్రత ముసుగులో అమెరికా భావజాలాన్ని ఆయుధంగా ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఇదిలా ఉండగా యుఎస్‌లోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి ట్రంప్ సర్కారుకు మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జి మింగ్జి గురించి బయటకు రావడం గమనార్హం.

## కెనడాలోని రెండు ప్రావిన్స్‌ల్లో భీకర కార్చిచ్చు..

# సురక్షిత ప్రాంతాలకు వేలాదిమంది తరలింపు!



**ఒట్టావా, మే 30:** కెనడా పశ్చిమాన సెస్కెట్చివాన్ ప్రావిన్స్‌లో కార్చిచ్చు వ్యాపించడంతో అత్యవసర పరిస్థితి విధించారు. ఇప్పటికే మాంటోబా ప్రావిన్స్‌లో దీని కారణంగా దాదాపు 17,000 మందిని ఇళ్లు ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తాము తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నామని సస్కట్చెవాన్ ప్రావిన్స్ ప్రీమియర్ స్కాట్‌మో పేర్కొన్నారు. విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా అన్ని చర్యలూ తీసుకొన్నామన్నారు. ఈ ప్రావిన్స్ నుంచి 4,000మందిని తరలించారు. 6,69,000 ఎకరాల్లో కార్చిచ్చు వ్యాపించింది. పరిస్థితి ఏమాత్రం అనుకూలంగా లేదని రానురాను సంకిష్టంగా మారే అవకాశముందని సిబ్బంది చెబుతున్నారు. ఇక బుధవారం మాంటోబా ప్రావిన్స్‌లో అత్యవసర పరిస్థితి విధించారు. చిన్నచిన్న ఊళ్లను ఖాళీ చేయిస్తున్నారు. ఇటీవల కాలంలో ఎన్నడూ ఈ స్థాయి కార్చిచ్చుచూడలేదని అధికారులు అంటున్నారు. ప్రజలను తరలించేందుకు కెనడా వైమానిక దళం రంగంలోకి దిగింది. ఈ ప్రావిన్స్‌లో 1,73,000 ఎకరాలు కాలి బూడిదయ్యాయి. రెండు లేదా మూడు రోజులు వర్షం పడితేగానీ ఈ కార్చిచ్చు అదుపులోకి రాదని భావిస్తున్నారు. ఇక్కడి నుంచి వస్తున్న పొగ అమెరికాలోని మెన్నెసోటా, మిషిగాన్ తదితర రాష్ట్రాల వైపు వెళుతోంది. ఈ రెండు ప్రావిన్సుల్లోనే 2025లో 15 లక్షల ఎకరాలు దగ్ధమయ్యాయి. కెనడా సహజ వనరుల విభాగం లెక్కల ప్రకారం మొత్తం 6,000 కార్చిచ్చులు కలిపి 3.7కోట్ల ఎకరాలను కాల్చేసినట్లు తెలుస్తోంది. కెనడా కార్చిచ్చుల వల్ల అమెరికాలో ప్రజలు శ్వాసకోశ ఇబ్బందులు పడుతున్నట్లు ది అమెరికన్ లంగ్ అసోసియేషన్ 2025లో ఇచ్చిన స్టేట్ ఆఫ్ ది ఎయిర్ రిపోర్టు పేర్కొంది.



# అమెరికా కాల్పుల విరమణ ప్రతిపాదనకు హమాస్ తిరస్కృతి

**గాజాసిటీ, మే 30:** గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం అమెరికా ప్రతిపాదనలను హమాస్ తిరస్కరించింది. ఈ విషయాన్ని బిబిసికి ఆ సంస్థ నాయకుడు తెలిపారు. అంతకుముందు అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్‌తో జరిపిన చర్చల్లోని అంశాలకు.. ఈ ప్రతిపాదనలు పూర్తి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ఇక అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ ఇటీవల ఓ కాల్పుల విరమణ ప్రతిపాదనను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం హమాస్ సజీవంగా ఉన్న 10 మంది బందీలను అప్పగించడంతోపాటు 18 మంది మృతదేహాలను కూడా ఇవ్వాలి. రెండు దశల్లో ఇది జరగాలి. దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ 60 రోజులు కాల్పుల విరమణను పాటించడంతోపాటు తమ బందీలుగా ఉన్న పాలస్తీనా ఖైదీలను అప్పగించాల్సి ఉంటుంది. వాస్తవానికి హమాస్ వద్ద 58 మంది బందీలు ఉన్నారు. వారిలో కనీసం 20 మంది సజీవంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ బలంగా నమ్ముతోంది. అయితే దీనిపై ఇజ్రాయెల్ ప్రభుత్వం అధికారికంగా స్పందించలేదు. కానీ, ప్రధాని నెతన్యాహూ మాత్రం బాధిత కుటుంబాలతో మాట్లాడుతూ తాను ఆ ఒప్పందానికి అంగీకరిస్తానని చెప్పారు. ప్రస్తుతం గాజాను పూర్తిగా మూసేసిన ఇజ్రాయెల్ మార్చి 18 నుంచి ఎదురుదాడులు కొనసాగిస్తోంది. దీంతో అప్పటివరకు అమెరికా, ఖతార్, ఈజిప్టు సంయుక్తంగా కుదిర్చిన కాల్పుల విరమణ ఒప్పందం నీరుగారిపోయింది. ఇటీవల మే 19 నుంచి మరింత విస్తృతంగా ఇజ్రాయెల్ దళాలు ఆపరేషన్ చేపట్టాయి. అవి గాజాను పూర్తిగా అధీనంలోకి తీసుకొంటాయని నాడు నెతన్యాహూ వెల్లడించారు. గత 10 వారాల్లో దాదాపు 4,000 మంది ప్రజలు గాజాలో మరణించినట్లు హమాస్ ఆధ్వర్యంలోని ఆరోగ్య శాఖ లెక్కలు చెబుతున్నాయి.

ఇక ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో 22 కొత్త యూదు ఆవాసాల ఏర్పాటుకు ఇజ్రాయెల్ పచ్చజెండా ఊపింది. అంతేకాదు ప్రభుత్వం అనుమతి లేకుండా నిర్మించిన అవుట్ పోస్టులకూ చట్టబద్ధత కల్పించనుంది. ఈ మేరకు గురువారం ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ కీలక నిర్ణయం పాలస్తీనా దేశం ఏర్పడకుండా అడ్డుకుంటుందని ఇజ్రాయెల్ రక్షణమంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ పేర్కొనడం గమనార్హం. 1967 యుద్ధంలో ఇజ్రాయెల్ వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్రమించింది. అప్పటి నుంచి అక్కడికి ఇజ్రాయెలీ పౌరులను భారీగా తరలిస్తూనే ఉంది. వారికోసం వందల సంఖ్యలో అపార్టుమెంట్లు నిర్మించింది. సకల సదుపాయాలూ కల్పించింది. ఈ తలరింపును వెస్ట్‌బ్యాంక్‌లోని 30లక్షల మంది పాలస్తీనియన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

# భారత్‌తో సత్సంబంధాల దిశగా అడుగులు



## కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్

**ఒట్టావా, మే 30:** భారత్, కెనడాల మధ్య సంబంధాలను పునర్ నిర్మించుకోవడంపై దృష్టి సారించామని కెనడా విదేశీ వ్యవహారాల మంత్రి అనితా ఆనంద్ పేర్కొన్నారు. ఇటీవల ఆమె విదేశాంగ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఆమెతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు దౌత్యపరమైన విషయాల గురించి కూడా వీరు చర్చించారు. ఈ నేపథ్యంలోనే అనిత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ న్యూఢిల్లీతో సంబంధాలు మెరుగుపరుచుకోవడం కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ఇందుకు ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నట్లు తెలిపారు. నిజ్జర్ హత్య కేసును అనిత ప్రస్తావిస్తూ చట్టబద్ధమైన పాలనపై ఎప్పటికీ రాజీపడదన్నారు. ఈ కేసుపై విచారణ కొనసాగుతోందన్నారు. ఇదే సమయంలో భారత్‌తో సంబంధాలు మెరుగుపరుచుకోవడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలతో సత్సంబంధాలు ఏర్పచుకోవడంలో ఇది ఒకభాగమని ఆమె వెల్లడించారు. ఇక ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో భారత్‌తో దెబ్బతిన్న సంబం ధాలను తిరిగి పునరుద్ధరిస్తామని కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఇప్పటికే అనేకసార్లు పేర్కొన్నారు. కెనడియన్లు వ్యక్తిగతంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత్‌తో సంబంధాలు కలిగి ఉంటారన్నారు. సంబంధాలు తెగిపోవడానికి కారణమైన విభేదాలను పరిష్కరించడానికి తాము కృషి చేస్తామన్నారు. దశాబ్దాల తరబడి మిత్రదేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య సంబంధాలు ఇటీవల బాగా దెబ్బతిన్నాయి.

కెనడా మాజీ ప్రధాని ట్రూ డో గతంలో ఖలిస్థానీ ఉగ్రవాది హరిదీప్‌సింగ్ నిజ్జర్ హత్య వెనక భారత్ ఏజెంట్ల హస్తం ఉం డొచ్చని చేసిన వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తలు నెలకొన్నా యి. భారత్ వెంటనే వాటిని తిప్పికొట్టింది. ఆ క్రమంలోనే వరసగా జరిగిన కొన్ని పరిణామాలతో ఉభయదేశాల దౌత్య, వాణిజ్యసంబంధాలు క్షీణించాయి.



రైల్వే డీజిల్ షెడ్డులో విరిగి పడిన పైకప్పు పెచ్చులు

## రైల్వే డీజిల్ షెడ్డులో విరిగిపడిన పైకప్పు పెచ్చులు

### - ఆందోళన చెందుతున్న కార్మికులు

**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్డులో మరోసారి పైకప్పు పెచ్చులు విరిగిపడిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్డులో సీనియర్ డిఎంఇ మంగాచార్యులు ఛాంబర్ బయట ఆఫీస్ సహాయకుడు కూర్చునే ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. భోజన విరామం కావడంతో ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో అదృష్టవశాత్తు ప్రమాదం తప్పింది. స్థానిక రైల్వే స్టేషన్లో ప్లాట్ ఫాం నెంబర్ 6-7లో గత శుక్రవారం తెల్లవారుజామున 4గంటల సమయంలో కర్నూలుకు చెందిన మణికంఠ అనే బాలుడిపై స్టేషన్లో పైకప్పు పెచ్చులు విరిగిపడి తీవ్ర రక్తస్రావంతో మృతిచెందిన సంఘటన మరువక ముందే తాజాగా శుక్రవారం మధ్యాహ్నం డీజిల్ షెడ్డులో పైకప్పు పెచ్చులు విరిగిపడటంతో షెడ్డులో పనిచేసే సిబ్బంది భయాందోళనలకు గురయ్యారు. గతంలో కూడా సీనియర్ డిఎంఇ కార్యాలయంతో పాటు పలు చోట్ల పైకప్పు పెచ్చులు విరిగిపడుతున్నాయని పలువురు కార్మికులు తెలిపారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండ తగు చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

## కడప-గుంతకల్లు మధ్య ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వేపే 30,ప్రభాతవార్త** రాయలసీమలోని కడప,అనంతపురం జిల్లాల్లో ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జూన్ 2నుంచి కొత్తగా ప్రత్యేక రైలు సర్వీసులను ప్రవేశపెడుతున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. కడప నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07521ప్రత్యేక రైలు జూన్ 2నుంచి ప్రతిరోజు ఉదయం 7.45గంటలకు కడప నుంచి బయలుదేరి ఎర్రగుంట్ల 8.13/15,కొండాపురం 8.39/40,తాడిపత్రి 9.13/15, గుత్తి 10.03/05,గుంతకల్లుకు 11.15గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుంతకల్లు నుంచి కడప వెళ్లే నెంబర్ 07522ప్రత్యేక రైలు జూన్ 2నుంచి గుంతకల్లు నుండి మధ్యాహ్నం 1.30గంటలకు బయలుదేరి గుత్తి 1.55/57, తాడిపత్రి 2.40/42,కొండాపురం 3.13/15,ఎర్రగుంట్ల 3.43/45,కడపకు సాయంత్రం 5.15గంటలకు చేరుకుంటుంది.

## మరికొన్ని ప్రత్యేక రైళ్లు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి తిరుపతి,మధురై,నాగర్ కోయిల్ మధ్య ప్రస్తుతం నడుపుతున్న రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి ఆది,శుక్రవారాల్లో చర్లపల్లి నుంచి తిరుపతికి బయలుదేరే నెంబర్ 07017బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 1నుంచి 29వరకు ప్రతి సోమ,శనివారాల్లో తిరుపతి నుంచి చర్లపల్లికి బయలుదేరే నెంబర్ 07018బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 2నుంచి 30వరకు పొడిగించారు. అలాగే ప్రతి సోమవారం కాచిగూడ నుంచి మధురైకు బయలుదేరి వెళ్లే నెంబర్ 07191రైలును జూన్ 9నుంచి జూలై 28వరకు పొడిగించడంతో పాటు ప్రతి బుధవారం మధురై నుంచి కాచిగూడకు బయలుదేరే నెంబర్ 07192రైలు జూన్ 11నుంచి జూలై 30వరకు ప్రతి శుక్రవారం కాచిగూడ నుంచి నాగర్ కోయిల్‌కు బయలుదేరే నెంబర్ 07435రైలును జూన్ 13నుంచి జూలై 11వరకు ప్రతి ఆదివారం నాగర్ కోయిల్ నుంచి కాచిగూడకు బయలుదేరే నెంబర్ 07436రైలును జూన్ 15నుంచి జూలై 13వరకు పొడిగించారు.

## కదిరిదేవరపల్లి పాసింజర్ పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని అనంతపురం జిల్లా రాయదుర్గం-కదిరిదేవరపల్లి స్టేషన్ల మధ్య జరుగుతున్న రైలుమార్గం భద్రతా పనుల కారణంగా గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసిన తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి పాసింజర్ రైలు సర్వీసులను జూన్ 1నుంచి పునరుద్ధరిస్తు సంబంధిత ఉన్నతాధికారులు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి నుంచి కదిరిదేవరపల్లి వెళ్లే నెంబర్ 57405పాసింజర్‌ను జూన్ 1నుంచి,కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 57406పాసింజర్ రైలును జూన్ 2 నుంచి పునరుద్ధరించారు. ఈ రైళ్లు గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య నిర్ణీత వేళల్లో యధావిధిగా నడుపుతున్నట్లు తెలిపారు.

# మార్కెట్ అవసరాలకు అనుగుణంగా..విద్యార్థులకు టెక్నాలజీలో ప్రావీణ్యత : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 30, ప్రభాతవార్త :** సమకాలీన ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు టెక్నాలజీలో ప్రావీణ్యత అందించే దిశగా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. ఏపిఎస్ఎస్‌డిసి, ఇన్ఫోసిస్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన మొబైల్ టెక్నాలజీ బస్‌ను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జెఆర్‌సి విద్యాసంస్థల ప్రతినిధులు సందర్శించారు. ఏపిఎస్ఎస్‌డిసి, ఇన్ఫోసిస్ లిమిటెడ్ -హైదరాబాద్ సంయుక్తంగా రూపొందించిన మొబైల్ టెక్నాలజీ బస్‌ను జెఆర్‌సి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్‌హబ్ వారి సమన్వయంతో ఏర్పాటుచేసిన ఈబస్సును ఎమె మ్మెల్యే రాజగోపాల్, ఛైర్మన్ రాఘవేంద్ర పరిశీలించారు. విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ), రోబోటిక్స్, వెబ్ టెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో శిక్షణిస్తున్న నేపథ్యంలో ఈశిక్షణలు ఇన్ఫోసిస్ కంపెనీకి చెందినప్రత్యేక నిపుణులచే వర్తిగా ప్రాక్టికల్ పద్ధతిలో చేపడుతున్నారు. దీనిద్వారా విద్యార్థులు ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా టెక్నాలజీలో ప్రావీణ్యత సాధించగలుగు తున్నట్లు జెఆర్‌సి విద్యాసంస్థల ప్రతినిధులు వెల్లడించారు. కాగా కార్యక్రమంలో జెఆర్‌సి విద్యాసంస్థల చైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి-కరస్పాండెంట్ పెనుగొండ వెంకటరాజీవ్, జెఆర్‌సి ప్రిన్సిపాల్ జూటూరి వెంకటేశ్వర్లు, వైస్-ప్రిన్సిపాల్ కెవిఎన్ రమేష్, అమ్మాణి కళాశాల ప్రిన్సిపాల్ డి సుధీర్‌కుమార్, లైఫ్‌స్కిల్స్ కాలేజీప్రిన్సిపాల్ తంగెళ్ళ వెంకటేశ్వరరాజు, కళాశాల ప్రతినిధి కొత్తమాసు మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



ఏపిఎస్ఎస్‌డిసి, ఇన్ఫోసిస్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన మొబైల్ టెక్నాలజీ బస్‌ను సందర్శించిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, జెఆర్‌సి విద్యాసంస్థల ప్రతినిధులు.

# అర్హులైన ఎస్‌హెచ్‌జి మహిళలకు సకాలంలో అవసరమైన రుణాలు ఇవ్వాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,మే 30,ప్రభాతవార్త :** స్వయం సహాయక సంఘాలకు డిజిటల్ వార్షిక రుణ ప్రణాళిక ద్వారా నమోదు చేసుకున్న రుణాలను కావలసిన వారికి ఇవ్వాలని రుణులుమంజూరు చేసేటప్పుడు ఆ సంఘానికి ఉన్న గుర్తింపు,అర్హతను బట్టి రుణాలు ఇవ్వాలని రాష్ట్ర సూక్ష్మ,చిన్న మధ్యతరహా పరిశ్రమలు,గ్రామీణ పేదరిక నిర్మూలన,ప్రవాసాంధ్రుల సాధికారిత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వార్షిక రుణ ప్రణాళిక,మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల రుణాల మంజూరుపై సెర్ప్ కార్యాలయంలో సీఈఓ వాకాటి కరుణ అధ్యక్షతన బ్యాంకర్లతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వర్చువల్ గా పాల్గొన్న ముఖ్యఅతిథి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల రుణమొత్తం రెండు లక్షలు దాటినట్లయితే వారికి అవసరమైన రుణలు ముద్ర,పిఎంఈజిపి,పిఎంఎఫ్ఎంఈ లేదా ఇతర స్కీమ్‌ల ద్వారా వారికి కావలిసన రుణాలు పొందే విధంగా బ్యాంక్ మేనేజర్లు సభ్యులకు సహకరించాలని కోరారు. విశ్వాస్ స్కీమ్ ద్వారా ఎక్కువ మంది లబ్ధి పొందే విధంగా బ్యాంకర్స్ సహకరించాలని ఎస్‌హెచ్‌జి సభ్యుల కుల,ఆదాయ వివరాలను సెర్ప్ అధికారులు బ్యాంక్‌లకు ఇవ్వాలని కోరారు. సెర్ప్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి వాకాటి కరుణ మాట్లాడుతూ మహిళలు పొదుపు చేసుకున్న రూ.22వేల కోట్లలో సగం మొత్తం 50శాతం వారికి కావలసినప్పుడు అంతర్గత రుణాలుగా ఉపయోగించుకునే విధంగా బ్యాంకర్స్ సహకరించాలన్నారు. మిగిలిన సగం 50శాతం వారికి అధికమొత్తంలో వడ్డీ వచ్చే విధంగా ఫిక్స్‌డ్ డిపాజిట్స్ చేయడం ద్వారా సంఘ సభ్యులకు అధికవడ్డీ వచ్చే విధంగా బ్యాంకర్లు సహకరించాలని కోరారు. ప్రతినెలా 10వ తేది లోపు బ్యాంకుల ద్వారా మంజూరు చేసిన రుణాల వివరాలను సెర్ప్ ఆఫీసుకు పంపించాలని బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్స్ కమిటీ కన్వీనర్ భాస్కరరావు మాట్లాడుతూ అన్ని బ్యాంకుల వారు డిజిటల్ ఎంసిపి ద్వారా వచ్చిన రుణ ప్రతిపాదనలు మాత్రమే అంగీకరించాలని,సంఘ సభ్యులకు అవసరమైన రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. బ్యాంకర్ లాగిన్‌లో ఉన్న రుణ ప్రతిపాదనలు త్వరితగతిన క్లియర్ చేయాలని ఆయన ఆదేశించటమైంది. ఈ సమావేశంలో స్త్రీనిధి బ్యాంక్ ఎండి ప్రసాదరావు పలువురు బ్యాంకర్లు పాల్గొన్నారు.

# యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**సచివాలయం,మే 30,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈనెల 21నుంచి నెలరోజులపాటు నిర్వహించే యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కానఫ్రెన్స్ నిర్వహిస్తు ఈ నెల 21నుంచి జరుగుతున్న యోగాంధ్ర-2025 కార్యక్రమాల ప్రగతిని సమీక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికై ఈనెల 21న ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని మంచి స్ఫూర్తితో ముందుకు తీస్కెళ్ళేందుకు అధికారులు,ఉద్యోగులంతా సమిష్టిగా ముందుకు అడుగులు వేయాలన్నారు. విశాఖపట్నం వేదికగా జూన్ 21న జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొంటున్న సందర్భంగా ప్రపంచానికి యోగా విశిష్టతను తెలియపర్చే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రజలు అందరూ యోగా అనేది ఒక జీవిత విధానంగా అనుసరించేలా ఈ శిక్షణా కార్యక్రమాలు జరిగే విధంగా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్లును ఆదేశించారు. ఒక్కొక్క జిల్లాలో ఒకొక్క థీమ్‌తో 26జిల్లాల్లో 26థీమ్‌లతో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించేలా కార్యాచరణ ప్రణాళికను రూపొందించి జిల్లా కలెక్టర్ అందరికి కమ్యూనికే చేయడం జరిగిందని,ఆ కార్యాచరణ ప్రణళికను పటిష్టంగా అమలు పరచాలని ఆదేశించారు. రాష్ట్ర వైద్య,ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సిఎస్ ఎం.టి.కృష్ణబాబు,సాధారణ పరిపాలనా శాఖ (పొలిటికల్) ప్రిన్సిపాల్ సెక్రటరీ ముఖేష్‌కుమార్ మీనా,

రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్,రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా,రాష్ట్ర వైద్య,

ఆరోగ్య,కుటుంబ సంక్షేమం కమిషనర్ వీరపాండ్యన్,ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్‌కుమార్ తదితరులతోపాటు అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో ఆరేళ్ల బాలికపై అత్యాచారాన్ని ఖండించిన మహిళా కమీషన్ ఛైర్మన్ శైలజా రాయపాటి

**విజయవాడ.మే30,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు జిల్లా కౌతాళం మండలం వల్లూరు గ్రామంలో ఆరేళ్ల బాలికపై రంగస్వామి అనే రాక్షసుడు అత్యాచారాన్ని చేయడం కలచివేసిందని "ఎక్స్" వేదికగా మహిళా కమీషన్ ఛైర్మన్ శైలజా రాయపాటి అన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మానవత్వం మంటగలిసే ఇటువంటి దురాగతాలకు తావులేకుండా నిందుతలకు తగిన శిక్ష వేయాలి. ఘటనపై స్థానిక అధికారులతో సమాచారం తెలుసుకోవడం జరిగింది. నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. బాలికకు మహిళా కమీషన్ అండగా ఉంటుంది.

సరిగ్గా ఏడాది క్రితం ఇదే జిల్లాలోని హోళగుంద మండలంలో బి.హల్లీ గ్రామంలో ఏడేళ్ల బాలికపై అత్యాచారం చేసినందుకు బోయ రంగన్న అనే వ్యక్తికి జిల్లా మహిళా స్పెషల్ సెషన్స్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్న వారిపై మహిళా కమీషన్ కొరడా ఝులిపిస్తుంది. నిందుతులు ఎంతటి వారైనా సరే చట్టం శిక్ష నుంచి తప్పించుకోలేరు.

వాగు దాటేలోగా ప్రసవించిన వంతాల లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించనున్న మహిళా కమీషన్ ఛైర్మన్ శైలజా రాయపాటి..

తాజాగా అల్లూరి సీతారామరాజు జిల్లా పోతంగి పంచాయితీ కోసంగి గ్రామానికి చెందిన వంతాల లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించనున్నట్లు మహిళా కమీషన్ ఛైర్మన్ శైలజా రాయపాటి తెలిపారు. పురిటి నొప్పులు వస్తున్నాయని తెలిసి ఆంబులెన్స్ కి సమాచారం ఇచ్చిన కుటుంబ సభ్యులు అయితే అంబులెన్స్ ఆ ప్రాంతానికి చేరుకోలేకపోవడంతో ఆ గర్భిణిని వాగు దాటించే తరుణంలో కాన్పు కావడం విని కలత చెందాను. ఆ తల్లి బిడ్డ వివరాలు తీసుకొని త్వరలోనే ఆ కుటుంబాన్ని పరామర్శిస్తాను. గిరిపుత్రులకు రోడ్డు సౌకర్యాలు, సదుపాయాలు లేక ఎన్నో అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని డోలీలో ఆసుపత్రికి తీసుకువెళుతుంటే మార్గమధ్యలోనే మరణిస్తున్న సంఘటనలు, కాన్పులు అవుతున్న ఘటనలు అనేకమైనవి చూశాం. ఇటువంటి ఘటనలు మరో సారి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందిరిపై ఉంది. అణ్యంపుణ్యం ఎరుగని అడవి బిడ్డలకు అండగా నిలవాలి.

## తెలుగు రాష్ట్రాల మీదుగా గ్వాలియర్-బెంగళూరు మధ్య కొత్త రైలు - రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్




**గుంతకల్లు రైల్వే,మే 30,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా త్వరలో గ్వాలియర్-బెంగళూరు-గ్వాలియర్ మధ్య కొత్త రైలు సర్వీసులను నడిపేందుకు రైల్వే బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాయలసీమ, తెలంగాణ మీదుగా త్వరలో ప్రారంభం కాబోతున్న ఈ రైళ్ల నిర్వహణకు సంబంధించి రైల్వే బోర్డు కోచింగ్ విభాగం సంచాలకులు సంజయ్,ఆర్ నీలం ఆదేశాలు జారీ చేశారు. గ్వాలియర్ నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 11086వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు గాల్వియర్ నుంచి బయలుదేరి కాచిగూడ శనివారం సాయంత్రం 5.20/30,ధర్మవరం తెల్లవారుజామున 2.50/55,బెంగళూరుకు ఆదివారం ఉదయం 7.35గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి గ్వాలియర్ వెళ్లే నెంబర్ 11085వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఆదివారం మధ్యాహ్నం 3.50గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి ధర్మవరం 7.45/50,కాచిగూడ సోమవారం తెల్లవారుజామున 3.25/35,గాల్వియర్‌కు మంగళవారం ఉదయం 10.25గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో శివపూరి,గుణ,అశోక్ నగర్,బినా,విధిష,బేతుల్,నాగ్‌పూర్,సేవగ్రామ్,చంద్రాపూర్,బల్హార్షా ,సిర్పూర్ కాగజ్ నగర్, బెల్లంపల్లి,కాజీపేట్,మహబూబ్ నగర్,గద్వాల,కర్నూలు,డోన్,అనంతపురం, హిందూపురం,యలహంక స్టేషన్లలో నిలుస్తాయి.


## సీపెట్ డిప్లొమా కోర్సుల దరఖాస్తు గడువు పొడిగింపు

**విజయవాడ,మే30,ప్రభాతవార్తప్రతినిధి:** సీపెట్ డిప్లొమా కోర్సులకు ధరఖాస్తు గడువును జూన్ ఒకటో తేదీ వరకు పొడిగించినట్లు డైరెక్టర్ సిహెచ్ శేఖర్ తెలిపారు. పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు గురువారంతో ముగిసినందున అభ్యర్థులు ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కోర్సులకు ఏపి ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ సదుపాయం కల్పించిందని, సీపెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 8న నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 7893586494 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

# తిరుమల సమాచారం

## మెరుగైన భద్రతా వ్యవస్థ అవసరం

### అలిపిరిలో బహుళ స్థాయి వాహనతనిఖీ సాంకేతికత : డిజిపి హరీష్‌కుమార్‌గుప్త



**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయంతోబాటు లక్షలాదిమంది భక్తుల భద్రతకు ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన భద్రతా వ్యవస్థ ఏర్పాట్లు అవసరం ఉందని రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్‌గుప్త ఉద్ఘాటించారు. తిరుమల ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకుని నిరంతరం ఇప్పుడున్న భద్రతకు అదనంగా అన్ని రకాల సాంకేతిక పరిజ్ఞానంతోబాటు అలిపిరి వద్ద బహుళస్థాయి వాహనతనిఖీ వ్యవస్థ, డిఫెన్స్ ఏజెన్సీలతో కలసి సెన్సార్ సిస్టమ్,ఆధునిక భద్రత పరికరాలు,సైబర్‌భద్రత బలోపేతం చేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ డిజిపిగా పూర్తిస్థాయిలో నియమితులైన హరీష్‌కుమార్‌గుప్త శుక్రవారం తిరుమలలోని అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, అదనపుడిజి శాంతిభద్రతలు మధుసూదన్‌రెడ్డి,ఇంటెలిజెన్స్ అదనపు డిజి మహేశచంద్రలడ్డా, అనంతపురం రేంజి డిఐజి షిమోషిబాజ్‌పేయి, ఐఎస్‌డబ్ల్యు ఎస్‌పి ఆరిఫ్‌హఫీజ్, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, టిటిడి విఎస్‌ఒలు ఎస్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, తిరుమల డిఎస్పీ విజయశేఖర్‌తో కలసి సుదీర్ఘసమీక్ష నిర్వహించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తిరుమలలో భద్రతను మరింత బలోపేతం చేయాలన్నారు. అంతర్జాతీయస్థాయిలో తిరుమల ప్రాధాన్యతతో ఇక్కడ హైసెక్యూరిటీ అమలుకావాలన్నారు. అదనంగా భద్రత సిబ్బంది నియామకం, అత్యాధునిక పరికరాలు, అలిపిరి తనిఖీ కేంద్రంలో సెన్సార్ పరికరాలు తదితర వాటిపై సుదీర్ఘంగా చర్చించి కొన్ని అంశాలు అమలుకు ఆమోదం తెలిపారు.

## నాణ్యమైన ప్రమాణాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

### - ఎస్వీబిసి అభివృద్ధిపై టిటిడి ఛైర్మన్ నాయుడు



**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఎస్వీబిసిలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నాణ్యమైన ప్రమాణాలతో రూపొందించడంతో బాటు యువతకు చేరువయ్యేలా కార్యక్రమాలు ప్రసారం జరగాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సూచించారు. ఎస్వీబిసిలో ప్రసారమవుతున్న కార్యక్రమాలు నాణ్యత, అభివృద్ధిపై శుక్రవారం తిరుమలలోని అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి సమీక్షించారు. సాంకేతిక కంటెంట్ నిపుణులు శ్రీనివాసరెడ్డి,రవికుమార్ ఎస్వీబిసి కార్యక్రమాల ప్రమాణాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా చూడాలన్నారు. జెఇఒ ఎస్వీబిసి సిఇఒ వీరబ్రహ్మం, ఎస్వీబిసి ఓఎస్‌డి పద్మావతితో కలసి ఛానెల్ ప్రతినిదులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి



**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలకు మంచిరోజులు కలగాలని, సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం కేంద్రమంత్రి మురుగన్, రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డి, అదనపుడిజి మధుసూదన్‌రెడ్డివేర్వేరుగా ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలచరిత్ర ప్రతిబింబించేలా ఎస్వీ మ్యూజియం అభివృద్ధి -టిటిడి ఛైర్మన్ నాయుడు



**తిరుమల,మే 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల కొండ, శేషాచలం, శ్రీనివాసుడు శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించిన అంశాలపై తిరుమలలోని మ్యూజియంలో చరిత్ర ప్రతిబింబించేలా అభివృద్ధి జరగాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధికారులకు ఆదేశాలిచ్చారు. టిసిఎస్‌సంస్థ సిఎస్ఆర్ క్రింద రూపొందిస్తున్న గ్యాలరీలను ఆయన శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. తిరుమల క్షేత్ర వైభవం, పురాణాల విశిష్టత ప్రతిబింబించేలా భక్తులకు ఆధ్యాత్మిక జ్ఞానం అందించేలా మ్యూజియాన్ని అభివృద్ధిచేసి పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలన్నారు. శుక్రవారం సాయంత్రం ఛైర్మన్ బిఆర్‌నాయుడు డిప్యూటీ ఇఒ,ఇన్‌ఛార్జి చీఫ్ మ్యూజియం అధికారి సోమన్నారాయన, ఆరోగ్యఅధికారి మధుసూదన్,ఏవిఎస్ఒ విశ్వనాథ్, మ్యూజియం క్యూరేటర్ శివకుమార్‌తో కలసి ఆయన సందర్శించారు.

ఇక్కడ విగ్రహాలు, స్వామివారి వైబవం తెలిపే విషయాలను గమనించారు.

## దళితబంధు అక్రమాలపై విచారణకు తెలంగాణ సిఎంకు 'గుడ్ గవర్నెన్స్' లేఖ

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** దళితుల అభివృద్ధికై గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్న 'దళితబంధు' రుణ పథకం క్షేత్రస్థాయిలో అక్రమాలు వెలుగుచూస్తున్నాయని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆరోపించింది. విచారణ జరిపిస్తే మోసాలు బయటపడుతాయని సంస్థ అధ్యక్షుడు ఎం.పద్మనాభరెడ్డి శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసారు. మూడేళ్ల క్రితం రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో దళితబంధు అమలు చేసేందుకు రూ.17,700కోట్లు బడ్జెట్‌లో కేటాయించారని, అయితే ఐదేళ్లలో రూ.1.7లక్షల కోట్లతో లబ్ధిదారులకు అందించాలని నిర్ణయించిందని వివరించారు.

ఎంపిక విషయంలో కలెక్టర్లు కాకుండా రాజకీయ నేతలతో చేయడంతో అనుచరులకు ఇచ్చినట్లు విమర్శలు ఉన్నాయని పేర్కొన్నారు. అసలు లబ్ధిదారులకు అందకపోవడంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంతో చెడు ప్రచారం జరిగే అవకాశం ఉందని వెల్లడించారు. దళితబంధు పథకాన్ని మొదటగా తుర్కపల్లి మండలం, వాసాలమర్రి గ్రామంలో అమలు చేశారు. ఇక్కడ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ విచారణ చేయగా 52 కుటుంబాలు ఉంటే 73 మందికి అందజేసినట్లు అధికార లెక్కలు ఉండడంతో మోసాలకు పాల్పడుతున్నారని నిర్ధారణకు వచ్చినట్లు లేఖలో ప్రస్తావించారు.



సెస్ ఆడిటోరియంలో ఫ్యాక్ట్‌షీట్లను విడుదల చేస్తున్న మంత్రి సీతక్క

## గ్రామీణప్రాంత స్థితిగతులపై మరిన్ని అధ్యయనాలు జరగాలి

### ఫ్యాక్ట్‌షీట్లను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్ (బేగంపేట), మే 30, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత స్థితిగతులపై మరిన్ని అధ్యయనాలు జరగాలని, వాటి ద్వారానే ప్రభుత్వం ప్రత్యేక పాలసీలను తీసుకువచ్చి బడ్జెట్ కేటాయింపులు చేసే ఆస్కారం ఉంటుందని, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్(సెస్) ఆధ్వర్యంలో పేదరికం, అసమానతలపై దృష్టి సారించి ప్రధానంగా ఆరోగ్యం, పోషకాహారం, విద్యావ్యాసం, నైపుణ్యాలు, ఉపాధి, సామాజిక భావోద్వేగ అభివృద్ధి, పని, కుటుంబ జీవితాలు, గృహ లక్షణాలు వంటి అంశాలపై జరిపిన అధ్యయనాలకు సంబంధించిన ఫ్యాక్ట్ షీట్స్‌ను శుక్రవారం బేగంపేటలోని సెస్ ఆడిటోరియంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీతక్క మాట్లాడుతూ సెస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సర్వేలు అధ్యయనాలు ప్రభుత్వాలకు మార్గనిర్దేశం చేస్తాయన్నారు. సమాజ పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో ఈ అధ్యయనాలు తెలియజేస్తాయని తద్వారా ప్రభుత్వం బడ్జెట్‌లో ఎంత మేర కేటాయించాలనేది స్పష్టత వస్తుందన్నారు. దీంతో అసమానతలను రూపుమాపేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం తరుపున గిరిజన ప్రాంతాల్లోని 14,18ఏళ్ల లోపు చిన్నారులకు చిక్కీల రూపంలో బలవర్ధకమైన ఆహారాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు.

## ఎయిర్‌పోర్టులో 10 కిలోల గంజాయి స్వాధీనం

**శంషాబాద్, మే 30, ప్రభాతవార్త:** బ్యాంకాక్ నుండి వచ్చిన ఓ ప్రయాణికుడి వద్ద శంషాబాద్ ఎయిర్ పోర్ట్ అధికారులు పది కిలోల గాంజా స్వాధీనం చేసు కున్నారు. ఈ సంఘటన శుక్రవారం శంషాబాద్ ఎయిర్ పోర్టులో చోటు చేసుకున్నది. బ్యాంకాక్ నుండి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వస్తున్న థాయ్ ఎయిర్‌లైన్స్ 329 నంబర్ గల విమానంలో వచ్చిన ప్రయాణికుని వద్ద గంజాయి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అధికారులు శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పట్టు బడిన నిందితుడి వద్ద 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో అబ్కారీ కొలువుల పేరిట అమాయకులకు టోకరా.. మోసగాడి అరెస్టు

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లాలో అబ్కారీ ఉద్యోగాల పేరిట అమాయకులను మోసం చేసిన వైనం వెలుగు చూసింది. పలువురు అ మాయకుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసి నకిలీ ఐడి కార్డుతో పాటు, నకిలీ అప్పాయింట్‌మెంట్ లేఖలను కూడా ఇచ్చిన మోసగాడిని జిల్లాలోని ఒకట వ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని అల్వాపూరి కాలనీకి చెందిన వినయ్‌కుమార్ ఈ నేరానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని నిరుద్యోగులను ఈ మోసగాడు తెలివిగా మోసం చేసి పది లక్షల రూపాయలకు పైగా కాజేసినట్లు తేలిందని పోలీసులు వెల్లడించారు. వినయ్‌కుమార్ వద్ద నుంచి సెల్‌ఫోన్‌తోపాటు నకిలీ పత్రాలను జప్తు చేశారు. ఈ గోల్‌మాల్‌లో ఇతనికి సహకరించిన రమేష్ అనే మరో మోసగాడు పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నామని పట్టణ పోలీసులు తెలిపారు. ఈ తరహా మోసాల పట్ల నిరుద్యోగులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు కోరారు.

## వైకాపా పాలనలో జరిగిన నాసిరక పనులపై విజిలెన్స్ విచారణ జరిపించండి

**గుంటూరు తూర్పు, మే 30 ప్రభాతవార్త :** గత వైకాపా పాలనలో జరిగిన నాసిరక పనులపై విజిలెన్స్ విచారణ జరిపించాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాస్‌కు జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో నగరపాలక సంస్థ పరిధిలో పలు అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని, వాళ్ళు చేసిన



పాపాలు ఇప్పుడు ప్రజలకు ప్రాణపాయంగా మారాయని వీటిపై వెంటనే విజిలెన్స్ దర్యాప్తు చేపట్టాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి కోరారు. నగరపాలక సంస్థ పాలక వర్గంలో జరిగిన అనేక పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదన్న అభిప్రాయం ప్రజల్లో బలంగా ఉందన్నారు. నాటి పాలకవర్గంలోని కొందరు వైకాపా నేతలు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా ప్రజాధనాన్ని దోచుకున్నారని మండిపడ్డారు. ప్రజాధనాన్ని దోచుకోవడం పెద్ద నేరం మాత్రమే కాదని మహాపాపం కూడా అన్నారు. నాడు జరిగిన రోడ్లు, డ్రైనేజీ, కల్వర్ట్‌ల వంటి నిర్మాణాల్లో అధిక పనులు నాసిరకంగా జరిగాయని, ఇప్పుడవి ప్రజలకు ప్రమాదకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నపాటి గాలికే విద్యుత్ స్తంభం పడిపోయిందంటే వాటి నిర్మాణం ఎంత నాసిరకంగా జరిగిందో అర్థమవుతుందన్నారు. స్తంభం కూలిన సమయంలో అక్కడ జనసంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. ఇలాంటి డొల్ల తనంతో నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లపై, వారికి సహకరించిన అధికారులు, క్వాలిటీ కంట్రోల్ వారిపై విచారణ అనంతరం చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు జవాబుదారీతనం, పారదర్శకత పాలనతో రాష్ట్రంలో పరిపాలన చేస్తున్నారన్నారు. వీరి స్ఫూర్తితో అధికారులు, పాలకులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అదే సుపరిపాలన అందించాలని జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో జనసేన నగర నాయకులు మహబూబ్‌బాషా, కోలా అంజి, పడిసపోగు రమేష్, నండూరి స్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి బార్‌లో జరిగిన ఘర్షణలో ఓ యువకుడు మృతి

**మంగళగిరి, మే 30, ప్రభాతవార్త :** మంగళగిరి లోని ఓ వైన్ షాప్ లో జరిగిన ఘర్షణ లో తీవ్రగాయాలు పాలైన చిన్న కాకాని కి చెందిన రవిచంద్ర అనే యువకుడు ఎయిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ కొద్ది సేపటి క్రితం మృతి చెందాడు. శుక్రవారం రాత్రిమద్యం మత్తులో రెచ్చిపోయిన కొందరు యువకులు మంగళగిరి ఆటోనగర్ వద్ద గల ఓ బార్ అండ్ రెస్టారెంట్లో భీభత్సం సృష్టించి ఓ యువకుని



ప్రాణం బలి తీసుకున్న ఘటన చోటు చేసుకుంది. ఏడు, ఎనిమిది మంది యువకులు మద్యం మత్తులో బార్ షాపులో వీరంగం సృష్టించి బార్ కు వచ్చిన వారిపై విచక్షణ రహితంగా దాడి కి దిగినట్లు తెలుస్తుంది. బార్ అద్దాలు ఫర్నిచర్ ధ్వంసం చేసి బార్ సిబ్బందిపై కూడా దాడి చేసినట్టు సమాచారం. బార్ అండ్ రెస్టారెంట్ పరిసరాలు రక్తపు మడుగులో తడిసిపోయాయి. దాడి చేసి పారిపోయిన యువకులు. ఎవరు అనేది ఇంకా తెలియలేదు. సేకరించిన సమాచారం మేరకు ఈ దుశ్చర్యకు పాల్పడిన యువకులు నంబూరు, చిన్న కాకాని ప్రాంతానికి చెందిన వారు అయి ఉంటారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అలాగేగాయపడిన వారిలో మంగళగిరి పార్కు రోడ్డు ప్రాంతానికి చెందిన వారు కూడా ఉన్నారని సమాచారం. మంగళగిరి పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ప్రతి ఐటిడిఏలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలి

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ప్రతి ఐటిడిఏ పరిధిలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు రీడింగ్‌హాళ్లు ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్లతో ఆమె సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకోవాలని, రాజీవ్ యువవికాసం, ఇందిరమ్మ గిరిజన వికాసాన్ని విజయవంతంగా చేసి చూపించాలన్నారు. అంతే కాకుండా పాఠశాలలు తెరిచేలోపు వాటి మరమ్మతులను పూర్తి చేయాలన్నారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో వాగులు, వంకల మీద బ్రిడ్జిలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ఆదివాసీ గిరిజన పిల్లలకు పౌష్టికాహారం అందచేయాలన్నారు. మేడారం జాతరకు అవసరమైన రహదారుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. మరింత నిబద్ధత, అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా అంకిత భావంతో పనిచేసిన ఐటిడిఏ పిఒలను మంత్రి సీతక్క సత్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వరరెడ్డి, ఏటూరునాగారం ఐటిడిఏ పిఒ చిత్రామిశ్రా, ఉట్నూరు ఐటిడిఏ పిఒ కుష్బుగుప్తా, ఐటిడిఏ భద్రాచలం పిఒ రాహుల్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల ఫలితాలు విడుదల



### సదస్సులు ముగిసేలోగా జిపిఒల నియామకం

### మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు తెలిపిన లచ్చిరెడ్డి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారమే గ్రామ పరిపాలన అధికారుల (జిపిఒ) నియామకం జరుగు తుందని తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామానికో అధికారిని నియమించబోతున్నా రన్నారు. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దే అవకాశం ఏర్పడుతుందన్నారు. జీపీఓల నియామకంతో రెవెన్యూ వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కృషి ఫలితంగానే ఇదంతా సాధ్యమైందన్నారు. జీపీఓల నియామకానికి సంబంధించిన ప్రక్రియ వేగవంతంగా సాగుతుంది. అందులో భాగంగానే ఇటీవల జీపీఓల నియామకానికి పరీక్షను నిర్వ హించారు. శుక్ర వారం పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, జీపీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గరికె ఉపేందర్ రావు, లక్ష్మి నరసింహా, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. భూ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపే లక్ష్యంతోరాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తెచ్చిందని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి పేర్కొన్నారు. భూ భారతిపై భూ యజమానులకు, రైతులకు, ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. ఇప్పటికే రెండు విడుతల సదస్సులు విజయవంతం అయ్యాయన్నారు. జూన్ 3 నుంచి జరిగే మూడో విడత సదస్సుల నాటికి జీపీఓలో విధుల్లో చేరే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# శాంతిభద్రతల రక్షణలో పోలీసులు రాజీ పడొద్దు

### కామారెడ్డి జిల్లా పోలీసు విభాగం పనితీరుపై డిజిపి సమీక్ష

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్ర డిజిపి జితేందర్ శుక్రవారం కామారెడ్డి జిల్లా పోలీసు విభాగం పనితీరును సమీక్షించారు. జిల్లా పోలీసు విభాగం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఐజి చంద్రశేఖర్‌రెడ్డితోపాటు ఎస్‌పి రాజేష్ చంద్ర సహా ఇతర అధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి కామారెడ్డికి వచ్చిన డిజిపి జితేందర్‌కు జిల్లా పోలీసు విభాగం తరపున గౌరవవందనం లభించగా.. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల నిర్వహణసహా అనేక అంశాల్లో తెలంగాణ పోలీసు విభాగం దేశంలో మొదటి స్థానంలో ఉందని, ఇందులో కామారెడ్డి పోలీసుల పాత్ర కూడా ఉందని తెలిపారు. దీనిని ఇలాగే కొనసాగించాలని ఆయన కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు రాజీ పడకూడదని, నేరాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణ, సైబర్ నేరాల కట్టడికి కఠినంగా వ్యవహ రించాలని డిజిపి కోరారు.

జిల్లాలో ప్రతీ సబ్ డివిజన్, ప్రతీ సర్కిల్‌ల వారిగా సమీక్షలు నిర్వహించిన డిజిపి ఆయా ప్రాంతాలలో వున్న పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు ముఖ్యమైన కేసుల పురోగతిని అడిగి తెలుసు కుని, తగిన సూచనలు చేశారు. నేరాలు జరిగిన తరువాత విచారించే బదులు అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని డిజిపి ఆదేశించారు.

ప్రజలు ఎల్లవేళలా శాంతితో కూడిన సమాజాన్ని కోరుకుంటా రని, ఈ విషయంలో పోలీసుల పాత్ర కీలకం అని ఆయన అన్నారు. ప్రజలకు భద్రత కల్పించడం పోలీసుల విధి అని ఆయన తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పోలీసులు గౌరవించాలని, ప్రతీ కేసులో విచారణ పక్కాగా జరగాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమా దాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆ యన కోరారు. ఈ విషయంలో హైవే అథారిటీ, రవాణా శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. అంతకుముందు జిల్లా ఎస్‌పి రాజేష్ చంద్ర జిల్లా పోలీసు విభాగం పనితీరుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కాగా కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన డిజిపి జితేందర్‌ను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, పోలీసు కమిషనర్ సాయిచైతన్య మర్యాద పూర్వకంగా కలిశారు.

# నిజాయితీ చాటుకున్న ఆర్‌టిసి సిబ్బంది

### అభినందించి, సన్మానించిన సంస్థ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజి ఎస్‌ఆర్‌టిసి) సిబ్బంది నిజాయితీ చాటుకున్నారు. ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణించి తమ బ్యాగులను, విలువైన వస్తువులను మరచిపోయిన ప్రయాణికుల తిరిగి భద్రంగా అందజేశారు. అలా అందజేసిన ఆర్‌టిసి సిబ్బందిని సంస్థ ఎండి విసి సజ్జనార్ శుక్రవారం వారిని బస్‌భవన్‌కు పిలిపించుకుని అభినందించడమే కాకుండా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వెంకన్న, సిటిఎం (కమర్షియల్) శ్రీధర్, సిపిఎం ఉషాదేవి పాల్గొన్నారు. ఈ నెల 25న సూర్యాపేట హైదరాబాద్ మార్గంలో వెళ్తోన్న బస్సులో ప్రయాణికురాలు తన బ్యాగ్‌ను మరిచిపోయారు. బస్సు సూర్యాపేట బస్‌స్టేషన్‌కు చేరుకోగానే ఆ బ్యాగ్‌ను కండక్టర్ కె అంజయ్య, డ్రైవర్ యాకుబ్ పాషా గుర్తించారు. అందులో రూ.6 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ ఉన్నాయి. వెంటనే వారు బ్యాగ్‌ను సూర్యాపేట డిపోలో అప్పగించారు. అనంతరం ఆర్‌టిసి అధికారుల సమక్షంలో ఆ బ్యాగ్‌ను ప్రయాణికురాలికి అందజేశారు. ఇంకొక ఘటనలో.. హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ పుష్పక్ బస్సులో ఒక ప్రయాణికురాలు రూ.8 లక్షల విలువైన బంగారు ఆభరణాలతో కూడిన బ్యాగ్‌ను మరిచిపోయారు. ఈ నెల 15న బస్సు ఎయిర్ పోర్ట్ నుంచి లింగపల్లికి వస్తుండగా



అల్విన్ క్రాస్‌రోడ్ వద్ద ఆ బ్యాగ్‌ను డ్రైవర్ ముబిన్ గుర్తిం చారు. దానిని మియాపూర్-2 డిపో అధికారులకు అందజేశారు.

మరొక ఘటనలో ఎయిర్‌పోర్ట్ బస్సులో శిల్పారామం వద్ద ఒక ప్రయా ణికుడు బ్యాగ్‌ను మరిచిపోయారు. అందులో రూ.3.50 లక్షల నగదు, 2 బంగారు గాజులు, ల్యాప్ టాప్.. మొత్తం 5 లక్షల విలువైన వస్తువులు ఉన్నా యి. వాటిని డ్రైవర్ రమేశ్ గుర్తించి.. అధికారుల సమక్షంలో ప్రయాణికుడికి అందజేశారు. ఈ నెల 25న ఈ ఘటన జరిగిందని ఆర్‌టిసి అధికారులు తెలిపారు. మానవత్వం చాటుకున్న సూర్యాపేట, మియాపూర్-2 డిపోలకు చెందిన సిబ్బంది కె అంజయ్య, డ్రైవర్లు యాకుబ్ పాషా, ముబీన్, రమేశ్‌ను ఆర్‌టిసి ఎండి సజ్జనార్ అభినందించారు. వారందరినీ హైదరాబాద్ బస్ భవన్‌కు పిలిపించుకుని ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం సన్మానించారు. మూడు వేర్వేరు ఘటనల్లో ప్రయాణికులు పోగొట్టుకున్న రూ. 19 లక్షల విలువైన బ్యాగ్‌లను ప్రయాణికులకు అందజేయడం ఆర్‌టిసి సిబ్బంది నిజాయితీకి నిదర్శనమని సజ్జనార్ అన్నారు. ఆర్‌టిసి సిబ్బంది ఒక వైపు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూనే.. సేవాభావం కలిగి ఉండటం గొప్పవిషయమని కొనియాడారు.

# స్టాక్ మార్కెట్ పెట్టుబడుల పేరిట రూ. 150 కోట్లకు కుచ్చుటోపి

### జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌కు బారులు తీరిన బాధితులు

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), మే 30, ప్రభాతవార్త:** స్టాక్ ఎక్స్చేంజ్‌లో పెట్టుబడులు పెడితే లక్షకు లక్ష లాభం మీ పెట్టుబడికి భరోసా భారీ ప్రకటనలతో ఒక స్టాక్ ఎక్స్చేంజ్ పేరుతో ఘరాన మోసానికి పాల్పడిన సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలంరేపింది. బాధితులు, పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. స్వాతి, బాలాజీలు పెన్‌గ్విన్ చాటింగ్ స్టాక్ మార్కెట్ కంపెనీ పేరుతో ఒక సంస్థను ప్రారంభించారు.

ఈ పేరు ద్వారా అమాయకులను బురిడి కొట్టించి లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే కొద్ది రోజుల్లోనే లక్షకు లక్ష తిరిగి ఇస్తామని మొదట పెట్టుబడి పెట్టిన లక్ష రూపాయలకు కంపెనీ గ్యారెంటీ ఉంటుందని నమ్మించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఈ కంపెనీకి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని పెట్టుబడుదారులను నమ్మించారు. కంపెనీలో కేవలం 150మందికే స్థానం ఉందని, ఆలోచించినా ఆశాభంగం అని ప్రకటనలు గుప్పించడంతో పొట్టపట్టుకుని కూడబెట్టిన డబ్బులు ఈ కంపెనీలో పెట్టుబడులు పెట్టారు. కొన్ని సంవత్సరాల వరకు అధిక వడ్డీని వినియోగదారులకు అందిస్తూ పెట్టుబడిదారులను నమ్మించారు. దీంతో కంపెనీ కోట్ల రూపాయలకు పడగెత్తడంతోపాటు వినియోగదారులతో కిటకిటలాడింది.

గత కొద్దిరోజులుగా కంపెనీ వ్యవహారంపై అనుమానం వచ్చిన వినియోగదారులు తమ పెట్టుబడులను తిరిగి చెల్లించాలని ఒత్తిడి చేయడంతో ఒక్కసారిగా కంపెనీ మూతపడింది. ఉన్నట్టుండి కంపెనీ మూతపడడంతో దిక్కుతోచని వినియోగదారులు పోలీసలను ఆశ్రయించారు. ఒకరితరువాత ఒకరిగా వందలమంది జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు చేరుకోవడంతో పోలీసులు కూడా ఖంగుతిన్నారు. జీడిమెట్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో బాధితుల నుండి ఫిర్యాదులు తీసుకుని స్వాతి బాలాజీలపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# జూన్ 1న ఎడ్‌సెట్ పరీక్ష

### 38,758 మంది దరఖాస్తు

### కన్వీనర్ వెంకట్రామ్‌రెడ్డి

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బిఈడీ కాలేజ్‌ల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే ఎడ్ సెట్-2025 పరీక్షను జూన్ 1న నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 74 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎడ్‌సెట్-2025కి 38,758 మంది దరఖాస్తు చేసుకున్నారని ఎడ్ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ బైరు వెంకట్రామ్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 7,218 మంది పురుషులు ఉండగా, 31,539 మంది మహిళలున్నారు. పరీక్షను జూన్ 1న రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు మరో సెషన్‌ను నిర్వహించనున్నారు. పరీక్షను సిబిటి విధానంలో నిర్వహించనున్నారు. నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించబోమని.. పరీక్షా కేంద్రంలోనికి పరీక్షకు 2 గంటల ముందు నుంచే అనుమతిం చనున్నట్టు అధికారులు ప్రకటించారు.

## జంతువుల రవాణా సవ్యంగా జరిగేలా చూడాలి

### ఎస్‌పిలు, కమిషనర్లకు డిజిపి జితేందర్ ఆదేశం

**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** వచ్చే నెల ఏడవ తేదీన జరగనున్న బక్రీద్ సందర్భంగా జంతువుల రవాణా సవ్యంగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లను డిజిపి జితేందర్ ఆదేశించారు. పలు సందర్భాలలో పశువులు ముఖ్యంగా ఆవులతో పాటు చిన్న వయస్సులో వున్న లేగ దూడలను కొందరు అక్రమంగా రవాణా చేస్తుంటారని, వీటి ని ఆపేందుకు ఇంకొందరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటారని, ఇలాంటి ఘటనలు ఆయా ప్రాం తాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తాయని డిజిపి తెలిపారు. ఈ మేరకు డిజిపి కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. జంతువుల రవాణా అంతా నిబంధన ల మేరకే జరగాలని, ఎక్కడా వీటి ఉల్లంఘన వుండకూడదని, ప్రతీచోట వెటర్నరీ వైద్యులు అందు బాటులో వుండాలని, వారి అనుమతి తరువాతే రవాణా జరగాలని డిజిపి ఆదేశించారు. బక్రీద్ సందర్భంగా గతంలో కొన్నిచోట్ల అవాంఛనీయ ఘట నలు చోటుచేసుకున్న ఉదంతాలు వున్నందున పోలీసు అధికారులు ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా చూడాలని ఆయన ఆదేశించారు. బక్రీద్ సందర్భంగా ఎవరైనా చట్టాన్ని ధిక్కరిస్తే వారిపై కఠినంగా వ్యవహరించాలని డిజిపి ఆదేశించారు.




సిఐటియు నూతన కార్యాలయ ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న సీఐటియూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్

## శ్రామికవర్గ పోరాటాలకు కేంద్రం సిఐటియు నూతన కార్యాలయం

### సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 30, ప్రభాతవార్త:** శ్రామిక వర్గ పోరాటాలకు కేంద్రం సీఐటియూ నూతన కార్యాలయమని సీఐటియూ జాతీయ ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ అన్నారు. శుక్రవారం ముషీరాబాద్‌లోని రిసాలగడ్డలో సీఐటియూ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సీఐటి యూ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఐటియూ సీనియర్ నాయకులు పి.రాజారావు జెండా ఆవిష్కరించారు. చుక్క రాములు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో తపన్‌సేన్ మాట్లాడుతూ సీఐటి యూ కార్యాలయం మొత్తం కార్మికుల నుండి వసూలు చేసిన నిధితోనే కట్టటం జరిగిందని, కార్మికులు ఇలా నిధిని ఇవ్వటం అభినందనీయమన్నారు. దేశంలో పాలకులు అవలంభిస్తున్న విధానాలు ప్రజలు, కార్మికుల మధ్య కుల మతవిద్వేషాలు రెచ్చగొడుతూ ఐక్యతను విచ్ఛిన్నం చేసేవిగా ఉంటున్నాయని విమర్శించారు.

## ప్రాణం తీసిన పార్కింగ్ గొడవ

### ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులు

### పరారీలో నిందితుడు

**హైదరాబాద్ (ఎల్‌బినగర్), మే 30, ప్రభాతవార్త:** పార్కింగ్ చేసిఉన్న కారును తాకించాడనే కోపంతో ఓ వ్యక్తిని చితకబాదగా అతడు మృతి చెందాడు. ఈ విషయంపై అపార్టుమెంట్ వాసులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోలేదు. కాగా ఈ ఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కొత్తపేట డివిజన్ న్యూమారుతినగర్ కాలనీ వైష్ణవి రుతిక అపార్టుమెంట్‌లో ఈనెల 21న ఈ ఘటన జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన గంద్ర నాగిరెడ్డి(48) రియల్ ఎస్టేట్ వ్యాపారి. అదే అపార్ట్‌మెంట్‌లో అద్దెకుంటున్న పూరి కామాక్షి ఇంటికి ఆమె అల్లుడు కృష్ణ రాజమండ్రి నుంచి వచ్చాడు. అతడు తన కారును అపార్ట్‌మెంట్ వద్ద పార్కు చేశాడు. ఆ తర్వాత వచ్చిన నాగిరెడ్డి కూడా అతడి కారు వెనక తన కారు పార్కు చేశాడు. అయితే కృష్ణ తిరిగి వెళుతుండగా ఆయన కారుపై గీతలు కనిపించడంతో నాగిరెడ్డిని



మృతుడు నాగిరెడ్డి (ఫైల్)

పిలిపించాడు. ఇద్దరి మధ్య జరిగిన గొడవ ఘర్షణకు దారితీసింది. ఈ సందర్భంగా జరిగిన దాడిలో రియల్ ఎస్టేట్ వ్యాపారి నాగిరెడ్డికి బలమైన గాయాలు కాగా బాధితుడిని ఆస్పత్రికి తరలించగా పరీక్షించి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కాగా అదేరోజు రాత్రి మృతుడు నాగిరెడ్డి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసి పదిరోజులు దాటినా వారు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచారు. ఇదిలా ఉండగా నాగిరెడ్డిపై దాడిచేసి అతని మరణానికి కారణమైన నిందితుడు కృష్ణ అదేరోజు పారిపోగా కామాక్షి కూడా ఇంటికి తాళం వేసి వెళ్లిపోయింది. పోస్టుమార్టం నిమిత్తం నాగిరెడ్డి మృతదేహాన్ని ఆయన సొంత గ్రామానికి తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బాధిత కుటుంబసభ్యురాలు సంతోష్‌గుప్తా, న్యాయవాది అతుల్ అగర్వాల్, శ్రీనివాస్ తదితరులు

## అగ్నిమాపక శాఖ నిర్లక్ష్యం వల్లే 17 మంది ప్రాణాలు పోయాయి

### గుల్జార్‌హౌజ్ అగ్నిప్రమాద ఘటనపై న్యాయవిచారణ జరపాలి: బాధిత కుటుంబసభ్యులు


**హైదరాబాద్, మే 30, ప్రభాతవార్త:** ఇటీవల గుల్జార్‌హౌస్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించాలని, అగ్నిమాపక శాఖ నిరక్ష ్యం వల్లే 17 మంది తమ కుటుంబసభ్యుల ప్రాణాలు కోల్పోయా రని బాధిత కుటుంబసభ్యురాలు సంతోష్‌గుప్తా ఆరోపించారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో గోషామహల్ నివాసి శ్రీనివాస్, న్యాయవాది అతుల్ అగర్వాల్‌తో కలిసి ఆమె మాట్లాడారు. ఈ అగ్నిప్రమాదంలో తల్లిదండ్రులు, సోదరుడు, బాబాయి కుటుంబాలతోపాటు తన కూతుర్ని కూడా కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన ఇన్ని రోజులైనా ప్రభుత్వ అధికారులు నిరక్ష ్యంగా మాట్లాడడం తమను తీవ్రంగా కలిసి వేస్తుందని అందుకే మీడి యా ముందుకు రావాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ సైతం ఇప్పటివరకు తమని సంప్రదించలేదని ఇంత పెద్ద ఘటన జరిగి నప్పటికీ ప్రభుత్వ అధికారుల నిరక్ష ్యం స్పష్టంగా కనిపిస్తున్న నేపథ్యంలో ఈ ఘటనపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

31-05pg10.qxd:31-05pg10.qxd 01/01/01 7:56 AM Page 1



## ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో..

# పూజ, గుల్వీర్, నందినికి గోల్డ్ మెడల్స్



పూజ




అగసర నందిని




గుల్వీర్ సింగ్

### పారుల్‌కు రజతం

### 18 పతకాలతో రెండో స్థానంలో భారత్

**న్యూఢిల్లీ:** ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025 భారత్ ఖాతలో మరో 3 స్వర్ణ పతకాలు జమ అయ్యాయి. దీంతో ఇప్పటి వరకూ భారత్ 18 పతకాలతో రెండో స్థానంలో ఉంది. దక్షి ణ కొరియాలోని గుమిలో శుక్రవారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ నాల్గవరోజున పూజ, అగసర నందిని, గుల్వీర్ సింగ్‌లు స్వర్ణ పతకాలను దక్కిం చుకోగా, పారుల్‌చౌదరి రజతం సాధించింది. మహిళల హైజంప్‌లో భారత అథ్లెట్ పూజ స్వర్ణం సాధించింది. దీంతో ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో బంగారు పతకం సాధించిన రెండవ భారతీయ మహిళా హైజంపర్‌గా నిలిచింది. పూజా సీజన్‌లో అత్యుత్తమ 1.89 మీటర్లు ఎగిరి అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఆమె ప్రయత్నం ఆమె సొంత అండర్20 జాతీయ రికార్డును కూడా బద్దలు కొట్టింది. ఆ తర్వాత 18 ఏళ్ల ఆమె సీనియర్ జాతీయ రికార్డును సమం చేయడానికి 1.92 మీటర్లు ప్రయత్నించింది కానీ తప్పిపోయింది. ప్రస్తుత రికార్డు 1.92 మీటర్లు సహానా కుమారి 2012లో నెలకొల్పింది. పూజకు ముందు, ఆసియా ఛాంపియన్‌షిప్‌లలో హైజంప్‌లో స్వర్ణ పతకం గెలుచుకున్న బాబీ అలోసియస్ ఏకైక భారతీయ మహిళ. 2000 సంవత్సరంలో జరిగిన ఈ టోర్నీలో స్వర్ణం, 2002 లో రజతం సాధించింది. ఇక ఆసియాడ్ కాంస్య పతక విజేత నందిని అగసర సంచలనాత్మక ఫైనల్‌ల్యాప్ ప్రయత్నంతో హెప్టాథ్లాన్ స్వర్ణం గెలుచుకుంది. ఫైనల్ ఈవెంట్ అయిన 800 మీటర్ల కంటే ముందు చైనాకు చెందిన లియు జింగీ కంటే 54 పాయింట్ల వెనుకబడి ఉన్న స్వింగ్ భారత క్రీడాకారిణి 5941 పాయింట్ల వ్యక్తిగత అత్యుత్తమ స్కోరుతో టైటిల్‌ను కైవసం చేసుకోవడానికి తిరిగి దూసుకెళ్లింది. ఈ 800 మీటర్ల పరుగు పందెంలో నందిని 2:15.54 సమయంలో 885 పాయింట్లు సాధించగా, లియు 2:24.87 సమయంలో 759 పాయింట్లు సాధించి, తన ప్రతిభను నిరూపించుకుంది. ఇక గుల్వీర్ సింగ్ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తన రెండవ స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నాడు, ఉత్కంఠభరితమైన పురుషుల 5000 మీటర్ల ఫైనల్‌లో కొత్త మీట్ రికార్డును నెలకొల్పాడు.

జాతీయ రికార్డు హోల్డర్ 13:24.77 సమయంతో థాయిలాండ్‌కు చెందిన కీరన్ టుంటివేట్ (13:24.97) మరియు జపాన్‌కు చెందిన నాగియ మోరి (13:25.06)లను అధిగమించాడు. ఈ విజయం గుల్వీర్‌కు సంచలనాత్మక డబుల్ పతకాన్ని అందించింది, అతను అంతకుముందు 10,000 మీటర్లలో ప్రారంభ రోజున 28:38.63 సమయంతో స్వర్ణం సాధించాడు. అలాగే మహిళల 3000 మీటర్ల స్టీపుల్ చేజ్‌లో జాతీయ రికార్డును బద్దలు కొట్టే ప్రయత్నంలో పారుల్‌చౌదరి రజత పతకాన్ని కైవసం చేసుకుంది.



## సింగపూర్ ఓపెన్ టోర్నీలో.. సెమీఫైనల్స్‌కు

# సాత్విక్-చిరాగ్ జోడీ

### వరల్డ్ నంబర్ 1 మలేసియా జోడీ చిత్తు

**న్యూఢిల్లీ:** సింగపూర్ ఓపెన్ టోర్నమెంట్‌లో భారత అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి సెమీఫైనల్స్‌కు చేరారు. సింగపూర్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ప్రపంచ నంబర్ 1, మలేషియా ద్వయం గో స్జె ఫీ-నూర్ ఇజ్జుద్దీన్‌పై వరుస గేమ్‌ల విజయంతో సింగపూర్ ఓపెన్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లి ఈ సీజన్‌లో తమ తొలి టైటిల్‌ను సాధించే లక్ష్యంతో ఉంది. ఈ మ్యాచ్ మొదటి నాలుగు పాయింట్లలో రెండు సర్వీస్ ఫాల్ట్‌లతో ప్రారంభమైంది. ఈ రెండు జట్లు ప్రారంభ అవకాశంలో కోణీయ రిటర్న్‌లను అమలు చేసేందుకు ప్రయత్నించడంతో పోటా పోటీగా పోరు సాగింది. ఫలితంగా, స్కోరు 1-1 నుండి 7-7కి సమానంగా కదిలింది, తర్వాత విరామ సమయానికి భారత జట్టు మూడు పాయింట్ల పెరుగుదలను పొందింది, సాత్విక్ సర్వ్‌ను మరియు మూడవ షాట్‌ను డిక్టేట్ చేశాడు. సాత్విక్ సర్వీస్ తప్పిదానికి పాల్పడే ముందు భారత జంట 15-11తో ఆధిక్యంలోకి వెళ్లేందుకు ఒత్తిడిని కొనసాగించింది. అయితే ప్రత్యర్థి జట్టులోని ఇజ్జుద్దీన్ జంప్ స్మాష్‌తో 13-15తో అంతరాన్ని తగ్గించాడు. సాత్విక్ చేసిన దారుణమైన ఫోర్‌హ్యాండ్ స్మాష్ భారత్‌ను 18-15తో ముందుకు తీసుకెళ్లింది. ఆ తర్వాత ఇజ్జుద్దీన్ ఒక వైడ్ కొట్టగా, అంతకుముందు లాంగ్ షాట్ పంపిన చిరాగ్ స్ట్రెయిట్ స్మాష్‌తో తనను తాను తిరిగి పొంది మూడు గేమ్ పాయింట్లు సాధించాడు. గోహ్ సర్వీస్ రిటర్న్‌ను నెట్‌లోకి త్రోచేయడం ద్వారా ఇండియన్స్‌కు తొలి గేమ్ మరియు తొలి ఆధిక్యం లభించింది. ఇక రెండవ గేమ్ ప్రారంభంలో చిరాగ్ కొన్ని తప్పిదాలు చేశాడు, కానీ భారత ఆటగాళ్లు హైస్పీడ్ ఎక్స్ఛేంజ్‌లలో వేగం కొనసాగించడంలో బాగా రాణించడంతో స్కోరు 6-6తో ఉంది. ఆ తర్వాత సాత్విక్-చిరాగ్ వరుసగా నాలుగు పాయింట్లు సాధించి, ప్రత్యర్థి ప్రయత్నాలకు అడ్డుకట్ట వేశారు. చిరాగ్ చేసిన బాడీ స్ట్రో ఇజ్జుద్దీన్ బలహీనంగా నెట్‌లోకి రిటర్న్ చేయడంతో, విరామ సమయానికి భారత్ నాలుగు పాయింట్ల ఆధిక్యంలో నిలిచింది. విరామం తర్వాత నెట్ వద్ద పదునైన బ్యాక్‌హ్యాండ్ భారత జట్టును 15-9కి తీసుకెళ్లింది. ఆ తర్వాత సాత్విక్ ఉరుములతో కూడిన స్మాష్‌తో స్కోరును 16-10కి పెంచాడు. భారత జట్టు కొన్ని అనవసర తప్పిదాలు చేసినప్పటికీ, సాత్విక్ మరోసారి పునరాగమనం చేసి ఐదు మ్యాచ్ పాయింట్లు సాధించాడు. ప్రత్యర్థుల మరో తప్పిదం తర్వాత సాత్విక్, చిరాగ్ ద్వయం విజయాన్ని ఖాయం చేసుకుంది.

# సెంచరీ లేకుండా 400 రన్స్

### 238 పరుగుల తేడాతో వెస్టిండీస్ ఓటమి

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ వన్డేలో ఇంగ్లండ్‌జట్టు చరిత్రసృష్టించింది. బర్మింగ్‌హామ్ వేదికగా విండీస్‌తో తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై ఇంగ్లాండ్ 238 పరుగులు తేడాతో భారీ విజయం నమోదు చేసింది. అయితే ఒక్క ప్లేయర్‌కూడా సెంచరీ చేయకుండా ఇంగ్లండ్ 400 పరుగులుచేసిన తొలి జట్టుగా రికార్డు కెక్కింది. మూడు వన్డేలసిరీస్‌లో సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఈ ఫీట్ సాధించింది. బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 400 పరుగులు చేసింది. బెన్ డక్కెట్(60), జోరూట్(57), హ్యారీ బ్రూక్(58), జాకోబ్ బెతెల్(82) హాఫ్ సెంచరీలతో రాణించగా, జేమీ స్మిత్(37), విల్ జాక్స్(39) విలువైన పరుగులు చేశారు. వన్డే క్రికెట్ చరిత్రఈ మ్యాచ్‌తో ఇంగ్లండ్ రెండు రికార్డ్‌లను తమ పేరిట లిఖించుకుంది. కాగా 401 పరుగుల భారీ లక్ష్యఛేదనలో దిగిన విండీస్ తేలిపోయింది. ఇంగ్లాండ్ బౌలర్ల దెబ్బకు 26.2 ఓవర్లలోనే 162 పరుగులు ఆలౌటైంది.


## హాకీ ఆసియా కప్‌లో..

# పాకిస్థాన్‌కు గుడ్ బై!

### భారత్, పాక్ మధ్య నో మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఉద్రిక్తతల కారణంగా ఈ ఏడాది భారత్‌లో జరిగే ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో పాకిస్థాన్ పాల్గొనడంపై తీవ్ర సందేహం నెలకొంది. పఠాన్‌కోట్ వైమానిక స్థావరంపై ఉగ్రవాద దాడి జరిగిన కొన్ని నెలల తర్వాత జరిగిన 2016 జూనియర్ ప్రపంచ కప్‌లో పాకిస్తాన్ హాకీ జట్టు చివరిసారిగా భారతదేశంలో బహుళ దేశాల ఈవెంట్‌లో పాల్గొనలేదు. ఆ ఈవెంట్‌లో పాకిస్తాన్ జట్టు స్థానంలో మలేషియా వచ్చింది. మళ్లీ ఇటీవల భారత్, పాక్ మధ్య కాల్పులు జరిగి, ఉద్రిక్త వాతావరణం నేపథ్యంలో ఆసియా హాకీ కప్ టోర్నమెంట్ జరగనుంది. ఈ ఆసియా కప్ ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 7 వరకు బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరుగుతుంది. ఆతిథ్య భారతదేశం, పాకిస్తాన్, జపాన్, కొరియా, చైనా, మలేషియా, ఒమన్ మరియు చైనీస్ తైపీదేశాలు వచ్చేఏడాది నెదర్లాండ్స్ మరియు బెల్జియంలో జరగనున్న ప్రపంచ కప్‌కు అర్హత టోర్నమెంట్ అయిన ఈ 12వ ఎడిషన్ కాంటినెంటల్ షోపీస్‌లో పాల్గొననున్నాయి. భారత్ సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్తతల నేపథ్యంలో పాకిస్తాన్ భారతదేశానికి వచ్చేందుకు అనుమతి లభించకపోతే, టోర్నమెంట్‌ను ఏడుజట్లతోకూడిన వ్యవహారంగా చేయాలా లేదా ఖాళీగా ఉన్న స్థానాన్ని భర్తీ చేయడానికి కొత్త జట్టును తీసుకు రావాలా అనేది ఇంకా ఎటూ తేలని పరిస్థితి నెలకొంది.

# నార్వే చెస్ ఓపెన్ టోర్నీ ఛాంపియన్ గుకేష్



**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ డి గుకేష్ నార్వే చెస్ ఓపెన్‌లో ఛాంపియన్‌గా నిలిచాడు. అమెరికన్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాతో జరిగిన ఉత్కంఠభరితమైన ఆర్మగెడాన్ టైబ్రేక్‌లో గుకేష్ విజేతగా నిలిచాడు, కానీ మరో భారత్ గ్రాండ్ మాస్టర్ అర్జున్ ఎరిగైసి మాగ్నస్ కార్ల్‌సెన్ చేతిలో ఓటమిపాలయ్యాడు. శుక్రవారం జరిగిన తన భారత ప్రత్యర్థి గుకేష్‌తో జరిగిన రౌండ్ 4 గేమ్‌లో ప్రపంచ 3వ నంబర్ కరువానా చాలా వరకు పావు ఆధిక్యాన్ని పొందాడు, అయితే గుకేష్ అద్భుతమైన రక్షణ నైపుణ్యాల కారణంగా ఫాబియానో నాలుగు గంటలకు పైగా ఉత్కంఠభరితమైన పోరులో దానిని గణనీయమైన ఆధిక్యంగా మార్చుకోలేకపోయాడు. గుకేష్ తెల్లటి పావులతో ఆడుతూ, ఆర్మగెడాన్‌లో మూడు నిమిషాల భారీ ఆధిక్యాన్ని సాధించాడు. క్లాసికల్ స్లగ్‌ఫెస్ట్ సమయంలో క్లిష్ట పరిస్థితి నుండి బయటపడిన తర్వాత, భారత ఆటగాడు కరువానాను అధిగమించి ఆట నుండి 1.5 పాయింట్లు తీసుకున్నాడు. ఈ డబుల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్ టోర్నమెంట్‌లో క్లాసికల్ ఫార్మాట్‌లో గెలిస్తే ఆటగాళ్లకు మూడు పాయింట్లు లభిస్తాయి, డ్రా అయితే ఒక్కొక్కరికి ఒక పాయింట్ లభిస్తుంది. అయితే, ప్రతిష్టంభనను ఛేదించడానికి ఆటగాళ్ళు వెంటనే ఆర్మగెడాన్ టైబ్రేక్ ఆడాల్సి వచ్చింది. చివరకు గుకేష్ గెలుపొంది ఛాంపియన్‌గా నిలిచాడు.

ప్రపంచ 2వ నంబర్ ఆటగాడు నకమురాపై మూడో రౌండ్‌లో అద్భుతమైన క్లాసికల్ విజయం తర్వాత కరువానాపై తాజాగా జరిగిన ఉత్కంఠభరితమైన విజయం తర్వాత గుకేష్, ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ కార్ల్‌సెన్ నేతృత్వంలోని ఆరుగురు ఆటగాళ్ల ఫీల్డ్‌లో 4.5 పాయింట్లతో ఉన్నాడు. కాగా ప్రపంచ నంబర్ 1 కార్ల్‌సెన్ భారత నంబర్ 2 ఎరిగైసితో జరిగిన ఎండ్ గేమ్‌లో తన వ్యూహాత్మక ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు. అతను నల్లటి పావులతో ఆడి మూడు పూర్తి పాయింట్లు సాధించాడు. రౌండ్ 3లో కరువానా చేతిలో ఓడిపోయిన తర్వాత రెండు రోజుల్లో 4వ రౌండ్‌లో ఎరిగైసికి ఇది రెండో ఎదురుదెబ్బ.

# సెన్సెక్స్, నిఫ్టీలకు స్వల్ప నష్టాలే!

## వారాంతంలో ఈక్విటీల్లో అనిశ్చితి



**ముంబయి, మే 30:** ఈక్విటీ బెంచ్‌మార్క్ సూచీలు వారాంతంలో దిగువన ముగిసాయి. వారం మొత్తం అప్రమత్తపు సూచీలు, ఏకీకృత జాగ్రత్తలతోనే నడిచాయి. ఇన్వెస్టర్లు ఎక్కువగా మార్చి త్రైమాసిక ఫలితాలపై ఫోకస్ పెంచారు. అలాగే నాలుగోత్రైమాసికం జిడిపి గణాంకాలపైనా దృష్టిసారించడంతో ఆచితూచి కొనుగోళ్లు జరిపారు. వీటికితోడు ప్రపంచ వాణిజ్యం, స్టాక్ సూచీల్లోని అనిశ్చితి కూడా కొంత తోడయింది. వీటిలో ప్రధానంగా అమెరికా సుంకాలు కూడా ఉన్నాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 81,451.01 పాయింట్లవద్దముగిసింది. 182.01 పాయింట్లు దిగజారింది. ఒకదశలో 81,698.21నుంచి 81,286.45 మధ్యలోనే ఊగిసలాడింది. అదేవిధంగా ఎన్ఎస్ఇ నిఫ్టీ కూడా 24,750.70 పాయింట్లవద్ద ముగిసింది. 82.90 పాయింట్లవద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో కొంతమేర 24,863.95 పాయింట్లనుంచి 24,717.40 పాయింట్లమధకూడా ట్రేడింగ్ జరిగింది. ప్రత్యేకించి వారాంతంలో కీలక రంగాల్లో సూచీలు కొంతమేర నష్టాల్లోనే ముగిసాయి నిఫ్టీ ఐటిసూచీ 1.12, మెటల్ 1.07, ఆటో 0.98 శాతం చొప్పున నష్టాలు చవిచూసాయి. ప్రపంచ మార్కెట్ల ధోరణులు, ఎగుమతి ఆధారిత రాబడులే ఇందుకు మూలం అని తేలింది. నిఫ్టీ పిఎస్‌యు బ్యాంకు సూచీ భారీగాపెరిగింది. 2.88 శాతంపెరిగి మహారాష్ట్ర బ్యాంకు యుకో బ్యాంకులు రెండూకూడా స్థిరాస్తిప్రమాణాలు మెరుగు పడటంతో కొంతమేర పెరిగాయి. నిఫ్టీ మీడియా సూచలో ఎంపికచేసిన కౌంటర్లు మెరుగయ్యాయి. ఆర్థికసేవలరంగం స్వల్పంగా లాభపడింది నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ, స్మాల్‌క్యాప్ 100 సూచీలు 0.06 శాతం చొప్పున క్షీణించాయి. నిఫ్టీలో ఎటర్నల్ 4.98, ఎస్‌బిఐ 1.80, హెచ్‌డిఎఫ్‌సి 0.94శాతం, ఎల్అండ్‌టి 0.58, డాక్టర్ రెడ్డీస్ 0.22శాతం పెరిగాయి. ఇక నష్టాల్లో బజాజ్ ఆటో 3.10, హిందాల్కో 2.27, శ్రీరామ్‌ఫైనాన్స్ 1.90, హెచ్‌సిఎల్ టెక్ 1.81, టెక్ మహీంద్ర 1.69శాతం క్షీణించాయి. మొత్తంగా చూస్తే ఎన్ఎస్ఇ ప్రతికూలంగానేఉంది. నిఫ్టీలో 1581 స్టాక్స్ క్షీణిం చాయి. 1299 స్టాక్స్ లాభపడితే 75 స్టాక్స్ స్థిరంగా ట్రేడ్ అయ్యాయి. మొత్తం ఎన్ఎస్ఇ జాబితా అయిన కంపెనీల మార్కెట్ టర్నోవర్ మొత్తం 5.18 లక్షలకోట్లుగా నిలిచింది.

### ముత్తూట్‌కు కలిసొచ్చిన ఆర్బీఐ ఆదేశాలు!

**ముంబయి, మే 30:** ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు సుమారు ఏడుశాతానికిపైగా పెరిగాయి. ఆర్థిక మంత్రిత్వశాఖ ఆర్‌బిఐకి జారీచేసిన సూచనలే ఇందుకు కీలకం అని తేలింది. రిటైల్ రుణాల రంగంలో బంగారం తాకట్టు రుణాల నిబంధనలు సడలించింది. ఆర్థికసేవల విభాగం రెండులక్షలకు లోబడి రుణాలు తీసుకునేవారిని మినహాయించాలని సూచించింది. ముత్తూట్ ఫైనాన్స్ లోన్‌బుక్‌లో 63శాతం మూడులక్షలలోపు రుణాలే ఉంటాయి. 2026 జనవరినుంచి ఈ నిబంధనలు అమలుచేయాలని ఆర్‌బిఐ ఆదేశించింది. ముసాయిదా రూల్స్‌లో ఆర్బీఐ తాకట్టు రుణాలిచ్చే బ్యాంకర్లు రుణవిలువ, తాకట్టు విలువ నిష్పత్తి 75శాతానికి మించి ఉండకూడదని నిర్దేశించింది. మొత్తం రుణకాలపరిమితికి వర్తిస్తుంది. బ్యాంకర్లు బంగారం తాకట్టురుణాల్లోకూడా అమలుచేయాలని ఆర్బీఐ ఆదేశించింది. దీనితో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు 6.9శాతంపెరిగి 2207.70కి చేరాయి. అయితే ఎన్ఎస్ఇ నిఫ్టీలోమాత్రం స్వల్పంగా క్షీణించాయి. గడచిన 12నెలల్లో ఈకంపెనీ షేర్లు 31.51 శాతంపెరిగాయి. వార్షిక పద్ధతిలోచూస్తే 3.05శాతంపెరిగాయి. మొత్తం ట్రేడ్ అయినషేర్లు 30రోజుల సగటుతో చూస్తే 4.5 రెట్లు పెరిగాయి. సూచీ సగటు వెయిటేజి 54.87గా నిలిచింది. మొత్తం 25 మంది స్టాక్ ఎనలిస్టుల్లో 15 మంది కొనుగోలుచేయవచ్చని, ఆరుగురు నిలిపి ఉంచుకోవచ్చని, నలుగురు మాత్రం ఉన్నస్టాక్ అమ్ముకోవచ్చని సూచించారు.

# జూన్ నుంచి మారుతున్న కొత్తరూల్స్!

**ముంబయి,మే 30:** ఆర్థికసంవత్సరంలో ఐదునెలలు గడిచేసరికి కేంద్ర ప్రభుత్వం అమలుచేయతలపెట్టిన కొన్ని నిబంధనలు, సవరణలు జూన్ నెలలో అమలుకు వస్తున్నాయి. వీటిలో ప్రధానంగా ఆర్థికరంగానికి సంబంధించి,స్టాక్, ఈక్విటీ,ఫండ్స్‌కు సంబంధించిన వాటితోపాటు ఐటి రిటర్నులు, జిఎస్టీరిటర్నులు వంటివికూడా ఉంటాయి. వీటితోపాటే పిఎఫ్, ఎఫ్‌డి వడ్డీరేట్లు, క్రెడిట్‌కార్డు వాడకాలపై ఛార్జీల సవరణలు ఉన్నాయి. ఇపిఎఫ్ఓ వ్యవస్థను అప్‌గ్రేడ్‌చేస్తూ ఇపిఎఫ్ఒ 3.0పేరుతో కొత్తవెర్షన్‌ను తీసుకువస్తోంది.




దీనితో మీ పిఎఫ్‌ఖాతానుంచి సొమ్ములు తీసుకోవడం మరింత సులువవుతుంది. కెవైసి అప్‌డేట్స్‌కోసం ఎక్కువ వేచి ఉండకుండా సరళీకృతంచేసింది. కొత్త సిస్టం క్లెయింలు వేగంగా ప్రాసెస్‌చేస్తుంది. ఎటిఎం కార్డుతరహాలో ఒకప్రత్యేక కార్డు కూడా ఉంటుంది. దీనితో పిఎఫ్‌సొమ్ము సులువుగా విత్‌డ్రాచేసుకోవచ్చు. ఇక ఫండ్స్‌లో కూడా కొత్త మార్పులు వస్తున్నాయి. కటాఫ్ సమయాల్లో మార్పులుచేసింది. ఫండ్స్‌లో పెట్టుబడులు, లేదా విత్‌డ్రాకు గడువులు విధించింది. ఇకపై ఆఫ్‌లైన్ లావాదేవీలకు కటాఫ్ మధ్యాహ్నం 3 గంటలు కాగా ఆన్‌లైన్ లావాదేవీలకు సాయంత్రం ఏడుగంటలు. ఈమార్పులు ఫండ్ కంపెనీలు మీ సొమ్మును మరింత సమర్థంగా నిర్వహించేందుకు వీలువుతుంది. అలాగే క్రెడిట్ కార్డు నిబంధనల్లో మార్పులుకూడావచ్చాయి కోటక్ బ్యాంకు క్రెడిట్‌కార్డు నిబంధనలు జూన్ ఒకటినుంచి మారుస్తోంది. ప్రామాణిక సూచనలు విఫలం అయినా డైనమిక్ కరెన్సీ మార్పిడిచేసినా కొత్తఛార్జీలు వర్తిస్తాయి. అలాగే యాక్సిస్ బ్యాంకు రివార్డులు, క్రెడిట్‌కార్డులో కొన్ని మార్పులుచేసింది. ఇవి జూన్ 20నుంచి అమలుకు వస్తాయి. ఎఫ్‌డీ రేట్లుకూడా మారుతున్నాయి.

# మార్కెట్లకు పది కంపెనీల ఐపిఒలు!

## వాణిజ్యం




**ముంబయి, మే 30:** దలాల్‌స్ట్రీట్‌కు వచ్చే వారం పది కంపెనీలు ఐపిఒకు వస్తున్నాయి. వీటిలో నాలుగు మెయిన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌మీద ఆరు చిన్నమధ్యతరహా సెగ్మెంట్‌లోను ఐపిఒలకు వస్తున్నాయి. అదనంగా మరో ఎస్ఎంఇ కంపెనీ కొనుగోళ్లకు ఆఫర్ ఇచ్చింది. బెంగళూరు కేంద్రంగా ఉన్న లీలాహోటల్స్, ఏగిస్ వోపాక్ టెర్మినల్స్, ప్రోస్టార్మ్ ఇన్ఫో సిస్టమ్స్, స్కోడా ట్యూబ్స్ వంటి కంపెనీలు జూన్2న ఎక్స్ఛేంజిలకు వస్తున్నాయి. ప్రోస్టార్మ్ ఇన్ఫో జూన్3వ తేదీ లిస్ట్ అవుతోంది. స్కోడా ట్యూబ్స్ షేర్లు కూడా జూన్2వ తేదీనే ఖరారవుతాయి. వీటిని కూడా ఎక్స్ఛేంజల్లో నాల్గవతేదీ లిస్ట్‌చేస్తారు. ఎన్ఎస్ఇ డేటా ప్రకారం స్కాస్ బెంగళూరు, ఏగిస్ వోపాక్ టెర్మినల్స్ ప్రోస్టార్మ్ ఇన్ఫో వంటివి 4.5 రెట్లు ప్రస్తుత కొనుగోళ్లుపెరిగాయి. ఏగిస్ 2.09 రెట్లు, ప్రోస్టార్మ్ కంపెనీ 9.2రెండురెట్లు కొనుగోళ్లుపెరిగాయి. ఎస్ఎంఇ ప్లాట్‌ఫామ్స్ వచ్చేవారం కూడా చురుకుగా కొనసాగే అవకాశం ఉంది. బ్లూ వాటర్ లాజిస్టిక్స్, నికితా పేపర్స్, ఆస్టోనియా ల్యాబ్స్, ఎన్ఆర్‌వందన టెక్స్ ఇండస్ట్రీస్, నప్ట్యూన్ పెట్రో కెమికల్స్, 3బి ఫిలిమ్స్ వంటివి ఈ ప్లాట్‌ఫామ్‌పైకి వస్తున్నాయి. వీటికి అదనంగా గంగా బాత్ ఫిట్టింగ్స్ పబ్లిక్ ఇష్యూ కూడా నాల్గవ తేదీనే ఉంది. 4-6 తేదీల్లో వీటి కొనుగోళ్లకు ఛాన్స్ ఇచ్చింది. 3బి ఫిలిమ్స్ షేర్ల కేటాయింపు కూడా జూన్2 లోపు ఖరారుచేస్తారు. గంగా బాత్ ఐపిఒ ఫిట్టింగ్స్ నాలుగో తేదీ ప్రారంభం అయి జూన్6న ముగుస్తుంది. కంపెనీ ఇష్యూద్వారా 32.65 కోట్లు నిధులు సమీకరించాలని లక్ష్యంపెట్టుకుంది. 6.67 మిలియన్ ఈక్విటీ షేర్లను జారీచేసింది. షేరుధర రూ.46 నుంచి 49వరకూ ఉంటుందని అంచనా.



# రెపోరేట్ల సవరణపై ఆర్బీఐ ఫోకస్!

### జూన్ 2 సమావేశంలో ఉంటుందన్న అంచనాలు

**ముంబయి,మే 30:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు (బిపిఎస్) తగ్గించే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు, బ్యాంక్ ట్రెజరీ హెడ్‌ల పోల్ అంచనా వేసింది. జూన్ 6న జరగనున్న సమీక్షలో ఈనిర్ణయం ప్రకటించవచ్చన్న అంచనాలున్నాయి. ఇందుకు ఆర్‌బిఐ ఎంపిసి జూన్ 4న సమావేశమై జూన్ 6న నిర్ణయాన్ని ప్రకటిస్తుంది. వరుసగా మూడో నెలలో కూడా కన్స్యూమర్ ప్రయిస్ ఇండెక్స్(సిపిఐ) తగ్గడం (ఆర్‌బిఐ మధ్యకాలిక లక్ష్యం 4 శాతం కంటే తక్కువగా ఉంది) బెంచ్‌మార్క్ రేట్లను మరింత తగ్గించడానికి అవకాశమిచ్చిందని నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర బ్యాంక్ ఆర్థిక వృద్ధిపై మరింత దృష్టి సారించిందని తెలిపారు. ఒకవేళ జూన్ ఎంపీసీలో ఆర్‌బిఐ కీలక రేట్లను తగ్గిస్తే వృద్ధికి మరింత మద్దతు ఇచ్చే ప్రయత్నంలో, ఫిబ్రవరి ఇంకా ఏప్రిల్ తర్వాత ఎంపిసి వరుసగా మూడవసారి రేటు తగ్గింపును చేపట్టినట్లవుతుంది. ప్రస్తుతం రిజర్వ్ బ్యాంక్ ఆర్థిక వృద్ధిపై ఫోకస్ పెంచినట్లు తెలుస్తోంది. ఏప్రిల్‌లో ఆర్‌బిఐ వైఖరిని తటస్థనుండి అకమోడేట్‌కి మార్చుకుంది. దీని అర్థం ఆర్థిక వృద్ధిని పెంచడానికి, ద్రవ్య సరఫరా విస్తరించడానికి కేంద్ర బ్యాంక్ సిద్ధంగా ఉంది. ఈ విధానంలో వడ్డీ రేట్లనుతగ్గించి, రేట్ల పెంపును తోసిపుచ్చు తుంది. ద్రవ్యోల్బణం ఆందోళన లేనప్పుడు వృద్ధికి మద్దతు అవసరమైనప్పుడు ఈ విధానాన్ని అవలంబిస్తారు. ఆర్‌బిఐ కేంద్రానికి జమచేసిన రూ.2.69 లక్షల కోట్ల భారీ డివిడెండ్ ఆర్థిక పరిస్థితిని సులభతరం చేస్తుందని, ఈ ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు లక్ష్యాన్ని 4.4 శాతంగా ఉంచడంలో ప్రభుత్వానికి సహాయపడుతుందని ఆర్థికవేత్తలు పేర్కొన్నారు. రేటు కోతలు వేగంగా విస్తరించడానికి ట్రెజరీ హెడ్‌లు ఆర్‌బిఐ నుండి మరిన్ని లిక్విడిటీ ఇంజెక్షన్లను ఆశిస్తున్నారు. ట్రంప్ విధించిన సుంకాలు భారత ఆర్థిక వ్యవస్థపై ద్రవ్యోల్బణాన్ని తగ్గించే ప్రభావం చూపుతాయని ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఇటీవల అన్నారు. ఆహార ద్రవ్యోల్బణం, ప్రధాన ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ లక్ష్యం కంటే తక్కువగా ఉండటంతో జూన్ పాలసీలో ద్రవ్యోల్బణ అంచనాలను సవరించవచ్చని కొంతమంది నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో ఆర్‌బిఐ వృద్ధి రేటు అంచనాలను మార్చుకునే అవకాశం లేదని చాలా మంది ఆర్థికవేత్తలు భావిస్తున్నారు.




# పతంజలిపై 'కార్పొరేట్' వ్యవహారాల దర్యాప్తు

**న్యూఢిల్లీ, మే 30:** కార్పొరేట్ నిబంధనలు ఉల్లంఘించిందని, కొన్ని లావాదేవీలు అనుమానంగా మారడం, నిధుల బదలాయింపు చట్టాలకు అనుగుణంగా లేకపోవడం వంటి అంశాలపై కేంద్రం సీరియస్ అయింది. కార్పొరేట్‌వ్యవహారాలశాఖ ఇందుకు సంబంధించి సంస్థకు నోటీసు జారీచేసింది. అలాగే నిధుల బదలాయింపు అంశాలపై దర్యాప్తునుచేపట్టింది. యోగా గురు రామ్‌దేవ్ కంపెనీ లావాదేవీలు బోగస్‌గా ఉన్నట్లు అనుమానిస్తోంది. కొన్ని స్పష్టమైన గణాంకాలు వెల్లడించడంలేదని దర్యాప్తు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నందున కంపెనీ వివరణ కోరింది. ఇందుకు పతంజలికి రెండునెలల గడువు ఇచ్చింది. పతంజలి ఆయుర్వేద ఇటీవలికాలంలో సవాళ్లను ఎదుర్కొంటున్నది. గత ఏడాది కంపెనీ యూనిట్ ఒకటి పన్ను ఎగవేతలు, అక్రమ రీఫండ్ క్లెయిమ్‌లకు సంబంధించి నోటీసులు అందుకుంది. సాంప్రదాయ వైద్యకంపెనీగా పతంజలి కొన్ని తప్పుదోవ పట్టించే వ్యాపార ప్రకటనలిచ్చిందని అభియోగాలున్నాయి. తీవ్రస్థాయి అస్వస్థతలు కేన్సర్ వంటి వాటికికూడా శాశ్వత నివారణ ఉందన్న ప్రచారంతో సుప్రీంకోర్టు వరకూ కేసులు వెళ్లాయి. దీనితో ఇలాంటి ప్రకటనలు వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే కేరళ డ్రగ్స్ కంట్రోల్ డెవలప్‌మెంట్ సంస్థ 26 క్రియాశీల కేసులు గుర్తించింది. వివిధకోర్టుల్లో రామ్‌దేవ్, పతంజలి సంస్థల పైనే వ్యాపార ప్రకటనలచట్టాలు ఉల్లంఘించిందని చెపుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps